వర్తమాన కాలమునందు కలుగు చు వర్ణకమునకు బదులు తు వర్ణకము కన్పడు చున్నది. అగపడుతున్నది. చెప్పుతున్నారు, జర్గుతున్నది మున్నగునవిందు కుదాహరణములు. కొన్నిచోట్ల కార్యము యొక్క అవిచ్ఛిన్నతను తెలుపుటకు జర్గుతు వున్నది. జరుగుతూ ఉన్నది మున్నగు రూపములు కూడ వాడబడినవి. భూతకాలమున ఎ అను ప్రత్యయము చేర్పగా వచ్చిన రూపములను, భూతకాలక్రియాజన్య విశేషణములకు చేర్చు తచ్ఛబ్దముల వకారమునకు లోపము వచ్చిన రూపములును కానవచ్చుచున్నవి. చేశెను; ఇప్పించ్చినాడు; ఏర్పరచినారు; తవ్వించినాడు మున్నగు రూపములిందుకు కార్కాణములు. కొన్నిచోట్ల చేసెను, ఇచ్చెను అను క్రియల యందలి చివరి ఉకారమునకు దీర్ఘము వచ్చుటయు కానవచ్చుచున్నది. చేశెనూ; యిచ్చెనూ అగు ధాతువునకు భూతకాలమున ప్రథమ పురుషైకవచన రూపము ఆయెను. ఒకచోట చాయడాయను అనురూపము కానవచ్చుచున్నది. ఇందు ఎను అను గా మారినది. చేయడాయెను అనునది ఇందుకు సరియైన రూపము అయినది అనుటకు అయ్యింది అనురూపము వాడబడినది. ఆత్మనేపదార్థమును సూచించుటకు ధాతువులకు కొను ధాతువు అనుప్రయుక్తమగును. "ఉత్తరస్యకానోర్ధాతోః కంబుధాః కేచిదూచిరే" అనికొని అనుదానికి బదులు క అనురూపము వచ్చుటకు పూర్వవ్యాకర్తలే అంగీకరించినారు. 'కొని' బదులు కుని, కు అనునవి వచ్చిన రూపములు కూడ కానవచ్చుచున్నవి. చేస్కుని, వుండ్లుకున్న, కలుసుకొని, కూర్చుకుని పంచుకునె యెడల మున్నగునవిందుకుదాహరణములు. భవిష్యత్

కాలమును సూచించుటకు సాధారణముగా తద్ధర్మార్థక క్రియలే వాడబడినవి. చాయగలరు వంటి ప్రయోగములు తక్కువగానున్నవి. కొను ధాతువునకు ప్రథమ పురుష బహువచనమున కొనుదురు – కొందురు అను రూపము కలుగును. అది వాడుకలో కొంటారు అను రూపమును పొందును. అట్లే పోవు ధాతువునకు ప్రథమ పురుష బహువచన రూపమైన పోదురు అను దానికి పోతారు అనునది వాడుకలోని రూపము. క్రైస్తవుతులలో నీ వాడుక రూపములే కానవచ్చుచున్నవి. పోవును అనుటకు పోతుంది అనురూపను వాడబడినది. గురు విరహిత ములైన అయాంతములైన ఏకస్వర ద్విస్వర ధాతువుల ఇంచుగ్వక్రంబులకియుడాగ మమగును. అట్టి ఇయుడాగమము వచ్చిన వశియించు మున్నగు రూపములు క్రైస్తవుతులలో నున్నవి. ధాతువులకు చున్న చేర్చిన యెడల వర్తమాన కాలక్రియాజన్య రూపములును, ఎడు, ఎడి, ట, అను ప్రత్యయములను చేర్చగా తద్ధర్మ క్రియాజన్య విశేషణములును ఏర్పడును. చున్నకు బదులు తున్నతో కూడిన రూపములును, స్తున్నతో కూడిన రూపము లును, కానవచ్చుచున్నవి. ఎడు, ఎడి, అను ప్రత్యయములకు చాల చోట్ల ఏ ఆదేశ ముగా వచ్చినది. అనెడు, చేసెడు, అను వానికి బదులు అనె, చేశె, అను రూపములు వాడబడినవి. ఇట్లు ఏ ప్రత్యయముతో ముగియు, తద్ధర్మక్రియాజన్య విశేషణములకు అప్పుడు, మొదలగునవి పరమగునపుడు "టి" అనునది ఆగమముగా వచ్చుచున్నది. చేశెటప్పుడు, అనేటప్పుడు మున్నగు రూపములిందుకు ఉదాహరణములు. అనేటి, అతను అనుచో, అనెడికి బదులు అనేటి అనురూపము వాడబడినది. ఇన అను ప్రత్యయముతో ముగియు భూతకాల క్రియాజన్య విశేషణములకు, అట్టి, అటువంటి అనువానిని చేర్చుట, వాడుక భాషలోనే కాక, గ్రాంధికమునందు కూడ కనబడును. అటువంటిలోని, "టు" అనుదానికి "షు" అనునది ఆదేశముగా వచ్చిన రూపములు కొన్ని కానవచ్చుచున్నవి. ఉన్నషువంటి, ఉండబడ్డషువంటి అను రూపము లిందుకు నిదర్శనములు. ఇట్టి, షు తో కూడిన రూపములు ఇప్పుడు కూడ వృద్ధులైన వైదికుల వాడుకలో వినబడును. అను + అటు వంటి = అనునటువంటి; అను అనుదానికి అనే అనురూపము వచ్చిన పిమ్మట అటువంటి లోని అకారమును, టు అనుదానికి ఆదేశముగా వచ్చిన షు లోని ఉకారమును లోపింపగా నేర్పడిన అనె ష్వంటి వంటి రూపములు కొన్ని కలవు. ధాతువులకు, ఇంచు, అనునది చేర్పగా, ప్రేరణార్థక రూపములేర్పడును. ఉదా : తవ్వించినాడు, వేయించినారు, జరిగించినారు వ్రాయించినది. ఈ ఇంచుకు పరమగునపుడు, ధాతువుల చివరనుండు, చ, కారమునకు "ప"కారము వచ్చును. నడిపించు, ఇప్పించినారు మున్నగు రూపములు క్రైస్తవుతులలో నచ్చటచ్చట నున్నవి. కర్మణ్యర్థమున ధాతువులకు, పడుధాతువు అనుప్రయుక్తమగును. క్రైస్తవుతులలో కర్మణి ప్రయోగములు తక్కువగా కనబడుచున్నవి నిర్మింపబడిన, ఇవ్వ బడిన మున్నగు రూపములు స్వల్పముగా నున్నవి; ఒకచోట లిఖింపచేశి ఉన్నది. ఇచ్చట దానికి లిఖింపబడి అని యర్థము. ఇచ్చునకు ముత్తు పరమగునపుడు ఈ, ఈయ అను రూపములు వచ్చును. వాడుకలో చకార ద్విత్వయము, వకార ద్విత్వయముగా మారుటచే ఇవ్వను, ఇవ్వలేదు, ఇవ్వబడిన అనురూపములు వినబడుచున్నవి. క్రైస్తవుతులలో, కొను, పడు, ధాతువులు కొన్ని చోట్ల స్వార్థమునందే వాడబడియున్నవి. ఉండుకున్న (ఉండిన)

ఉండబద్ధషువంటి (ఉన్నట్టి) అనురూపము లిందుకుదాహరణములు : చేయుము + అని = చేయుమని అగును; చేయందలి ఏకారమునకు హ్రస్వత చేకూరినప్పుడు యకారమునకు ద్విత్వమువచ్చుట సహజమే. కాని యు అందలి ఉత్వము నత్వముగా మార్చుట యుక్తముకాదు. కానివాడుకలో నిట్టి ప్రయోగములనేకములు. అనుప్రయుక్తమైన పడు ధాతువునందలి 'ప' లోపింపగా, ''అడు'' అనునది మాత్రము మిగిలిన రూపములు కొన్ని కలవు. పాడుపడి, అనుటకు ''పాడడి'' అను రూపము వాడబడినది. ధాతువులకు 'ట' చేర్చినచో భావార్థక మేర్పడును. ఈ ''ట'' ప్రత్యయమునకు బదులు ''అడము'' అనునది కొన్నిచోట్ల చేరు చుండును. ''ప్రతిక్రియ మడాంతత్వం శ్రూయతే నతు దృశ్యతే'' అని అధర్వణుడు చెప్పి యుండెను. దీనినిబట్టి అడాంతరూపములు అతనినాటికి వాడుకలో నుండెనని తెలియుచున్నది. కైఫీయతులలో, చేయడాన్కు, నడవడము, పూజించడాన్కు, మున్నగు రూపములు కాన వచ్చుచున్నవి. ''జమాయించుకొని'' ''మణాయించు'', మొదలగు నన్య దేశములతో ఏర్పడిన ధాతువులు కూడ నిందు కానవచ్చుచున్నవి.

## సంధులు

కైఫీయతులలో విసంధి పాటించిన చోట్లక్కడక్కడ కన్పించుచున్నవి. కొండ మీద ఆలయం కట్టి, కరణాలు అప్పయ్య, బుచ్చివెంకయ్య, వ్రాయించినది, అనునవిందులకు దృష్టాంతములు. సంధిలేనిచోట, యడాగమమువచ్చిన చోట్ల కూడ నచ్చటచ్చట కానవ చ్చును. ఉదా :- మిరాశీ యిచ్చినారు, చేసి యీ దేవరకు. నీయందు, వొకానొక యుపద్ర వము మున్నగునవి. ఉత్తునకచ్చుపరమగునపుడు, హరియించినవాడయి, అను దానియందు వలె సంధి జరిగినచోట్లు కొన్ని ఉన్నను యడాగమము వచ్చినచోట్లే ఎక్కువగా కానవచ్చును. వారు యిచ్చిన, రాజులు యీ దేశానికి, మల్లి నాయకులు యీ దేశం, క్షేత్రం యిచ్చినట్లుగా, మహారాజులు యీ దేశం, సంవత్సరమందు యీ గ్రామం. మున్నగునవిందులకు దృష్టాంత ములు. ద్రుతప్రకృతములమీద కూడ యడగామములు వచ్చిన ప్రయోగములు అసంఖ్యాక ములుగా నున్నవి. నిన్నన్‌యించ్చే యెడల యీగ్రామానికి, నియ్యోగికి యేకభోగంగాయిచ్చి నట్లుగా యీ దేవాలయంవద్ద, వెలమవారికి యీ పరగణా మొఖసాగా యిచ్చి, అనునవి దృష్టాంతములు. "యీ గ్రామం పడమటివైపు కొండమీద మల్లికార్జునస్వామివారి దేవాలయ ముకు దక్షిణం దోవ వున్నది." "యిది పూర్వం త్రేతాయుగమందు రామస్వామివారు," ''మున్నగుచోట్ల'' "య" కారముతోనే వాక్యము లారంభించు చున్నవి. కస్తూరి+అయ్య = కస్తూరయ్య, ఎరకల + అయ్య = ఎరకలయ్య అనుచోట, అయ్య పరమగుటచే సంధియైనది. పడు ధాతువునకు భూతకాల క్రియాజన్య విశేషము, పడిన, అట్లే ఉండుధాతువునకు ఉండిన, పడ్వాదుల నవర్ణకంబున కత్వంబును, కడహల్లునకు ద్విత్వంబును విభాషనగునను వ్యాకరణ సూత్రముచే, పడిన అనునది పడ్డ అగును. పడ్డతో కూడిన రూపములు కైఫీయతులలో చాల కలవు ఉదా :- ఏపన్డవి. చేదాద్యర్థనాంతమైన ఉండునకున్నాదేశము విభాషనగును. దీనిని బట్టి ఉండిన అనునది, ఉన్న యగును. కైఫీయతులలో అచ్చయిన ఉకారమునకు బదులు ''వు'' అను రూపమే కనబడుచున్నది. చేదాద్యర్థనాంతమైన అని ఉండుటచే

భూతకాల క్రియాజన్య విశేషణమైన ఉండినకు, ఉన్న అనురూపము రాదు. అయినను లోకమునందును, కావ్యములందును, క్రియాజన్య విశేషణముగా కూడ ఉన్న అనునది విరివిగా కనబడుచున్నది. క్రైస్తవీయతులలో వున్నది అను రూపము పలుసార్లు కానవచ్చును. ఉన్న + అది = ఉన్నది

## బహు వచన రూపములు

కుమారుడను శబ్దమునకు కొమరుడు, కొమారుడు, అనునవి వికృతి రూపములు, కొమారుడు అనుదానికి బహువచన రూపము కొమారులు. "రు" లోని ఉత్వమునకు లోపము రాగా, కొమార్లు, అను రూపమేర్పడును. బహువచన శ్లిష్టముగ్రై అద్విరుక్తములైన "డ" కార లకారములకే అలఘు "ల"కారము కలుగునని వ్యాకరణము చెప్పుచున్నను, రకారమునకు కూడ వచ్చుననుటకు లోకమున పెక్కు ప్రయోగములున్నవి అందుచే కొమార్లు, కొమాళ్లు అగును. క్రైస్తవీయతులలో కొమాళ్లు అను రూపమే కాక, కుమాండ్లు, అను రూపము కూడ నొక్కచో వాడబడినది. ఆ కాలమున నిట్టి ప్రయోగము కూడ నుండెను కాబోలును. కాప్రిత్యయము మీది బహువచన "ల" కారమునకు లఘ్వలఘురేఫమునకు ముందు బిందు పూర్వక "డ" కారమును అగును. దీనినిబట్టి పాలెగాడు, కమతగాడు, అను కా ప్రత్యయాంతములకు పాలెగాండ్రు, కమత గాండ్రు, లేక పాలెకాలు, కమతకాలు అనురూపము లేర్పడ వలెను. కాని క్రైస్తవీయతులలో అను రూపములు వాడబడినవి. వాడు అను సర్వనామమునకు బహువచనమున వారు, వారలు, వాండ్రు, అను రూపములు కలవు. క్రైస్తవీయతులలో వారలు, (వార్లకు) వాండ్లు అను రూపములు వాడబడినవి. ఉదా : పశులవాండ్లు, గారు అనునది గౌరవార్థము, వాడు ప్రత్యయము. ఇది చేరునపుడు, నామమును సూ(చిం)చుంచు పదమునకు చివర ని, లేక నిం. అను ప్రిత్యయము కనబడుచున్నది. ఉదా:- బాస్కరునిగారు, మాణిక్యారాయనింగారు, కొన్ని క్రైస్తవీయతులలో కృష్ణనింగారు: అనుపేరు కూడ కనబడుచున్నది. ఇది బహుశః కృష్ణునింగారు అయి ఉండును. పంతులు గారు అను ప్రియోగము కూడ నున్నది.

## వ్యావహారిక ప్రియోగములు

క్రైస్తవీయతులందు కనబడు కొన్ని వ్యావహారికపదములు ఇదివఱకే సూచింపబడినవి. అవి కాక యింకను వ్యావహారిక ప్రియోగము లెన్నియో ఉన్నవి. ఎడల అనునది 'యడల' అని పెక్కుచోట్ల వ్రాయబడినది. దానికి సమయము నందు అను నర్థము కూడనున్నది. ఆ అర్థమే క్రైస్తవీయతులలో పెక్కుచోట్ల కానవచ్చును. ఉదంత జడము తృతీయకు నవర్ణకమగునని వ్యాకరణము చెప్పుచున్నది. క్రైస్తవీయతులలో దక్షిణాదిన అను రూపము వాడబడినది. దక్షిణాదిని అని యుంచుట యుక్తము. చూచు ధాతువునకు చూచి, అనునది క్త్వార్థక రూపము. కాని వాడుకలో చూసి అనునదే ఎక్కువగా వినబడును. అది క్రైస్తవీయతులలో కూడ కలదు. తెలుగున ను (ఉను) అనునది సముచ్చయము. ఇది వాడుకలో ద్విత్వయుక్తముగా కానవచ్చును. క్రైస్తవీయతులలో ద్విత్వయుక్తరూపమేకాక దానికి ముందు పూర్ణబిందువు కూడ కనబడుచున్నది. మరి అను దానికి సముచ్చయము చేరినచో "మరియును" అగును. ఉ లోపించినచో మరిన్

మరిని అగును. కైఫీయతులందు మరిన్నీ,అనురూపము కానవచ్చుచున్నది. చాతనుంన్ను, గోత్రులుంన్ను, అనునవి మఱికొన్ని ఉదాహరణములు. నిండ,కూడ, చాల మున్నగు పదములు నిండా, కూడా,చాలా అని దీర్ఘాంతములుగా కనబడుచున్నవి.వాని తరువాతనున్న దుృతము లోపించుటచే తత్పరిహారముగా, దీర్ఘము వచ్చినది. పేరు అను పదమిందు ఔపవిభక్తికముగా వాడబడుటచే పేరట, అనురూపము ప్రయోగింపబడినవి. కాని టి,తి, వర్ణములు పరమగునవుడు ఉత్వమునకు ఇత్వమగునను సూత్రమునను సరించి రు లోని ఉకారము ఇకారముగా మాఱవలయును. పేరిట అనునది సరియైన రూపము. దేవుడు అనుపదము, దేముడు అని మ కార మధ్యమముగా వాడబడినది. దేవుడు అను శబ్దము నకు నిజమునకు బహువచనాంతముండదు అది నిత్యైక వచనాంతము కైఫీయతులలో దేముడ్లకు అను బహువచన రూపాంతము కానవచ్చుచున్నది. తోడ అను విభక్తి ప్రత్యయమునకు, సమాసమున అది లోపింపనపుడు ఇత్వము వచ్చును, అనగా తోడి అను రూపమేర్పడును. కాని కైఫీయతులలో తోటి అను రూపము కానవచ్చుచున్నది. బ్రాహ్మణుడు అను శబ్దమునకు బ్రాహ్మణులు అనునది బహువచన రూపము. బ్రాహ్మడు, బ్రాహ్మలు అసురూపములు వాడుకలో కాసవచ్చును. కైఫీయతులందు కూడ నారూపము పెక్కుసార్లు వాడబడినది. కొన్ని చోట్ల "బ్రా" తరువాత పూర్ణబిందువు కూడ కనబడుచున్నది. పర్యంతము అసుమాట "పరియంతరము" అని వాడబడినది. రుద్ర+అంశ = రుద్రాంశ అగును. కైఫీయతులందొకచో రుద్రహంశ అని వాడబడినది. కళావంతుడు అను పదమునకు కళావతి అనునది స్త్రీలింగరూపము. కైఫీయతులలో నొక చోట కళావంతినులు అను పదము వాడబడినది. తదాది యనగా అది మొదలు అని అర్థము కైఫీయతులలో కొన్ని చోట్ల తదాది మొదలు కొని అను ప్రయోగమున్నది. వ్యాకరణము ప్రకారము దుష్టములయ్యు వ్యవహార సిద్ధములైన యిట్టి ప్రయోగములు కైఫీయతులలో పెక్కు కనిపించును. ఒద్ద అనునది పలుచోట్ల వద్ద అనియే వాడబడినది.

## విభక్తి ప్రత్యయములు

"వలన" అను పంచమీ విభక్తిప్రత్యయము కైఫీయతులలో చాలా చోట్ల వల్ల అను రూపము తోనే కనపడుచున్నది. అల్లసాని పెద్దన మనుచరిత్రమున, ఈ చలిమల వల్ల నుల్లసిలు, చల్లతనంబున గాక యుండినన్"అని వల్లప్రత్యయమునే వాడియుండెను. ఉండి అనునది సాధారణముగా, వాడుకలో "నుండి" అను రూపముతో కానవచ్చును. చిన్నయ సూరి ధనము నుంచి,వనము నుంచి అని ఉంచి శబ్దానుప్రయోగముతో కొందఱువ్యవహరింతురు. కాని అది సాధుకవి ప్రయోగారూఢము కాదని తెలిపియుండెను. కైఫీయతులలో నుంచియే పలుసార్లు వాడబడియున్నది. చేత అనుదానిలో చకారము మీద నున్నది ఏ అనునచ్చు కైఫీయతులలో కొన్ని చోట్ల చాతనుంన్ను అని అది ఆ కారముతో కానవచ్చు చున్నది. ప్రథమా విభక్తి ప్రత్యయమైన ము వర్ణకము కొన్ని చోట్ల స్వస్వ రూపముతోనే వాడబడినను పెక్కుచోట్ల బిందు రూపము దాల్చినది. ప్రభుత్వములో, అధికారం వచ్చి, రాజ్యభారం చేస్తూ, చెయ్యడం, వకరాతి శాసనం, సావనం, మున్నగు ప్రయోగము లిందుకు తార్కాణములు.

కైఫీయతులలో నచ్చటచ్చట జమీందారులయు, ధనికులయు, నామములు కానవచ్చుచుండును. మన మిప్పుడట్టి వారి నామముల తరువాత ప్రథమా విభక్తిమీదనే గారు, వారు అను గౌరవ వాచకములను వాడుచుందుము. కైఫీయతులలో భాస్కరునిగారు, పద్మనాభుని గార్కి, మాణిక్యారాయునింగారు, అప్పారాయునింగార్కి, మున్నగు ప్రయోగములలో నాగౌరవ వాచకములకు ముందు "ని" లేక "నిం" అను వర్ణములు కానవచ్చు చున్నవి. కృష్ణనింగారు అనుచో నిం అనుదానికి ముందత్వమే ఉన్నది.

## సర్వనామములు

నీవు, నేను, వాడు, వారు, నేను, మేము, అది, అవి, అను సర్వనామములు కైఫీయతులలో గ్రంథములందున్నట్లే కనబడుచున్నవి. వానిని అను ద్వితీయా విభక్తి రూపమునకు వాణ్ని అను రూపము వాడబడినది. జడ వాచకములకు వాటికి, వాటిని, అను రూపములు వాడబడినవి. వారికి, అనుచో ఉపోత్తమేత్వము లోపించినవార్కి అను రూపమును, ఆయన అనుదానికి అయ్న అను రూపమును అచ్చటచ్చట వాడబడినవి. అతడు అనుటకు అతను అను రూపము కనబడుచున్నది. ఉదా:- అనేటి, అతను

## సమాసములు

కైఫీయతులలో సంస్కృతాంధ్రపదములును, సంస్కృత అన్యదేశీయుములును, కలసిన సమాసములు తఱుచుగా వాడబడినవి. ఆంజనేయ గుడి, గ్రామ కరిణీకము, క్షత్రియ కన్నియ, బహుగొప్ప, కాపురస్తులు, గ్రామ మిరాశి, గ్రామ చెఱువు, గ్రామ గుడి, గ్రామ కట్టుబడి, గర్భగుడి, ప్రతిరోజు, అనేకమంది మున్నగు సమాసము లిందుకు నిదర్శనములు. ఒకచోట విఘ్నేశ్వరుడి గుడి అని ప్రయోగమున్నది. ఇచ్చట నిగాగిమమునకు బదులు, "డి" వర్ణము ఆగమముగా వచ్చినది. ఒక్కచో మంత్రాక్షింతలు అను ప్రయోగము కలదు. అక్షతలు అను పదమే వాడుకలో, అక్షింతలు అని వినబడుచుండును.

## సంఖ్యా వాచకములు

పద్దెనిమిది, పద్నాలుగు, ఇరువై, అను ప్రయోగములు అచ్చటచ్చట నున్నవి. ఒకచోట ఎనభయ్యి నాలుగు, అని యకార ద్విత్వముతోకూడిన ప్రయోగము కలదు. నూట యాభై అనుదానిలో ఏబది యాభైగా మారినది. నూరు అనురూపము రెండు మూడు చోట్ల కలదు.

## అన్యదేశ్యములు

కైఫీయతులలో అచ్చటచ్చట, ఆంగ్లపదములును, హిందీ, ఉర్దూ, పారశీక, పదములును కానవచ్చుచున్నవి. అమాని, మాష్లియతు, సదరహి, దరోబస్తు, బేదఖలు, కమామీసు, లగాయతు, (లగాయతీ), మొఖసా, కసుబా, శిఫార్సు, దాఖలు, కుంఫిణి, కల్కటరు, రిమార్కు, మైనరీ, మున్నగు పదము లిందుకు దృష్టాంతములు.

## వాక్య నిర్మాణము

కైఫీయతులలోని వాక్యముల నిర్మాణములలో విశేషము లంతగాలేవు. గారుతో కూడిన శబ్దములు కర్తలుగా నున్నపుడు సాధారణముగా క్రియను, బహువచనమునందువాడుట పరిపాటి, కైఫీయతులలో నట్టిచోట్ల కృష్ణనింగారు చేశెను, పంతులుగారు చేశెను, అని క్రియ ఏకవచనమునందే వాడబడినది. తమ్మలయ్ని జగ్గయ్య అప్పారాయునింగారు ప్రభుత్వం చేశెను,. అనుచోట కూడ ఏకవచనమే వాడబడినది. క్త్వార్థక క్రియయు ప్రధాన క్రియయు, ఏకకర్తృకములు కాని కొన్ని ప్రయోగములున్నవి. అట్టిచోట్ల క్త్వార్థకము హేత్వర్థమున వాడబడినదని భావింపవలయును.

వర్ణక్రమ దోషములు, అన్యదేశ్యపదములు, ఇష్టము వచ్చినట్లచ్చులను లోపింప జేయుట అను వాని మూలమున కైఫీయతులలోని భాష కొంత వింతగా కనిపించును. అచ్చటచ్చట అన్వయ దోషములుకూడ కనబడుచుండును. కాని శ్రద్ధగా పఠించినచో నివి యాకాలమునందు ప్రజల వాడుకలో నుండిన భాషా స్వరూపమును, తేటతెల్లము కావించు ననుటలో సందేహములేదు. దీనికి తోడు, వానివలన, ఆయాగ్రామములకు సంబంధించిన స్థల పురాణములను, దేవతలను, పరిపాలకులను. కూర్చి, తెలిసికొనుటకు కూడ అవకాశముండును వీనియందు వివరింప బడిన చరిత్రాంశములను ప్రమాణాంతరములచే నిర్ధారణము చేసికొనుట మంచిది.

—దివాకర్ల వేంకటావధాని

# పాలపర్రు

కయిఫియ్యతు మౌజే పాలపర్రు సంతు నాదెండ్ల తాలూకె
చిల్కలూరుపాడు యిలాకెరాజ మానూరి వెంకట కృష్ణారావు
సర్కారు మృతుఃజాంన్నగరు.

పూర్వం యీ ప్రదేశమంద్దు గ్రామం యేర్పఃడ్క ముంద్దు యెక్కడెక్కడనుంచ్చి పశువుల మంద్దలను తొలి తెచ్చని యిక్కడ మంద చెయుఃకుని వుంట్టువుండె యెడల తృణజల వసతిని గురించ్చిన్ని స్తల విశేషమును గురించ్చిన్ని విస్తరించి క్షీరములు పిండ్డుతూ వచ్చినవి గన్క పాలపర్రు అని యీ స్థలాన్క వాడికె వచ్చి ప్రాయశహా గ్రామమున్ను యేర్పఃడి వ్యంగ్యార్థః పాలపర్రు అని అంట్టూ వున్నారు. గజపతి శింహ్వాసనస్థుడయ్ని గజపతి మహారాజులుంగారు రాజ్యం చెశెటప్పుడు వీరిదగ్గర మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్నగార్ను ౧౦౬౭ (1145 AD) శక మంద్దు ప్రభువు దగ్గిర దానంబట్టి సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామకరిణికపు మిరాశిలు నినన్యించ్చె యెడల యీ పాలపర్రు అనె గ్రామానకు వెలనాడు భారద్వాజ గొత్రికుడయ్ని రామరాజుకు ఎకభోగంగ్గా మిరాశి నినఃయించ్చినారు గన్క తదాది మొదలుకొని యీ వరకు యెతద్వంశజులై వారు పాలపత్తిః వారు అభిదానం చాతను అనుభవిస్తూ వుంన్నారు. సదరహి రామరాజు కరిణీకము మిరాశి అనుభవిస్తూ వుండ్డెటప్పుడు అనుముకొండ్డ శింహ్వాసనస్తుడయ్ని గణపతి దెవు యీ వెలనాటి భూమిలో యెక్కడెక్కడ శివలింగ్గ ప్రతిష్ఠలు చెశె కాలమంద్దు యీ గ్రామంలో గ్రామాన్క వుత్తరభాగమంద్ను యొక ఆవరణములోనే రెండ్డు శివాలయములు కట్టించ్చి శ్రీ సూర్యెశ్వర సోమెశ్వరస్వామి వాలుఃఅనె లింగ్గమూతుఃలను ప్రితిష్టచెశి నిత్య నైవెద్య దీపారాధనలు జరుగ గలంద్లుకు కు ౧౨ పంన్నెండ్డు కుచ్చెళ్లు ఖండ్రికె యినాము యిప్పించ్చినారు.

తదనంత్తరం గ్రామాన్కకు వుత్తరం సదరహి దెవాలయములకు దక్షిణభాగమంద్ను విష్ణుస్తలం కట్టించ్చి శ్రీ చన్నకేశవస్వామి వారిని పరివార సమెతంగా ప్రతిష్ఠచెశి యీ స్వామివారి నిత్య నైవెద్య డిపారాధనలు జరుగగలంద్లుకు కు ౧౨ కుచ్చళ్ళ ఖండ్రికె యినాముగా యిప్పించ్చినారు.

వడ్డెరెడ్డి కన్నాఃటక ప్రభుత్వములు శా ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జర్గి గన్క కనాఃటక రాజయిన సదాశివ దెవరాయలు ప్రభుత్వం చెశెటప్పుడు జంపని యర్రభొట్లు సూరుంభొట్లు గారికి యీ గ్రామం అగ్రహారం యిచ్చినారని వాడికె వున్నది. శాలివాహనం ౧౫౦౨ శకం (1580 AD) లగాయతు మొగలాయి ప్రభుత్వం వచ్చె గనుక యీ కొండ్డవీటి శిమ సంతు బంద్దిలు చెశె టప్పుడు యీ గ్రామం నాందెండ్ల సముతులో దాఖలు చెశి దెశస్తులయ్ని మాణిక్యరావు వారు మానూరి వారు పాతృనివారు సంతుకు చౌదలుః అయ్ని నల్లబోతురి పరంగ్గా బహుదినములు అమాని మామిలియ్యతు జరిగించ్చినారు.

గన్కు అప్పట్లో శ్రీ స్వామి వార్లకువుండ్డె బహుస్వాస్త్యములు జప్తుచెసుకుని పునహ నిత్య నైవెద్య దిపారాధనలు జరుగగలండ్లుకు చెశ్ని వృత్తులు.

కు ३ యినాములు.

| | | | |
|---|---|---|---|
| కు | ౧ | ౫ | శ్రీ సూర్యేశ్వరసోమేశ్వర స్వామి వార్లకు |
| | ౧ | ౫ | శ్రీ చన్న కేశ్వరస్వామి శ్రీ ఆంజనేయస్వామి వార్లకు. |
| కు | ३ | ౦ | |

సాలీయానా వచ్చె పండ్డుగలు, జయంత్తులు, అభిషెకములు, శెవలు మొదలయ్ని వుత్సవాదులకు గ్రామఖర్చులొ యిచ్చెటట్లు నిర్ణయ పరచినవి.

| | |
|---|---|
| ౮ | శ్రీ సూర్యేశ్వరసోమేశ్వరస్వామి వారికి |
| ౪ | శ్రీ చన్న కేశవస్వామి శ్రీ ఆంజనేయస్వామివార్కి |
| ౧౨ | |

యీ ప్రకారముగా నిర్ణయించ్చినారు.

సుభావారు కొండ్డవిటి శిమ జమీదార్లకు వంట్టుచెసి పంచిపెట్టెయడల యీ గ్రామం సర్కారు మంజుందారులయ్ని మానూరి వెంకన్న పంత్తులు గారి వంట్టులోవచ్చి చిల్కలూరిపాడు తాలూకాలొ దాఖలు అయ్నిది గన్కు వెంకన్న పంత్తులుగారు అప్పాజీ పంత్తులు గారి ప్రభుత్వములు జరిగిన తర్వాతను వెంకటరాయునింగారు ప్రభుత్వంచెశెటప్పుడు యీ దెశాన్కు మరాటి తవాయి వచ్చెగన్కు యె యెగ్రామాదులు మొదలయ్నివి దొచ్కుని పూజాదు చెశెటప్పుడు గ్రామంలొ వుండ్డె చన్న కేశ్వర స్వామి వారిమూల విగ్రహంను గ్రామస్తులు భూస్థాపన చెసినంత్తలో తదనంత్తరం తవాయి తీరిన మీదట పునహ ప్రతిష్ట చెయవలయునని యత్నికృతం చెశి శొధన చెస్తె ఆ విగ్రహం అగపడకపోయ గన్కు మునుపు ఆ ఆలయములొనె వుండ్డుకున్న శ్రీ వెణుగొపాలస్వామి వారి విగ్రహాన్ని తీస్కు వచ్చి ప్రమాది సంవ్వత్సరములో శ్రీ చన్న కేశవస్వామి వారి శింహ్వాసనమంద్దు ప్రతిష్ఠ చెశినారు. వెంకటరాయునింగారు వెంకటకృష్ణునింగారు నరసన్నగారు స్న ౧౨౧౭ ఫసలీ (1809 AD) వరకు ప్రభుత్వం చెశి శ్రీ స్వామివార్లకు పయిన వాశ్ని ప్రకారంగ్గా జరిగించ్చినారు. గన్కు శ్రీ వెంకట కృష్ణునింగారున్ను సదరహి ఫసలి లొనె ప్రభుత్వం వహించి మాములు ప్రకారంగా జరిగిస్తూ వున్నారు.

రిమార్కు గ్రామగుడికట్టు కచ్చళ్లు

కిమ్మిహాలు ౮౮౦

౧ గ్రామకంఠాలు

| | | | |
|---|---|---|---|
| ౦ | ౫ | ౦ | కసుబా గ్రామకంఠం |
| ౦ | ౫ | ౭ | గ్రామాన్కు తూర్పుబొద్దులూరివారి పాలెం |
| ౦ | ౬ | ౭ | సంగ్గినెని అక్కనపాలెం గ్రామాన్కు పడమర |
| • | • | • | మాలపల్లెవ ౧ కి |

చరువులు ౧౦ కి

| | | | | |
|---|---|---|---|---|
| ... | ? | ш | ౨ | గ్రామచరువు |
| | 6 | 6 | -౦ | గ్రామాన్కి తూర్పుపాలపర్తి భగవానుల చరువు |
| | ౦ | । | ౦ | తిమ్మయకుంట్ట వ ౧ కి |
| | ౦ | 6 | ౽ | గాలర కుంట్ట |
| | • | • | • | తెళ్ల పేరయకుంట్ట |
| | • | • | • | నంగ్గినెని అక్కనకుంట్ట |
| | ౦ | 6 | -౺ | అక్కకుంట్ట వ ౧ కి |
| | • | • | • | సంద్దికుంట్ట వ ౧ కి |
| | ౦ | 6 | ౨ | యడ్లపల్లివారి కుంట్ట |
| | ౦ | 6 | ౨ | చాకలకుంట్ట |

వనంత్రారాలు ౮ కి

| | | | |
|---|---|---|---|
| ౦ | । | ౦ | కరణాల పాలపర్తిరామరాజుయెటి పడ్డున వేయించ్ని తోట |
| ౦ | । | -౺ | తేళ్లవారు యేటివడ్డున వేయించిన తోట |
| ౦ | 6 | ౽ | తెళ్లవారిది గ్రామాన్కి తూర్పున వేయించిన తోపు |
| ౦ | 6 | ౨ | పాలపర్తి భగవానులు వెయించ్చ్న తోట |
| ౦ | 6 | ౨।౦ | గుంట్టుపల్లి వెంగన్న తోపు |
| ౦ | 6 | ౦।౦ | గోరంట్టవారి తోపు |
| ౦ | । | ౦ | నారినెవారి తోపు |
| ౦ | । | ౦ | నంగ్గినేని అక్కన్న తోపు |

వాగులు కాలువలు

| | | | |
|---|---|---|---|
| ౦ | ౺ | ౦ | వక్కరనది అనె పెరు కుంట్ట |
| ౦ | ౺ | ౨ | గ్రామచరువు అయిన గుంట్ట చెరువుకు పొయ్యే కాల్వ |
| ౦ | 6 | – | పాలపర్తిన్ కాలువ |

డొంక్కలు ౬ కి

| | | | |
|---|---|---|---|
| ౦ | । | -।౦ | రాజుపాలెపు డొంక్క వ ౧ కి |
| ౦ | 6 | ౨।౦ | నంగ్దిపాటి డొంక్క ప ౧ కి |
| ౦ | 6 | ౺।౦ | గొలరపాటి డొంక్క ప ౧ కి |
| ౦ | 6 | ౨ | యినుగంటి డొక్క ప ౧ కి |
| ౦ | 6 | ౽ | తిమ్మయకుంట డొంక్క |
| ౦ | 6 | ౽ | వెంకయ కుంట్ట దగ్గర నుంచి గాలరకుంట్టకు పొయ్యే డొంక్క వ ౧ కి |

| | | | | | |
|---|---|---|---|---|---|
| ౦ | ౪ | - | । | ౦ | పుప్పలపాటి డొంక్క ప ౧ కి |
| ౦ | । | - | | | అన్నవరపు డొంక్క |
| ౦ | ౬ | ౬ | । | | కావుత్తి ౬ డొంక్క |

యినాములు

| | | | |
|---|---|---|---|
| ౩ | | | శ్రీ స్వామివార్లకు |
| ౧ | ౪ | ౦ | శ్రీ సూర్యేశ్వరస్వామి సోమేశ్వరస్వామివార్కి |
| ౧ | ౪ | ౦ | శ్రీ వేణుగోపాలస్వామి ఆంజనేయ స్వామివారికి |
| ౪ | | | గురుజాల రామంన్న గార్కి |
| ౧ | | | గురుజాల కృష్ణవేణంమ్మకు |
| ౧ | | | యీ అక్కంమ్మకు |
| ౧ | | | చీరెల పురుషోత్తం పంతులు |
| ౧ | | | బండ్డారు రాజేశ్వర రాయుడు |
| ౧ | | | దువ్వూరి కెశవాచార్ల గారికి |
| ౦ | ౪ | ౦ | సాహుకారు సుబ్బయ్య |
| ౦ | । | ౦ | గ్రామ పౌరోహితుడయ్ను లక్ష్మీనరసు |
| ౦ | । | - | యీ సుంద్దరామ్యుడు |
| ౦ | ౬ | ౨ | బిదురు బుచ్చిపాపంన్న |
| ౦ | ౬ | ౨ | యీ సోమంన్న |
| ౦ | ౬ | ౨ | యీ సుబ్బంన్న |
| ౦ | ౬ | ౨ | భారతుల వీరంన్న |
| ౦ | ౬ | ౨ | మంగ్గల పానకాలు |
| ౦ | ౬ | ౨ | మంగ్గల భగవానులు |
| ౦ | ౬ | ౨ | మంగల బుచ్చయ్య |
| ౦ | । | ౦ | ××× పూడి కామంన్న |
| ౦ | ౬ | ౨ | ప్రత్తిపాటి శేషు |
| ౦ | ౬ | ౨ | వైఖానసుల పాపాచార్యులకు వైద్యపు మాన్యం |
| ౦ | ౬ | ౨ | భట్టం నంబ్బిరాజు |
| ౦ | ౪ | ౦ | తెళ్ళ అయ్యవారు |
| ౦ | ౪ | ౦ | తెళ్ళ పెరయ్యకుంటుంబ్బ మాన్యము |
| ౦ | ౪ | ౦ | నంగ్గినేని అక్కన కుంట్టమాన్యం |
| ౦ | । | ౦ | పాలపర్తి నరసింహ్వులు కుంట్టమాన్యం. |

ం ౹ ౽ పాలపతిగా నరసింహ్వాలు వంగ్గతోపు మాన్యం
ం ౬ ౽ జ్యొనలగడ్డ బట్రాజుకు సంగీతమాన్యం
ం ౹ ం xx ముతో వ్రాయించె భజంత్రీలకు
౧ వడ్ల వీరేశంకు
ం ౪ ం కమ్మర రుద్రయ జుర్రయ
ం ౬ ౽ భట్రాజులకు
౧ గురుజాల శితమ్మ

౧ ౯ ? ? అయిన

౧ కరణాలకు

౨ ౮ ం ౻ ం

గ్రా॥ తతిమ్మా ౩ ౽ ౪ - ౪

శేరి ౩ ౪ ౪ ౾ ౹ ం రాజుగారి సావరంకు ౾ కి
గురుజాల సీతమ్మకు చెరిన మాన్యం కు ౧ గ్రా॥ తతిమ్మ ౩
కయిఫియ్యతు మొతఙజా.

అంగ్గిరస నామ సంవ్వత్సర పుష్య బహుళ ౧౩ శ్రి రవారం ది.౨౮ జనవరి నెల ఆ. స. ౧౮౧౩ సంవత్సరం. (1813 A.D.)

# పెదపణిదం

**కయిఫియ్యతు మౌజె పెదపణిదం సముతు మునుగోడు సర్కారు మృత్యుర్జాంన్నగరు తాలూకె చింత్తపల్లి స్న ౧౨౨౨ (1812 A.D.) ఫసలి.**

యీ గ్రామాన్కు పూర్వంనుంచ్చి పెదపణిదం అనె పెరువుంన్నది. గజపతి శింహ్వాసనస్థుడయిన గణపతిదెవ మహారాజులు ప్రభుత్వము చెశెటప్పుడు విరిదగ్గర మహా ప్రిధానులయిన గోపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ (1145 A.D ) శకమంద్దు ప్రభువు దగ్గిర దానంపట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామకరిణీకపు మిరాశీలు నిర్నయించ్చె యడల యీ గ్రామాన్కు వెలనాడు కాశ్యప గోత్రులయిన యద్దనపూడివారి సంప్రతి౧ కాశ్యప గోత్రులయిన మత్కుమల్లివారి సంప్రితి ౧ యాఙ్ఞవల్క్యులు కొంన్డవారి సంప్రతి ౧ వెరశి మూడు సంప్రతులవారికి మిరాశీ యిచ్చినారు. తదనంత్తరం రెడ్లు ప్రభుత్వానకువచ్చి రాజ్యం చెశెటప్పుడు అనవెమారెడ్డింగ్గారు గ్రామానకు తూర్పు పాశ్వన్మంద్దు శివాలయం కట్టించ్చ శ్రీ సోమేశ్వరస్వామివారనె లింగ్గమూర్తిని ప్రతిష్ఠచెశి గ్రామమధ్యమంద్దు విష్ణుస్థలం కట్టించ్చి శ్రీ కళ్యాణ గోపాలస్వామివారిని ప్రతిష్ఠచెశి స్వామివార్లకు నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ అయనోత్సవ సంవ్వత్సరోత్సవములు జరగ్గడానకుంన్నూ నిత్యనయివెద్య దీపారాధనలు జరుగగలంద్దులకు గ్రామాన్కు ఆఙ్ఞెయభాగమంద్దు కు ౧౨ ఖండ్రికె యినాం యిప్పించ్చినారు. గన్కు వడ్డెరెడ్డి కర్నాటక్కు రాజులు ధర్మస్థులయి నంద్ను శా ౧౫౦౦ శకం (1578 A. D.) వర్కు ప్రభుత్వం చెశి సదరహిస్వామి వార్లకు భోగరాగాలు జరిగించ్చినారు.

శా ౧౫౦౨ శకం (1580 A. D.) లగాయతు యీ దెశాన్కు మొగలాయి ప్రభుత్వము వచ్చె గన్కు మల్కిఇభురాహీము పాదుశాహగారి తరబున అమీనను వారు యీ సరకార్కు అమీలై వచ్చి శ్రీ స్వామవార్లకు పూర్వపు రాజులు నిర్నయించ్చిన ఖండ్రికె కాష్తకింద్దను దాఖలుచెస్కుంన్నారు. తదనంత్తరం పాదుశాహిలు కొంన్డవిటిశిమ సముతు బంద్దిలు చెశెటప్పుడు యీ గ్రామము మునుగోడు సముతులో దాఖలుచెసినారు గన్కు చౌదరు దెశపాండ్యాల పరంగ్గా అమీళ్లు అమాని మాఖ్లియ్యతు జర్గించ్చె యడల మజకూరిలో వుంన్న స్వామివార్లకు నిత్యనయివెద్య దీపారాధనల్కు కు ౪ భూమి యినాం యిప్పించ్చినారు శా ౧౬౦౭ (1685 A.D.) శకం లో వచ్చిన క్షయ సంవ్వత్సరము నంద్దు సంభవించ్చిన మహాక్షామమంద్దు గ్రామాదులలో ప్రజలు బెజారు అయి గ్రామాదుల నుంచ్చి లెచి అంన్యదేశములకు వెళ్లడమాయగన్కు అప్పట్లో మజుకూరిలోవుంన్న సోమేశ్వర స్వామి కళ్యాణ గోపాలస్వామివారి ఆలయములు అర్చనాదులు జరుగక ఖిలపడిపోయినవి స్న ౧౧౨౨ ఫసలి (1712 A.D.) లో కొంన్డవీటి సీమ మూడు వంట్లుచెశి జమీదార్లకు పంచ్చిపెట్టె యడల యీ గ్రామం వాశిరెడ్డి పద్మనాభునింగ్గారి వంత్తువచ్చి చింత్తపల్లి తాలూ

కాలో దాఖలు అయినది గన్కు పద్మనాభునింగ్గారు చంద్రమౌళిగారు పెదరామలింగ్గంన్నగారు నర్సంన్నగారు చినరామలింగ్గంన్నగారు జగ్గయ్యాగారు రామన్నగారు పభుత్వము చేశిన తర్వాతను రాజా వెంకటాద్రినాయుడుగారు బహుద్దరు మన్నెసులతానుగారు ప్రభుత్వం చెస్తూస్న ౧౨౦౦ (1790 A. D.) ఫసలి పరిధావి నామసంవ్వత్సరములో పూర్వకమయిన కళ్యాణ గోపాలస్వామివారి ఆలయం మరామతుచెయించ్చి శ్రీ స్వామివారిని సంప్రోక్షణ చెయించ్చి పూజించ్చడాన్కు పరాశరం గోపాలాచార్యులు అనె విఖానసుంని నిన్నయించ్చి యీ స్వామివారి నిత్యనయివెద్య దిపారాధనలకు కు ౧ భూమి యినాం యిప్పించ్చి యిదివర్కు ప్రభుత్వము చెస్తూవుంన్నారు.

గ్రామం గుడికట్టు కుచ్చెళ్ళు ౧౦ బారల పగ్గానకుచ్చెళ్లు ౧కి ౬౪ కుంట్టల ప్రాప్తిని ౧౨౦

కి మినహాలు

౩ గ్రామకంఠం దీపాల దిన్నెపాలెం సమేతు

| | |
|---|---|
| ౨ | మజుకూరు |
| ౧ | దీపాల దిన్నెపాలెం |

౧ ౬ ౭ వనం తోటలు ౩ కి

| | |
|---|---|
| ౦ ౹ ౦ | గ్రామానకు తూపున్ జవ్వాధి నర్సుతోట వ౧కి |
| ౦ ౹ ౭ | గ్రామానకు ఆగ్నేయభాగం కాల్లామూతిన్ తోట౧కి |
| ౦ ౪ ౦ | గ్రామానకు దక్షిణం పంచుమతి౭ రాముడు తోటవ౧కి |

౩ ౹ ౭ చరువులు కుంట్టలు ౯కి

| | |
|---|---|
| ౧ | గ్రామానకు పడమర వూరచరువు ౧కి |
| ౧ ౪ ౦ | గ్రామానకు ఆగ్నేయం పంచ్చు మత్తి౯ రాముడు చర్వు౧కి |
| ౦ ౹ ౦ | మరింన్ని ఆగ్నేయభాగం ధూళివాళ్ల అయ్యవారి చర్వు౧కి |
| ౦ ౬ ౭ | గ్రామానకు తూర్పు కట్టాకోటప్ప కుంట్ట వ౧కి |
| ౦ ౬ ౭ | మరింన్ని తూర్పు పుల్లయ్యా కుంట్ట వ౧కి |
| ౦ ౹ ౭ | గ్రామానకు యీశాన్య భాగం కబళ అప్పయ్యా కుంట్ట వ౧కి |
| ...... | వాగులు కాల్వలు |
| ...... | డొంక్కలు బాటలు |
| ...... | సెద్యానకి పనికిరాని పొలం చవిటి భూమి |

? ౪ ౦ గ్కా తతిమ్మా ౯౪౪౦

కి యినాములు

| | |
|---|---|
| ౧ | శ్రీకళ్యాణగోపాలస్వామివారు శ్రీఆంజనేయస్వామివార్కి |
| ౧ | గ్రామపురోహితులకు |

౨ గ్కా నిలువ ౯౨౪౦

శెరి ౮౨౪౦ సావరం ౧

శ్రీముఖనామ సంవ్వత్సర జ్యేష్ఠశుద్ధ ౧౨ (12) గురువారం ది ౧౧ (11) జూను ఆన ౧౮౧౩ (1813) సంవ్వత్సరం.

# పోతూరు గ్రామ కైఫియ్యతు

యాదాస్తు మవుంజె పోతూరు పాతికె కుంట్ల పర్గణె వినికొండ్డ
తాలూకె రాజా వాశిరెడ్డి వెంకట్టాద్రినాయుడు

యీ గ్రామం చాలా కైఫియ్యతు వున్నది. అని విని రెండ్డు దినములు వుండ్డినాము. కరణాలు సర్కారుతో జమా మంజూరి చెశి దండ కవిలెలు అగుపించ్చి లెదు గన్కు అక్కడ వున్న శాసనములు మాత్రం వ్రాశినాము

(చిత్తగించ్చవలెను.) స్వస్తిశ్రీ శకవరుషంబ్బులు ౧౩౧౨ (1390 A.D.) అగునెటి ప్రభవ సంవ్వత్సర శ్రావణ బ ౮ జయవారం జయంత్తి పుణ్యకాలాన మానూరి కొండ్డమ నాయునింగారు తమ తల్లి దండ్రులకు పుణ్యముగాను శ్రీ పూనూరి మదన గోపాల స్వామి వారికి అంగ్గ రంగ్గ వైభవము కున్ను ధారభోశి పూనూరి పొలములొను చోడయేశ్వరి పరంగ్గాను పెట్టిన క్షేత్రం భ ౪ న ౧౦ యిందుక్కు వంకాయలపాటి తెరవుచేను. నక్కవాగు తెరవుచెను. ఊచకుంట్ల తెరవుచెను పాలూరి తెరవు తూపుచేను. పాలూరి తెరువున పడమటి చెను. యిదుపుల పాటి తెరవు దక్షిణం చెనున్ను, నూతల పాటి తెరవు దక్షిణం చెను రెండు సమపిరంచ్చిరి. తింమ్మపోతు రాయునింగారికి మండ్డపములు సమపిరంచ్చిరి.

స్వదత్తా ద్విగుణం పుణ్యం
పరదత్తాను పాలనం
పరదత్తా పహారెణో
స్వదత్తా భీష్టఫలం పౌతా —

శ్రీ మన్మహామండ్డలెశ్వర పూసపాటి గజపతి రాజుంగారు పూనూరి గోపాల స్వామికి ద్రోణాదుల యిడ్పులపాడు తెర్వు దక్షిణపు వయిపు. తెరవుగాను భ ౧ తమ తండ్రి రామరాజుగారికి తమ తల్లి వెంకమ్మగార్కి పుణ్యముగాను ధారబోశి యిచ్చిరి. మరి భ ౨ చేను యిచ్చిరి.

స్వస్తి శ్రీ శక వరుషంబ్బులు ౧౪౫౧ (1529 AD) అగునెటి సర్వ భౌమనామ సంవత్సర పుష్య బ ౩ ఆదివారం శ్రీ త్రిపురాంత్తక లింగ్గమ్కు దెవళం ప్రతిష్ట చెశి తమ తండ్రి మారినెడి కిన్ని త్మ తల్లి శింగ్గసానికిన్ని పుణ్యముగాను మంట్టపములు కట్టించిరి.

ప్రజోత్పత్తి నామ సంవ్వత్సర ఆషాడ బ ౬ గురువారం ది ౧౧ జులాయి ఆన. ౧౮౧౧ (1811 AD) సంవత్సరం.

— మల్లయ్య వ్రాలు

# పొత్తూరు

కియిఫియ్యతు మౌజె పొత్తూరు సంతు గుంట్టూరు సర్కారు
మృతుర్జాంన్నగరు తాలూకె రాచూరు.

యీ గ్రామాన్కు పూర్వంన్నుంచిన్ని పొత్తూరి అనె వాడికె వున్నది. గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి మహారాజు ప్రిభుత్వం చెశెటప్పుడు వీరిదగ్గర మహాప్రధాను లయ్ని గొపరాజు రామంన్నగారు బ్రాహ్మణులకు గ్రామమిరాశిలు నిర్ణయించ్చే యడల యీ గ్రామాన్కు కౌండిన్యస గోత్రులయ్ని పొత్తూరి వారికి ఏకభోగంగ్గా కరిణీకపు మిరాశి యిచ్చినారు గన్కు తదారభ్య యీవర్కు అనుభవిస్తూ వున్నారు.

రెడ్లు ప్రిభుత్వం చెశెటప్పుడు గ్రామస్థులు గ్రామానకు వుత్తర పార్శ్వంణ శివ స్తలం కట్టించ్చి సొమెశ్వరుడనె లింగమూర్తిని ప్రితిష్టచెశి యీ ఆలయాన్కు తూపుర్భాగమంద్దు విష్ణుస్తలం కట్టించ్చి శ్రీ వెణుగొపాలస్వామివారిని ప్రితిష్ఠ చెశినారూ.

శా. ౧౫౦౦ శకం (1578 A. D.) వర్కు పద్దెరెడ్డి కర్నాటక ప్రిభుత్వములు జరిగిన తర్వాతను మొగలాయి ప్రిభుత్వం వచ్చెగన్కు అప్పట్లో జర్గె దారుణముల చాతను దేవస్తానములు అంత్తరువుపడ్డది.

కొండ్డవీటిశీమ సంతు బంద్దిలు చెశెటప్పుడు యీగ్రామం గుంట్టూరు సంతులొ దాఖలు అయ్నిది గన్కు బహుదినములు సంతు అమిలు పరంగ్గా అమాని మామిలియ్యాతు జరిగెనూ

స్న ౧౧౨౨ ఫసలీ (1712 A.D)లో కొండ్డవీటిశీమ జమీదార్లకు వంట్లు చేశి పంచ్చిపెట్టే యడల యీగ్రామం ముత్తుర్జాంన్నగరు సర్కారు దేశముఖి మంన్నెవారయిన రమణయ్య మాణిక్యరాయునింగారి వంట్టులొవచ్చి రేపల్లె తాలూకాలొ దాఖలు అయ్నిది గన్కు రమణయ్యగారు మల్లంన్నగారు శీతంన్నగారు గొపంన్నగారు స్న ౧౧౬౮ ఫసలి (1758 A.D) వర్కు ప్రభుత్వం చెశ్ని తర్వాతను స్న ౧౧౬౮ ఫసలి (1758 A.D)లో పయిని వ్రాశ్ని శితంన్నా మాణిక్యరాయునిం గారి కొమారుడయ్ని జంగ్గంన్నా మాణిక్య రాయునింగారు ప్రిభుత్వానకువచ్చి స్న ౧౧౮౨ ఫసలీ (1772 A.D) వర్కు అధికారం చేశ్నిమీదట విరి తంమ్ములయిన తిరుపతి రాయునింగారు కల్తపెట్టినంద్ను తాలూకా సఖం పంచ్చుకునె యడల యీగ్రామం తిరుపతి రాయునిగారు వంత్తువచ్చి రాచూరు తాలూకాలో దాఖలు అయ్నిది. తిరుపతి రాయునింగారు వీరికొమారులయ్ని అప్పారాయునింగారు శీతంన్న గారు స్న ౧౨౦౮ ఫసలీ (1798 A.D) వర్కు ప్రిభుత్వంచేశి నిస్సంత్తుగా పోయిరి గన్కు పయిని వ్రాశ్ని జంగ్గంన్నా మాణిక్యారాయనింగారి కొమారులయ్ని భావంన్నా మాణిక్యరాయునిం గారు మూడు సంవ్వత్సరములు ప్రిభుత్వంచెశ్ని మీదట రాచూరి తాలూకా యీలంవెశి నంద్ను రాజామల్రాజు వెంక్కట గుండ్డారాయునింగారు కొనుక్కుని స్న ౧౨౧౨ ఫసలీ (1802 A D) లగాయతు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

దుంద్దుభి నామసంవ్వత్సరములో నావలూరి విరియ తంబ్బపిళ్ల అనె దుబాసి యీ గ్రామం యిజారాచెశి మజ్కూరిలోవున్న పూర్వికమయ్ను వేణుగోపాలస్వామివారి ఆలయం జీర్ణోద్ధారం చేయించ్చి స్వామివార్ని ప్రతిష్టచెశి యీ స్వామివారిని పూజించ్చడాన్కు దివి కృష్ణమాచార్లు అనే విఖానసుండ్ని నిర్ణయించ్చినారు గన్కు నిత్య నైవేద్య దిపారాధనలకు జరుగగలంద్లుకు రాజాగుండ్దాభాయునింగారు కు ౨ రెండ్డు కుచ్చళ్ల మాన్యం యింప్పించ్చినారు.

క్రోధన నామ సంవ్వత్సరములో మజ్కూరి మిరాశిదార్లు అయ్ను సుబ్బరాజు, మల్లపరాజు మొదలయ్నువారు పూర్వికులయ్ను సోమెశ్వరస్వామివారి ఆలయం జీర్ణోద్ధారం చెయించ్చి స్వామివారిని పునఃప్రతిష్ఠ చెయించ్చి పూజ చెయ్యడానకు సంగావు సంగ్గప్ప అనే శివద్విజుండ్ని నిర్ణయించ్చినారు గన్కు యీ స్వామివారికి నిత్యనైవేద్య దిపారాధనలకు జరగగలంద్లుకు కు ౧ కుచ్చల యినాములు యిచ్చినారు.

రిమార్కు గ్రామం గుడికట్టు కుచ్చళ్లు ౭౫

కి మినహాలు

౨ గ్రామకంఠం

౩౫౦ చర్వ్వులు ౮కి

౫ డొంక్కలు, బావులు కొండ్లవాగులు

౨ తతింమ్మా-

౪౫౦ కొండ్డలు చవుడ్లు -

౧ ౭

గ్కా తతింమ్మా—౬౧ కి మ్నిహాలు

కి యినాములు ౬౧

౨ స్వామివార్లకు

౧ భజంత్రీలకూ-

౧ కిళంబ్బి వరదాచార్ల గారికి

౦ ౫ ౦ యీరంగ్గాచార్యులు-

౦ ౫ ౦ వంగ్గిపురపు అప్పనాచార్ల గారికి

౦ ౫ ౦ వంగ్గిపురపు నారాయణ చార్ల గారికి

... .. కామండూరి రాఘవాచార్యుల గారికి

౧ చక్రవర్తుల రాఘవాచార్యులున్ గారికి

౦ ౫ ౦ కామండ్డూరి అప్పలాచార్యులు-

౧ ౫ ౦ చక్రవర్తుల తాతాచార్లు

౧ ౫ ౦ భట్టరు నృశింహ్వాచార్యులు గారికి

౦ ౫ ౦ అకలంక్కం కృష్ణమాచార్యులు గారికి

౦ ౫ ౦ గోమఠం అప్పలాచార్యులు-

౦ ౪ ౦ యెటూరు మల్లుశాస్త్రులు-

౧ పొత్తూరి లింగయ్య గారికి

౧ నమోహిని శీనురామంన్న

౧ ఫిరుజాదా-

౧ ౬ - దెంద్దుకూరి సదాశివ శాస్తులు గారికి మాగాని పొలము-

౦ । ౦ యీ అయ్యవారు భొట్లకు అంట్టపొలం-

౦ । ౦ శ్రీపతి పండ్డితారాధ్యుల లింగయ్య-

౦ । ౦ గ్రామ పౌరోహితుడు బూరెల వీ......

౦ ౪ ౦ నోరి పుల్లంన్న

౦ । ౦ పీలుయినాము-

౧ అల్బముంద్దుంరె (?)

౧ ౭ ।- అయ్ను

౦ । ౦ వెటివాండ్లకు బోలెయినాము-

౧ ౭ ।-

గ్రా తతింమ్మా ౪ ౦ ।౬

కయిఫియ్యతు ముత్తుజా —

ది ౨౩ సంవ్వత్సరము ఆన ౧౮౧౨ (1812) సంవ్వత్సరం అంగ్గిరస నామ సంవ్వత్సర కార్తిక బ॥ ౨ సోమవారం-

# మరిపాలెం

కైఫియ్యతు మౌజె మరిపాలెం సంతు హవేలి సర్కారు
ముత్తుర్జాంన్నగరు తాలుకె సత్తినపల్లి.

గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతిమహారాజులుంగారి ప్రధానులయ్ని గోపరాజు రామంన్న శాలివాహనం ౧౦౬౭ (1145 A.D) శకమంద్దు బ్రాంహ్మణుల్కు మిరాశిలు యిచ్చేయడల యీ గ్రామాన్కు వుంన్నవవారు అని ఆరువెల నియ్యోగుల్కు ఏకభాగంగ్గా మిరాశి యిచ్చినారు గన్కు వారి సంత్తతివారు అనుభవిస్తూ వుంన్నారు.

విరికి వుంన్న యీనాములు — కు ౧

యిపుడు మానూరి రమణయ్యరావుగారి అధికారం జర్గుతూ వుంన్నది.

వుండ్డె యినాములు.

కు ౦ ౪ ౦ మాడభూశి కృష్ణమాచార్య్యలుగార్కి

౦ । ౦ గ్రామ పౌరోహితున్కి చల్లా రామభోట్లకు.

౦ ౻ ౦

గ్రామ గుడికట్టు — ౨౦ కి —

మ్నిహాలు ౦ ౻ ౦ తోటలు ౨ కి.

౦ ౬ = చర్వ్వ కుంట ౧ కి.

౨ వాగులు ౨ కి.

౧ ౻ ౦ యినాములు కరణాల సమేతు —

౪ ౪ ౭

గ్కా తతిమ్మా ౧ ౩ । ౭

ప్రజోత్పత్తి నామసంవ్వత్సర ఫాల్గుణ శుద్ధ ౩ సోమవారం ఆన ౧౭౧౨ (1812 A D) సంవ్వత్సరం నవంబ్బరు ౧౩ తేదీ —

ఆంగ్గిరసనామసంవ్వత్సర కార్త్తీకశుద్ధ ౧౧ ఆదివారం.

# ముట్నూరు

కైఫీయ్యతు మౌంజే। ముట్నూరు సంతు పొంన్నూరు తాలూకె
రెపల్లె సర్కారు ముత్తుజాంన్నగరు రాజా భావంన్నా
మాణిక్యారావు

పూర్వం త్రెతాయుగమంద్దు యీస్తలం దండ్డకారణ్యములోనిది గన్కు శ్రీరామ స్వామివారు శీతాలక్ష్మణ సమెతులై అరణ్యావాసమునకు వచ్చినప్పుడు శీతామహాదెవి రజస్వారాలయినంద్ను యిక్కడ కొలను యెర్పరచి స్నానం చెయించ్చినారు గన్కు అయొక్క కొలన్కు శీతగుండ్డం అనె పేరు వచ్చిది. తదనంత్తరం ఆప్రదేశమంద్దు గ్రామం యెర్పడి రజస్వాలాపురమనె అభిదానం యెర్పడ్డది. ప్రాయశహ తెనుగుభాషను ముట్నూరు అంట్టూ వుంన్నారు. యింద్కు దృష్టాంత్తం సదరహి గ్రామాన్కు దక్షిణ పాశ్వర్యం పూర్వం అమ్మవారు స్నానం చెశ్ని శీతగుండ్డాన్కి దక్షిణపుకట్ట మీదను జమ్మిచెట్టు మొదటను వక శిలయందు శీతాంమ్మవారి పాదాలు బహుసుంద్దరంగ్గా యేర్పడి వున్నది. బహుమంది జనులు యీస్తలంలోకివచ్చి యీశీత గుండ్డం యంద్దు స్నానంచెశి అంమ్మవారి పాదాలు శెవించ్చి వెళ్ళుతూవుంన్నారు—

ద్వాపరయుగము గడచి కలియుగ ప్రవెశమయి యుధిష్టర విక్రమ శకంబ్బులు గడచి శాలివాహన శకప్రవెశమయ్ని తర్వాతను స్వస్తిశ్రీ త్రిభువన చక్రవర్తి శ్రీమద్రాజాధి రాజదేవర విజయ రాజ్య సంవ్వత్సరంబ్బులు శాలివాహనం ౧౦౫౭ (1135 AD) శకం మొదలుకొని గజపతి శింహాసనస్థుడయ్ని గణపతి మహారాజులుంగ్గారు రాజ్యం చెశె యెడల విరి ప్రధానులయ్ని గొపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ (1145 AD) శకమంద్దు బ్రాంహ్మణులకు గ్రామ మిరాశిలు నిర్ణయించ్చే యెడల యీ ముట్నూర్కు వెలనాటి కౌండిన్యసగోత్రులయ్ని ఆరాధ్యుల వార్కి మిరాశియిచ్చినారు.

తదనంత్తరం రెడ్లు ప్రభుత్వాన్కివచ్చి రాజ్యం చెశెయడల ప్రోలయ వెమారెడ్డిగారి ప్రభుత్వం జర్గినమీదను అనపోతయ వెమారెడ్డిగారు ప్రభుత్వం చెశెటప్పుడు యీగ్రామం తమ మేనమామ అయ్ని నాగ సెనాపతి పెరను యీగ్రామన్కు రాజనాగపురం అనె పెరు బెట్టి అగ్రహారం యిచ్చెను.

శ్లోకం (1) పౌరోహిత్యం పాచకత్వం ప్రభుత్వం జ్యోతిస్సారం హెమముద్రా పరిక్షా
సాముద్రాఖ్యం లేఖకం యాజమాన్యం ప్రోక్తంసద్భి: గ్రామ భొగాష్టకంహి.

అనె న్యాయం చాతను అష్టభొగసహితంగ్గా యిచ్చెను.

తా॥ గ్రామ భోగములు ఎనిమిది - అందు (1) పురోహితము (2) వంటను చేయుట (3) గ్రామాధికారము (4) జ్యోతిశ్శాస్త్రవేత్తృత్వము (5) బంగారు నాణెముల పరీక్ష (6) హస్తసాముద్రము (7) వ్రాయసదనము (8) యాజమాన్యము - లేక పెత్తందారీతనము—

శాసనంలు: పాయాద్వరాహవపుషః ప్పరమన్యపుంహైదంష్ట్రా జగంత్తి శిఖరెధరణిందధానా।
శృంగాగ్ర భాగపరిచుంబ్బిత మెఘబింబ్బాసుంలక్ష్యమాణ సుపమేవ శశాంక్క రేఖా॥

తా॥ పరాహావతారుడైన పరమపురుషునియొక్క - ధరణీధరమైన దంష్ట్రకొమ్ముల యందు మేఘములుండిన చంద్రలేఖాకాంతివలె శోభించుచుండెను.

౨. శ్లో॥ లీలాద్యూత జితాంకుశాధరకళాం మౌళౌద్వధంకిలితా।
మాహత్తున్ం యుగముంన్నమయ్య భుజయోరిదిన్ శ్లెషయంత్యా మిధః।
పార్వత్యాః కుచకుంభపారశ్వన్ యుగశేసత్ప్రేమలొ లెక్షణః
కాలక్షేపణ మింద్దుమోచన విధౌకాంక్షం శివః పాతువః॥

తా॥ పార్వతీ పరమేశ్వరులు విలాసముగ నాడుకొనెడి యాటలో గెలుచుకొనబడిన దియు, అంకుశకళను ధరించినదియునగు చంద్రకళను శిరసుపై దాచిపెట్టుకొనియెనని శివుడాపార్వతీదేవి గుంజుకొన బ్రియత్నించెడి రెండుచేతుల కౌగిలిని వదలించుకొనుచు తనకు స్పర్శసుఖము నొసగెడి యామె కుచకుంభములపై ప్రేమదృక్కుల బఱపుచు, ఆయం కుశకళవలెనున్న చంద్రకళను పార్వతికి జిక్కినదానిని విడిపించుకొన జూచెడివాడై మిమ్ము రక్షించుగాక :-

౩. శ్లో॥ తమె హరెతాంత్తవ పుష్పవంత్తా।
రాకాసు పూర్వపరశైలభాజౌ।
రథాంగ్గలీలా మివదశన్యంత్తా।
పురాపురారెః పృథివీరథస్య॥

తా॥ పూర్వము త్రిపురాసుర సంహారకాలమున భూమిని రథముగ జేసికొనిన శివుని యొక్క యారథచక్రములకు వలెనున్న సూర్యచంద్రులిద్దరును పున్నమ దినములలో-ప్రాక్పశ్చిమాద్రుల వెలుగొందెడివారై నీకు పుష్పములుగా శోభిల్లుచు ఐహికాముష్మిక దుఃఖ ములను హరింతురుగాక!

౪. శ్లో॥ యన్మౌళౌనిహితం, చిరాయనిగమైర్వి్కయంద్య యుద్యోగిభిః
వ్యల్లక్ష్మీకర పల్లవాదరగతం సంవ్వాహనై ర్లాలితమ్।
జాతాయత్రవియన్నది త్రిజగతి సంత్తాప నిర్వాపిణీ।
తస్మాదా విరభూత్ప దాన్మధురిపో వర్ణశ్చతుర్థోఽవరః॥

తా॥ ఏయది బలిచక్రవర్తి శిరమందుండెనో, ఏది మహాయోగులచే వేదవాక్య ములతో గొని యాడబడియెనో, ఏదానిని లక్ష్మీదేవి సంవాహనాదులచే (కాళ్లొత్తుట) నిత్యము సేవించుచుండెనో, దేనినుండి ముల్లోకసంతాపమును, పాపమును హరించెడి గంగానది యుద్భ వించెనో యా విష్ణుమూర్తి పాదమునుండి నాల్గవదియైన శూద్రజాతి జన్మించెను.

౫. శ్లో॥ వినిమ్మితా విశ్వస్వజాప్రయత్నాత్ప ర్వేషు వర్ణేష్వపి సారభూతః।
లొకె మహాప్రణతయాధనిదః సస్యశ్యావనమోషశ్చ చతుర్ వన్నః॥

తా॥ బ్రహ్మదేవుడు వర్ణములలో (అక్షరములలో) నాల్గవవర్ణములను అనగా ఘ, ఝ, ఢ, ధ, భ-అనువానిని సర్వవర్ణములలో మహాప్రాణములనియు శ్వాసములనియు, ఘోషములనియు నిర్మించెను. (ఇది వ్యాకరణ శాస్త్ర ప్రసిద్ధము) అట్లే చతుర్థ వర్ణము శూద్రవర్ణము సర్వవర్ణముల వారికి ప్రాణభూతమైనది.

౬. శ్లో॥ తస్మాదభూద్వేమయసైన్యనాదో వంశస్య కర్తాఽవర విక్రమశ్రీః ।
పృథు ప్రతాపస్య భుజేనసారెగౌ క్ష్మాదసూర్యోణఘ గురైనిన్బధాః ।

తా॥ ఆ విష్ణుపాదమునుండి - పెద్దవాడైన ప్రతాపరుద్రుని సైన్యనాధుడును ; విక్రమశీలుడునగు వేమయ్య అను నాతడు పుట్టెను - అ ప్రతాపరుద్రుని భుజబలముచేత భూదేవి సారముగలదై ఆయన యందలి సుగుణములకు సంతసించి కోరిన కోరికలను ప్రసవించుచుండెను - ఇందు - గౌః = అను శబ్దమునకు - భూమి - ఆవు - అను రెండర్థములు గలవు - కావున ప్రతాపరుద్రుని పరిపాలనలో భూమి కామధేనువువలె కోరిన కోర్కెలనిచ్చుచుండెనని భావము —

౭. శ్లో॥ సంగ్రామపోద్ధన్ శరైర్విద్విభిన్నా యస్యారిచూడామణయోవిచేలుః ।
ఆక్రామతస్సంయథి రాజవంశాః ప్రతాపవంహోన్నిరివ విస్ఫులింగాః ।

తా॥ యుద్ధములో నర్జుననివంటి వాడైన యీ ప్రతాపవంతుడు శత్రురాజుల వంశములను తన ప్రతాపాగ్నిచే కాల్చుచుండగా పైకెగసిన మిణుగురులవలె - శత్రురాజుల కిరీటములందలి మణులు యుద్ధమున ప్రతాపముచే నెగురగొట్టబడినవై యటునిటు పడుచుండెను.

౮. శ్లో॥ పుత్రస్తస్య భుజాద్వినిజిన్ ప్రోలక్షమాధీశ్వరో
యస్యోదగ్రతర ప్రతాపరవిణా సంతాపితావైరిణః ।
విద్ధంతేనచనిర్వృతిం జలనిధిద్వీపేష్వనూవేషుచ
ఛాయావృక్ష సమాకులేషు సరితాంకూలేషు శైలేషుచ॥

తా॥ ఆ వేమరాజ ప్రతాపముచే వైరిరాజులందరును సంతప్తులై సర్వులు ఆయనకు వశులైరి - ఆతని పుత్రుడు ప్రోలయరాజు - ఆ ప్రోలయ తన పరాక్రమముచే శత్రువులను పారద్రోలగా నా శత్రువులందరును - సముద్ర ద్వీపములందు, అడవిలోని నీటి పడియలందును, వృక్షచ్ఛాయలందు, నదుల తీరములందు, పర్వతములందును తలలదాచుకొని యుండిరి.

౯. శ్లో॥ యత్కీర్తిగానసమయే ఫణిసుందరీణా (గా)
మాలోకితుంచ్చముఖ రాగమసంగ్గమూలం ।
శ్రోతుంచ్చ గీతరచనం యుగపన్నదక్షా
నాగాధిపోన సహతె నయన శృతిత్వం॥

తా॥ (సాధారణముగా పాములకు కన్నులే చెవులు - ఇక దాని నాధారముగాగొని యీ కవి చమత్కరించుచున్నాడు. ఏమనగా ?) ఆ ప్రోలరాజుగారి కీర్తిని గానముచేయు నాగాంగనల ముఖములను రాగముచే నెఱ్ఱవారగా - ఆ గానమును వినవలయుననియు - అదే సమయమున నా ముఖముల జూడవలయుననుకొన్న ఆదిశేషువు - తనకుగల చక్షుశ్శ్రోత్రత్వమును సహింపలేకపోయెను - అనగా పాతాళలోకము వఱకు ప్రోలరాజు కీర్తి వ్యాపించెననియు - సహస్ర వదనునకుగూడ దానిని వినవేడుక గలిగెనని తాత్పర్యము -

శ్లో॥ (౯) సెంద్దొశ్రీరివ దొడ్డయాద్గుణనిధే జాన్తాన్నమాంబ్యాతతః
శ్వాసితత్పురుషోత్తమస్యదయితా సాచక్రమేణాకృశి ।
సాధ్వి విరమసూత మాచనృపతిం శ్రీవేమ పృధ్వీపతిం
దొడ్డక్ష్మాభుజమంధకార రవినాం శ్రీపల్ల భూవల్లభం ।

తా॥ పాలసముద్రము నుండి లక్ష్మి జనించినట్లు దొడ్డరాజు అనేపేరుగల వానికి అన్నమాంబ యుదయించెను - ఆమె పురుషోత్తముడయిన ప్రోలయకు భార్యయయ్యెను. ఆపతివ్రతయు-నుత్తమురాలగు అన్నమాంబ క్రమముగ మాచయ్య వేమయ్య దొడ్డయ్య అను వారిని సూర్యకాంతిని ధిక్కరించు రాజులను గనెను—

శ్లో॥ (౧౦) తేషాంసర్వగుణోత్తర స్సురపతే శ్రీశ్రీవేమభూమీశ్వరోః
హోమాదిప్రతి మానదాననిరతొ ధర్మప్రతిష్ఠాగురు : ।
యస్మిఞ్శాసతిపాకశాసననిభేసత్వాఞ్మహీమండలం
ప్రీష్టంత్తి క్రతుభాగదాన నిరతా భూనిర్జరా నిర్జరా : ॥

తా॥ ఆముప్పురిలో వేమరాజు సర్వసుగుణోపేతుడు-మేరుపర్వతమునైన దానమీయ సమర్థుడు-ధర్మస్థాపకుడు-ఏవేమరాజు భూమిని సర్వమండలాలంకారముగ బాలించుచుండెనో ఆరాజు పరిపాలనా కాలమున యుగకులు బ్రాహ్మణులందఱు యజ్ఞభాగములతో దేవతలను తృప్తి పఱచుచుండిరి.

శ్లో॥ (౧౧) ప్రాదాద్పుణ్య తరంగణి ముభయతః కృష్ణాంచ్చ గొదావరిం
నిపేత్య్యః కిల వేమభూతలపతి స్సారాగ్రహారాఞ బహూనాఞ ॥
నైతచ్చిత్రమనస్య రాజసుకరం నిశ్చిమ దానం భువా
యెన బ్రాహ్మణ జాతి సూత్రిసులభావృత్తిః కృతావణ్వఞత ॥

తా॥ వేమరాజు కృష్ణా గోదావరియను ఉభయనదుల ప్రక్కగా ననేకాగ్రహారములను పుణ్యదినములలో దానమును జేసెను. ఇది యొక చిత్రముకాదు. ఏవేమరాజు పరిపాలనా సమయమున బ్రాహ్మణ మాత్రవృత్తి చాల సుఖకరమైనదిగాభావింపబడెనో అట్టి యారాజు భూమిని హద్దు లేనంతగా బ్రాహ్మణులకు దానమును జేసెను.

శ్లో॥ ౧౨. స్తంభాకా కీటిన్ కృతే విస్వజింత్యకుశలా భూమీశ్వరా నీశ్వరా
నిశ్సిమాన్య కృతిర్విరిర్మల మతిశ్శ్రీ వేమపృధ్వీపతిః।
యేన శ్రీగిరి రస్యహోబళగిరి సోపానమార్గాంకితా
విఖ్యాతాం రచితా సనాతన యశస్సంబా-లంతం భూతలే॥

తా॥ కీర్తికౌటకా వేమరాజు భూమికిస్తంభములవలెనున్న రాజుల జయించి ఇతురులో సర్చిన పనులనన్నిటని సంపూర్తి చేసి ప్రకాశించు చుండెను-సనాతనమైన కీర్తి నార్జించుకొనిన యీభూలోకమందు ఏరాజు - (శ్రీగిరి పర్వతము లేక శ్రీశైలము) అహోబిలక్షేత్రములకు సోపానముల నిర్మింపజేసెనో అతడే ప్రస్తుతరాజై ప్రకాశించుచుండెను.

శ్లో॥ ౧౩. వేమక్షితీ శోవృషమేకపాదం ఖంజప్రకారం కలికాలదోషాతి
దత్తాగ్రహార ద్విజ వేదశక్త్యాపద క్రమైరస్థలితంచకార॥

తా॥ ఆవేమరాజు-కలికాలదోషముచే నేకపాదముతో కుంటుచున్న ధర్మమను వృషభమును-సద్బ్రాహ్మణుల కగ్రహారాది దానములిచ్చుటచే వారు పఠించెడి పదక్రమ (వేదములోని సంజ్ఞలు) ములతో నడువగల దానినిగ జేసెను—

శ్లో॥ ౧౪. ధర్మాత్మజోదాశరథిః పృధుశ్చాప్యు దీర్యమాణాని
యుగాంతరేషు। వితర్కయే వేమన రేశ్వరస్య
పుణ్యాని నామాని పురాతనాని॥

తా॥ యుగాంతరములలోనున్న పుణ్యపురుషులగు శ్రీరాముడు, ధర్మరాజు-పృధు చక్రవర్తి అను రాజులు వేమరాజు పరిపాలనలో సర్వదా గుర్తుకు వచ్చుచునే యుండిరి.

శ్లో॥ ౧౫. శాకాబ్దే వర?తర్క భానుగణనాయుక్తౌ శుభౌ తారణే
ఫాల్గుణ్యాము పరాగపుణ్య సమయె శ్రీవేమ భూమీశ్వరః।
పుణ్యార్థం నిజమాతులస్యకృతిన శ్రీనాగసేనాపతేః
గ్రామం ప్రావిశదష్టభోగ సహితం ముట్నూరినామాంకితం॥

తా॥ శాలివాహన శకం-'1265వ సంవత్సరమునకు సరియగు తారణ నామ సంవత్సర ఫాల్గుణ మాసములో వచ్చిన గ్రహణసమయమందా వేమరాజు-నాగసేనాపతి అను పేరుగల తన మేమగారి సద్గతికై ముట్నూరు అను పేరుగల గ్రామమును అష్టభోగ సహితముగా దానించెను.

శ్లో ౧౬. దత్తం మాతుల పుణ్యాయచైక భాగంతు శాశ్వతం।
కృత్వాగ్రామం తస్యనామ్నా రాజా నాగపు రంవ్యధాత్॥

తా॥ తనమేమగారి పుణ్యార్థ మొక్క భాగమును విభజించి దానికాయన పేరుతో 'నాగపురము' అను నామము నొనరించెను.

శ్లో॥ ౧౨. ప్రాదాత్ మృత్యుంజయార్యాయ యావనాళకులాయచ।
కౌండిన్యముని గోత్రాయ సాష్టభోగైః పరార్థకం॥

తా॥ మిగిలిన మూడుభాగముల పురమును అష్టభోగములతో గూడ ఆ వేమరాజు జొన్నలగడ్డ వంశీకుడును-కౌండిన్యస గోత్రీకుడైన మృత్యుంజయుడను బ్రాహ్మణునకు దానముగా నిచ్చెను.

అని యీ ప్రకారంగా స్వస్తిశ్రీ శాలివాహన శకవరుషంబ్బులు ౧౨౬౫ (1343 AD) అగు నెటి తారణనామ సంవ్వత్సర ఫాల్గుణ శు 15లు చంద్రగ్రహణ కాలమంద్దు జొన్నలగడ్డ మృత్యుంజయార్యులుగార్కి శ్రీమతు అనపోత వెమరెడ్డింగారు తనమెనమామ యయిన నాగసెనాపతి పెరను యీ ఘట్నూర్కి రాజనాగపురం అనె అభిదానం చెశి అష్టభోగ సహితంగ్గా అగ్రహారం యిచ్చిరి గన్కు పయ్ని వార్శి మృత్యుంజయాలుర్ వెదశాస్త్ర శోత్రిత విద్వజ్జన కోలాహలులై నిరంత్తరమున్ను బ్రాంహ్మణులకు అంన్నదానం చేస్తూ కొన్ని దినములు అనుభవించ్చి తర్వాతను యియ్న పుత్రుడైన అనంత్తసోమయాజి తదనంత్తరం యియ్న సుతుడు త్రియంబక దీక్షితులు ఆదనాగ్ని హోత్రం అవిఛ్ఛన్నంగా జర్పుకొని శాలివాహన శక వరుషంబ్బులు ౧౪౩౭ (15.5 AD) శకమంద్దు శ్రీకృష్ణ దెవరాయలు ప్రభుత్వంలో యీగ్రామాన్కి వుత్తర భాగమంద్దున చెర్వు తవ్వించ్చి యర్ర చెరువు అనె నామాంకితంచెశి యీశాన్య భాగమంద్దున బావి తవ్వించి పెద్దబావి అని నామాంక్కితముచెశి గ్రామ మధ్యమంద్దునను శివస్థళం కట్టించ్చి రామలింగ్గస్వామి వార్ని ప్రతిష్టచెసి అర్చకత్వాన్కు కౌశిక్క గోత్రుడయ్ని చెబ్రోలు రామాబొట్లు అనె పూజారిని నియామకంచెసి నైవెద్య దీపారాధన్కు కుం౧ పొలం మాన్యం యిచ్చినారు. యీయ్న కొమారుడు రామకృష్ణ సోమయాజి యితని పుత్రుఅయ్ని బైరవ సోమయాజులు యితని సుతుడు అంన్నభోట్లు యీయన కొమారుడు వెంకటభొట్లు విరి తనయులు భయిరవభొట్లు యీ పెద్దిభొట్లు భయిరవభొట్లు కొమారుడయిన లింగ్గంభొట్లు యితనికొడుకు అన్నంపూర్ణభొట్లు యీయ్న తనయులు దక్షిణామూర్త్తి - సోమయాజులు గారు వుదయించిరి గన్కు విరు మహ ప్రబలులై శాలివాహనం ౧౫౯౪ (1672 A. D.) అగునెటి పరిధావి నామ సంవ్వత్సర మందు గ్రామాన్కి దక్షిణ పార్శ్వ మంద్దున పూర్వకాలం నుంచ్చివున్న సత గుండ్డం జలధిమట్టుకు తవ్వించ్చి గ్రామ మధ్య మయ్ని సోమవీథికి పశ్చిమ భాగ మంద్దున విష్ణుస్థలం కట్టించి గోపాలస్వామి విగ్రహాన్ని చెయించ్చి ప్రతిష్టచెశి అర్చకత్వాన్కు భార ద్వాజ గోత్రుడయ్ని పెద్దింటి నారాయణప్ప అనె వైఖానసుణ్ని పొంన్నూరి నుంచ్చి తిస్కు వచ్చి కు౧ మాన్యం యిప్పించ్చి పండ్డుగ పర్వాలకు మొదలయ్ని వుత్సవాదులు జరిగిస్తూవుంన్న మీదట శాలివాహనము ౧౬౦౮ (1686 AD) క్రోధన సంవ్వత్సరములో సుల్తానబ్దులహసన్ పాదుశహగారు తఖ్తుకు అధికారిఅయి రాజ్యం చెశెయడల వీరి దగ్గర అక్కంన్న మాదంన్న గారు ప్రధానత్వం చెస్తూ వుండ్డి పూర్వపు రాజులవలెనె అగ్రహారం జర్గించ్చిన పింమ్మట పుణ్యపల్లి గోత్రోద్భవులయ్ని కృష్ణాణి రఘుపతి మాణిక్యరాయినింగారి కొమారులయిన జంగ్గమయ్య మాణిక్యరాయునింగారు పయ్ని వ్రాశ్ని దక్షిణామూర్త్తిన్ సోమయాజులను కూడా తీస్కుని గోలకొండ్డ వెళ్ళి అక్కంన్న మాదంన్నగారి పరంగ్గా పాదుశహ వారి దర్శనంచెశి

ఫరమానా వ్రాయించుక్కొని తిర్గి దేశంలోకి వచ్చి కృష్ణాగర్భమంద్దున మీకు రెడ్డిదత్తి అగ్రహారమైన ముట్నూరు వలన మాకు రాగల రుసుము సావరాలున్ను పట్టి పర్వు పంచ్చిపోతలు? రాగల రొఖ్కముమున్ను మా సంస్థానములో పుత్రపౌత్రపారంపర్యంగా మీకు శ్రీరామార్పణంగ్గా యిస్తిమి గన్కు మీ పుత్రపౌత్ర పారంపర్యంగా అనుభవిస్తూ మమ్మును ఆశీర్వచ్చనము చెస్తూ వుండ్డుము అని దాన పత్రికలు వ్రాయించ్చి యిప్పించ్చినారు. శా ౧౬౧౧ (1689 AD) అగు నెటి విభవనామ సంవ్వత్సరములో అవరంగ్గశహపాదుశహ గారు తాలూకాలు దెశస్థుల తెరగడలుచెశి యిప్పించిరిగన్కు అక్కడనుంచి శ్రోత్రియమనీ కొద్ది గొప్ప శిస్తు యెర్పరచి పుచ్చుకొనిరి. అక్కడనుంచ్చి శకం ౧౬౪౧ (1719 AD) అగు నెటి వికంభ్మినామ సంవ్వత్సరములో ఖొజ్జబహదరు గారు సుభా నుంచి వచ్చి వికారి సంవ్వత్సరములో మాఘ శుద్ధ ౫ ఆదివారం ముట్నూరు ప్రవెశించ్చి హవెలీ కట్టించడాన్కు కన్యాలగ్న మంద్దు స్తంభప్రతిష్ట చెయించ్చి హవెలీ కట్టించ్చి తయారు అయ్ని తర్వాతను వక బావి తవ్వించ్చి హవెలీలో ప్రవెశించ్చి యీ మూర్తిన సోమయాజులు గారి యంద్దున చాలా ప్రితి చెస్తూ తాలూకాలో అజమాశాతు మొదలయ్ని వాట్కి పంపించి దరియాప్తు పుచ్చుకుంట్టూ గ్రామం నూరువరహాల్కు శ్రోత్రియంగ్గా యిప్పించ్చెను. అక్కడనుంచ్చి తాలూకా జమీదాలున మూడు వంట్లుగా పంచ్చుకొనిరి గన్కు యీ గ్రామం మాణిక్యారావు వారి వంట్టులో వచ్చినది గన్కు రమణయ్య మాణిక్యరాయునింగారు శ్రోత్రియంగా అగ్రహారం జర్గించ్చినారు. అంత్తట మూర్తిన్ సోమయాజులుగారు గతించిన తర్వాతను తత్పుత్రుడైన విశ్వేశ్వర సోమయాజులు గారు యీయ్న అన్న కొమారుడయ్ని రామెశ్వర సోమయాజుల గారికి పయ్ని వ్రాశ్ని రమణయ్యగారు వీరితమ్ములయ్ని మల్లంన్నగారు ప్రభుత్వంచెశ్ని తర్వాతను వీరి తంమ్ములయ్ని శీతంన్నగారు పయ్ని వ్రాశ్ని సోమయాజులుగార్కి గ్రామంర్సము నావ రాసులు సమెతు శ్రోత్రీయపు దానపత్రికలు వ్రాయించ్చి యిప్పించ్చి నడిపించ్చినారు గన్కు యీప్రభుత్వములో గ్రామాన్కు పశ్చిమ భాగమంద్దున అగ్ని హోమంచెశి ఆ స్తలమందున వనం తోట వెయించ్చిరి. స్న ౧౧౬౦ (1750 AD) ఫసలి వచ్చె వర్కు శీతంన్నగారు ప్రభుత్వం చెశ్ని తర్వాతను అఫసలిలోనే ఫరాంసువారు ప్రభుత్వానకు వచ్చి స్న ౧౧౬౭ (1757 AD) వర్కు అధికారంచెసిరి గన్కు పయ్ని వ్రాశ్ని పెద్దిభొట్లు సంత్తతివాడయ్ని శీతారాముడు విశ్వేశ్వర సోమయాజులు రామెశ్వర సోమయాజులు తాను గ్రామపెత్తనంచెస్తూ రుధిరోద్గారి సంవ్వత్సరంలో గ్రామాన్కు వాయువ్య భాగమంద్దు తనపెరిట గొప్ప చరువు వేయించెను. యితని తంమ్ముడయ్ని మత్యుంజయుడు యీచెరువుకు దక్షిణ భాగమంద్దున వ్యయనామ సంవ్వత్సరములో వనంతోట వెయించ్చెను.

స్న ౧౧౬౦ (1760 A D) ఫసలీలగాయతు ౧౧౬౮ (1768 A D) ఫసలీ వర్కు గోపాలమాణిక్యరాయునింగారు అధికారం చెశ్ని తర్వాతను పయ్ని వ్రాశ్ని శీతన్న మాణిక్యరాయునిం గారి కొమారులయ్ని జంగ్గన్న మాణిక్య రాయిని ప్రభుత్వములో స్న ౧౧౮౨ (1772 AD) ఫసలీ విజయనామ సంవ్వత్సరం పర్యంత్తరం అగ్రహారపు సౌంజ్ఞనే శ్రోత్రియంగా జరుపుతూ వచ్చినారు.

అక్కడ నుంచి కోటమరాజు వెంక్కట పంత్తులు అనే అతను జంగ్గన్నగారి దగ్గర దివానుగిరి చేస్తూ వుండ్డి అగ్రహారీకుల మీది గిట్టమిచాతను శిస్తు పెంచ్చి బాలరాష్టక్రింద్ద తెచ్చి స్న. ౧౧౮౬ (1776 AD) ఫసలీలో విశ్వేశ్వర సోమయాజులుగారు గతించ్చిన్ని పింమ్మట ఆ గ్రామం అలాయిదాగా, యిజారా యేర్పరచినారు గన్కు తదారభ్య యీవర్కు జంగ్గన్న మాణిక్యరాయినింగారు భావన్న మాణిక్యరాయినింగారు వీరికి పూర్వంనుంచ్చి జరుగుతూవుంన్న కు ౬ పోలం సోమయాజులుగారికి సర్వదుంబ్బాలా నడిపిస్తూ వుంన్నారు.

యీ గ్రామంలో వుండె యినాములు—

దఫా—

రాజా సీతన్న మాణిక్యరాయినింగారు యిచ్చ్నిది.

౧ శ్రీ రామలింగ్గస్వామికి

౧ శ్రీ కేశవస్వామి వార్కి

౬ జొన్నలగడ్డ విశ్వేశ్వర సోమయాజులుగారికి.

౦ ॥ ౦ బాలకి సంగ్గన్నకు శా ౧౬౩ శకం యిచ్చ్నిది కు

౮ ॥ ౦

దఫా

రాజా రఘుపతిరాయుడు యిచ్చ్నె యినాములు—

౧ నెతి వేంక్కట దీక్షితులు గారికి.

శా ౧౬౮౫ శకం. స్న. ౧౧౭౪ ఫసలి పార్థవనామ సంవ్వత్సరములో యిచ్చ్నిది.

౧ ॥ ౦ తెరీజు

౯ ॥ ౦

౮ ॥ ౦ జంగ్గన్న మాణిక్యారాయినింగారు యిచ్చ్ని మాన్యాలు— ౧౨॥౦

దఫా

౧ భాగవతుల అచ్చంన్న దీక్షితులుగారికి శకం ౧౬౯౦ (1768 A.D) సర్వధారినామ సంవ్వత్సర వైశాఖ శుద్ధ ౧౦ లు స్నదు అయ్నిది.

౦ ॥ ౦ అయ్న

౦ ॥ ౦ యీయ్న కొమారుడు అయ్న శివ్వంన్నకు క్రోధినామ సంవ్వత్సర వైశాఖశుద్ధ ౧౨ లు స్వదు.

౧ కుచ్చలుకు క్రోధినామ సంవత్సర పుష్య బ. ౫ లు యీ శివ్వయ్య అవధానులు గారికి-దానపత్రికె వ్రాశియిచ్చ్నిది.

| | | | |
|---|---|---|---|
| ౦ | ౪ | ౦ | సామవేదం తిరుమలాచార్లు గారికి స్నదువున్నది. తారీఖు తెలియలేదు. మాన్యం— |
| ౦ | ౧ | ౦ | తాడేపల్లి వెంకట నర్సావధానులు గారికి స్న ౧౧౯౦ (1781 A.D.) ఫసలి శుభకృతు నామ సంవ్వత్సర పుష్యశుద్ధ ౧౦లు ౹ నదు మాన్యం |
| ౦ | ౧ | ౦ | పొంన్నపల్లి అన్నేశ్వర సోమయాజులు గార్కి స్నదు వున్నది. మాన్యం. అక్కిరెడ్డి పురుషోత్తమావధానులు గారికి స్నదు పరశురామప్రీతి అయ్నిది. స్న ౧౧౯౨ (1782 AD) ఫసలి శుభకృతునామ సంవ్వత్సరమునుంచ్చి దుంబ్బాలాలు వున్నది. |
| ౦ | ౧ | ౦ | కంభంపాటి కృష్ణ సోమయాజులుగారికి స్నదు వున్నది. తారీఖు తెలియదు మాన్యం పాతికె. |
| ౩ | ౪ | ౦ | రామపురి గురువులయ్ని సత్యబోధ స్వాములవారికి నవాబు ఫరమానా ప్రకారం రాజా జంగ్గన్నరావుగారు వ్రాయించ్చిన స్నదు వున్నది తారీఖు తెలియదు. మాన్యం మూడు కుచ్చళ్ళన్నర |
| ౬ | ౧ | ౦ | అయ్ని |
| ౧ | | | గొల్లపూడి రామలింగావధాన్లు గారికి స్నదు వున్నది తారీఖు తెలియలేదు. |
| ౭ | ౧ | ౦ | |
| | | | దఫా |
| ౦ | ౪ | ౦ | సుసర్ల సుబ్బన్నకు ౧౧౮౬ (1776 AD) ఫసలి హెవళంబినామ సంవ్వత్సరం వైశాఖ శు ౨లు స్నదు |
| ౦ | ౪ | ౦ | భాగవతుల అన్నెశ్వర సోమయాజులు గారికి స్న ౧౧ .. ఫసలి వికారినామ సంవ్వత్సరం వైశాఖ శు ౨లు స్నదు. |
| ౧ | | | నేతి వెదనాగలింగ్గు సోమయాజులుగారికి స్న ౧౧౯౦ (1780 AD) ఫసలి ప్లవనామ సంవ్వత్సర శ్రావణ శు౧లు స్నదు కుచ్చళ్ను |
| ౦ | ౪ | ౦ | జ్నెలగడ్డ లింగ్గప్పకు స్న౧౧౯౦ (1780 AD) ఫసలి ప్లవనామ సంవ్వత్సర వైశాఖ శు౨లు స్నదు అర కుచ్చలు. |
| ౦ | ౪ | ౦ | దర్భా కృష్ణంభొట్లకు స్న ౧౧౯౧ (1781 AD) ఫసలి శుభకృతు సంవ్వత్సరం వైశాఖ శు౨లు స్నదు |
| ౦ | ౧ | ౦ | ప్రభల శీతారాముడికి స్నదు పరశురామప్రీతి అయ్నిది. స్న ౧౧౯౨ (1782 AD) ఫసలి శోభకృతు నామ సంవ్వత్సరమునుంచి దుంబ్బాలాలు వున్నది. గన్కు నడుస్తూ వుంన్న మాన్యము |
| ౦ | ౪ | ౦ | యీవని నారాయణ భొట్లుగారికి స్నదు పరుశరామప్రీతి అయ్నిది. ఆనంద్ద నామ సంవ్వత్సరము నుంచి దుంబ్బాలాలు వుంన్నది. |

౦ । ౦ వలివేటి పెరు శాస్త్రులగారికి స్నదు ౧౧౮౨(1772 AD) ఫసలి విజయనామ సంవ్వత్సర వైశాఖ శు ౨లు మాన్యం పాతికె యీమాన్యం యిరవై సంవ్వత్సరములినుంచ్చి వుత్తరువు అయ్ను ది.

౧ బలిజేపల్లి పేరప్ప స్నదు స్న ౧౧౯౪ (1784 A D) ఫసలి క్రోధి సంవ్వత్సర మాగశిర శు ౧౦లు మాన్యం కుచ్చళ్ళు—

౦ । ౦ మెడిచల లక్ష్మినరసగార్ని మాన్యం పాతికె తారీఖు తెలియదు.

౫ । ౦

తేరీజు

| | | | |
|---|---|---|---|
| ౭ | ౧ | ౦ | |
| ౫ | । | ౧ | |
| ౧ | ౨ | ౪ | ౦ |

రాజా భావనారాయణ మాణిక్యారాయనింగారు యిచ్చిన మాన్యాలు.

ధఫా

౧ జొన్నలగడ్డ శంక్కరప్ప గారికి స్న ౧౧౯౯ (1789 AD) ఫసలి విరోధి కృతి సంవ్వత్సర వైశాఖ శు ౨లు స్నద్ను మాన్యం—

౦ ౪ ౦ జొన్నలగడ్డ చిన అప్పయ్యకు సదుంమతినామ సంవ్వత్సర కార్తీక శు ౧౫లు మాన్యం అరకుచ్చల సదుచెరువు యజ్ఞనారాయణ శాస్త్రుల గారికి

౧ వున్నది. తారీఖు తెలియదు మాన్యం—

౨ ౪ ౦

ధఫా—

౦ । ౦ భాగవతుల రామభొట్లుగారికి స్నదు వున తారీఖు తెలియలేదు మాన్యంపాతికె.

౧ కోటంరాజు నర్సంన్నకు సదు వున్నది. తారీఖు తెలియలేదు. మాన్యం కుచ్చల-

౦ ( ౨ భాగవతుల లక్ష్మినర్సయ్యకు సదు వున్నది. మాన్యం.

౧ । ౨

తెరీజు

| | | |
|---|---|---|
| ౨ | ౪ | ౦ |
| ౧ | । | ౨ |
| ౩ | ౻ | ౨ |

జములా యిరువది అయిదు కుచ్చెళ్ళ పద్నాలుగు వీసాలు అన్యగ్రామన్య శీమ చింహ్నాలు,

యీశాన్యానికి కోవెలమూడి చెబ్రోలు కూడలి ముమ్మ్రల కుంట్ల నడియ చింహ్నా ఆకుంట్ల వడియనడుముగా దక్షిణముఖమై నడువగా రామకోటి నకటి తూర్పు దరిని చెబ్రోలు,కోడూరి కూడలి ముమ్మ్రల వున్న పెద్దపుట్ట తూర్పుధరిని రెండ్డు రాతి స్తంభాల చిహ్నా. ఆ రాతిస్తంభాల వద్దనుంచ్చి కోట్టి తూర్పు దక్షణ ముఖమై నడువగాసూర్య చంద్రాంక్కితమైన .. ఖ ౦౪౦ దాటి దక్షిణం నడువగా కోడూరి తెరువుదాటి యర్ర రాయిస్తంభముమీదుగా కుంచాల మెరద తూర్పు బాలుపుట్టలమీదుగా కోడూరి జూపూడి కూడలి ముమ్మ్రలవున్న నెలపడియ యర్రరాతి స్తంభంచిహ్నా తూపున్ దరిని లెమల్ల చెబ్రోలు కూడలి ముమ్మ్రల రెగులకుంట్ల చింహ్నా ఆ కుంట్ల తూవున్ కట్టకుని...కుని తూర్పు ముఖమై... నడువగా చాటతెలన్ కుంట్ల అంద్దునుండి పడమర ముఖమై నడువగా వువ్వి(?)పోచ, యర్రరాతి స్తంభం చిహ్నా, అక్కడ నుంచ్చి నయిరుతి ప్రదీచి ముఖమై నడువగా జావూరి తెరువుదాటి పోంగ్గా చవిటి దక్షిణపుదరిని యర్రరాతి స్తంభందాటి నేలపడియ వువ్వి పొదచిహ్నా అక్కడ మేడితాప, యీ మెడితాపఘట్టు పట్టుకొని దక్షిణ ముఖమై నడువగా పూడి కాలిన మలన కూడలి ముమ్మ్రల కుంట్ల వడియ దక్షిణపు కుంట్ల చిహ్నా ఆ దక్షిణపు కుంట్ల కట్టనుండ్డి నడువగా రెండు అడ్డవాగులుదాటి కాలిన మలన, వల్లూరి తెరువులు దాటి కాటి దక్షిణంగా కాలినచలన(?),కారెంపూడిపాడు కూడలి ముమ్మ్రలకుంట్ల మడియ శంఖుచక్రాం కితమైన యర్రరాతి స్తంభ చిహ్నా.

అంద్దునుండీ వుత్తరముఖమై నడువగా కారెంపూడి తెరువు పట్టిపోగా కన్యధార కుంట్లు పడమటి గట్టు మీదుగా వుత్తరమై నడువగా కుంట్ల వడియ(?) పులిచింత్తలు చింహ్నా అక్కడ మెడితాప ఆమెడితాపగిట్టు పట్టుకొని పడమట నడువగా కుంట్ల వడియ చిహ్నా అక్కడనుండి వుత్తర ముఖమై నడువగా వడియ చిహ్నా. అక్కడ మెడితాప ఆమెడితాప పడమర ముఖమైన నడువగా కారెంపూడిపట్టు చెర్యూకూరి కూడలి ముమ్మ్రలపెద్దకుంట్ల పడమటి కట్ట చిహ్నా. అక్కడ నుండ్డి వుత్తరముఖమైనడువగా చెర్యూకూరు తెరువులో కుంట్ల పడమడి మీదుగా వుత్తరమైనడువగా వరగోగు కుంట్ల వుత్తరపు పడమటి మూలను యెఱ్ఱరాతి స్తంభం మీదుగా ఉత్తరమే పోగా చిల్కమక్కు నల్లరాతి స్తంభం ఢమురుగత్రిశూలము సూర్య చంద్రాంకితమైన వట్టె చెర్యూకూరు లెమల్లెపాడు కూడలి ముమ్మ్రలచిహ్నా అంద్దునుండి తూర్పు ముఖమై నడువగా యర్రరాతి స్తంభం మీదుగా యీశాన్య ప్రాచీనమై నడువగా వెమల్లెతెరువుకుంట్ల వుత్తరపు కట్టమీదుగా తూపేననడువగా చెబ్రోలు కోవెలమూడి కూడలి ముమ్మ్రలగారలకుంట్ల దక్షిణపు కట్టమీదుగా తూర్పు దరినివున్న యర్రరాతి స్తంభంచింహ్నా అంద్దునుండి ఆజ్ఞేయ ప్రాచీనడువుగా గణపతి కుంట్ల తూర్పు కట్ట నడుమనువున్న గణపతి మీదుగా ఆజ్ఞేయ ముఖమై నడువగా కుంట్ల వడియ రాతిస్తంభం అక్కడనుంచ్చి తూర్పు నడువగా కొవలమూడి తెరువు దాటి చుట్టూ కట్టకు వుత్తరపుకట్ట చిహ్నా అక్కడ నుంచ్చి తూర్పు నడువగా చేబ్రోలు కోవెలమూడి కూడలి ముమ్మ్రలకుంటలు. తేషాం మధ్యవర్తిక్షేత్రం

శ్లోకము॥ స్వదత్తా ద్విగుణంపుణ్యం పరదత్తాను
పాలనం పరదత్తాపుహారెణ
స్వదత్తం నిష్ఫలం భవేత్
స్వదత్తాం పరదత్తాం వ్యాదయోహరేశి

వసుంధరాం
షష్టివర్ష సహస్రాణి విష్టయాం
జాయతే క్రిమిః ॥
శత్రుణాపి కృతో ధర్మః పాలనీయ్యం
ప్రయత్నతః శత్రురే పహిశత్రుస్స
ధర్మ శత్రుర్నక స్యజత్ ॥
యిదం సర్ధాభావెన పార్థి వెంద్ర
భూయోభూయో యాచితే రామచంద్రః
శ్రీ సాంబశివార్పణమస్తు

ఆన ౧౮౧౨ (1812 AD) సంవత్సరం నవంబ్బరు ౧౫ (15) తేదీ అంగ్గిరస నామ సంవ్వత్సర కార్తీకశుద్ధ ౧౧ (11) ఆదివారం.

# యనమదల

కయిఫియ్యతు మౌజే యనమదల సంత్తు గుంటూరు తాలూకె
రెపల్లె యిలాకె రాజా మాణిక్యారావు భావనారాయణరావు
సరుదేశముఖి మన్నెవారు సర్కారు ముతుఁజాంన్నగరు

పూర్వం శాలివాహన శక వరుషంబ్బులు ౧౧౦౬ (1184 AD) శకం మొదలు కొని గజపతి శింహ్వాసనస్తుడయ్ని గజపతి మహారాజు తక్తు బిఠాయించ్చి రాజ్యం చెశెటప్పుడు వీరిదగ్గర మహా ప్రధానులయ్ని గొపరాజు రామంన్నగారు ౧౦౬౭ (1145 AD) శకమంద్దు బ్రాహ్మణులకు గ్రామకరణీకపు మిరాశీలు యిచ్చినప్పుడు యీగ్రామాన్కు గొల్లపూడివారు సంప్రతి ౧ పచ్చి మిరియంవారు సంప్రతి ౧ సల్కవారి సంప్రతి ౧

తదనంత్తర అనుముకొండ్ద శింహ్వాసనారూఢులయ్ని కాకతీయ్య వంశజులైన ప్రోల రాజు ప్రతాపవంత్తుడై ఆంధ్రదెశం పృథుత్వంచెశిన మీదట యితని కొడుకు మాధవ భూపతి రాజ్యంచెశ్ని తరువాతను యితని కొమారుడయ్ని గణపతి రాజ్యంచెస్తూ వుండ్డి ధాన్యవాటి పురాధీశుడై నమవంట్టి కోటకెతరాజుకు పుత్రుడయ్ని రుద్రరాజు కొమారుడయ్ని బేతరాజుకు తన కొమార్తెఁ అయ్ని గణపాంబ్బికను యిచ్చి వివాహం చెశెగన్కు ఆ బేతరాజు కొన్ని దినములు పృథుత్వం చెశి స్వర్గఁ లోకప్రాప్తుడు అయ్ని తర్వాతను అతని భార్య అయ్ని గణపాంబ్బిక ప్రౌఢగనుక రాజ్యభారం వహించ్చి ప్రభుత్వంచెస్తూ చెశ్ని ధర్మములు. "స్వస్తి చతుస్సముద్రముద్రిత నిఖిల వసుంధరా పరిపాలిత శ్రీమత్రినయన పల్లవ ప్రసారా సాదిత కృష్ణవేణ్యానది దక్షిణ షట్సహస్రావనీ వల్లభ భయులోభరులఁ చోడచాళుక్య సామంత్త మదానెక పమ్యంగేంద్ర విభవ (వా) మరేంద్ర శ్రీమదమరేశ్వర దెవదివ్య శ్రీపాద పద్మా రాధక పరబల సాధక శ్రీ ధాన్యకటక పురహ (వ) రాధీశ్వర ప్రతాపలంకేశ్వర కలి గడ (యె) గడలేమి చెడువరరివక్రై గండ్ద గండ్ద రగండ్ద గండ్దభెరుండ్ద జగమెచ్చు గండ్ద నగ్నిమార్తాండ్ద నామాది సమస్త ప్రశస్త సహితం శ్రీమన్మహా మండ్దలెశ్వరకోట గణ పమ దేవంమ్మగారు" పృథివి సాంబ్రాజ్యము చెయుచునుండ్డి శాలివాహన శకవరుషంబ్బులు ౧౧౭౦ (1248 AD) అగునెటి సౌమ్య సంవ్వత్సరమునాడు అమరేశ్వర శ్రీ మహదేవర విమానము? నంద్దు పెట్టిన... పైడికోట అంద్దగణపపురపువాడు అనంగ్గాను కట్టించ్ని యింఢ్లు పంద్రెండు వీరికి బెట్టిన వృత్తులు వరంచెను యద్మకుడియంద్దు నుంగాను బెట్టిన వెలిప్రొలము ఖ ౨౪ పుట్లు వీరిక్తైన మంద్దలను గొల్లకుంట్ట వెనుకబెట్టిన మరుతులు ౬ వాడ్డూరివారి చెరువువెన్కు బెట్టిన మరుతులు ౬ తమకు ధర్మపుగాను... సాన్న బడ్డతసెప్పిన యింఢ్లు బ్రాంహ్మలకు బెట్టిన వెలిపొలము తక్కెళ్లపాటి బెట్టిన చేను ఖ ౧౨ పంద్రెండు యిప్రకారం ధర్మములు జరిగించ్చి తదనంత్తరం యీ యనమదలకు వెంచ్చెశి బెతరాజునకు పుణ్యముగాను బెతెశ్వరదెవర ప్రతిష్ఠచెశి ఆ దేవరకు అంగ్గరంగ్గ భోగార్థఁమై

ఆ చంద్రాక్కర్ణముగాను పూరు. అండులసానివార్కి బెట్టిన వృత్తులు వాచెకకు మాచకు ఖ ౨ మోకరి మాచ్చకకు ఖ ౧ న ౧౦ పాత్రశెతకు ఖ ౨ న ౧౦ పాత్రసూరుకు ఖ ౨ న ౧౦ తగరం మళీకు ఖ ౧ న ౹ బండ్డసూరకు ఖ ౧ న ౹ ఖండ్డ లక్కిమకు ఖ ౧ న ౹ వాండ్ల మాచమకు ఖ ౧ న ౹ బొల్లమకు ఖ ౧ న ౹ జట్టలదెనకు ఖ ౧ న ౹ మల్లకవితకు ఖ ౧ లంజెనాగకు ఖ ౧ రెకమకు ఖ ౧ న ౹ న హవాశి నోమనకు ఖ ౧ న ౹ మద్దెల దామకు ఖ ౨ పెరుమాదిరె నాగకు ఖ ౧ న ౹ వెరశి ఖ ౨౩ న ౧౦ తూములు శాసనశ్లోకాలు చెప్పిన నరశింహ్వాభొట్లు వుపాధ్యాయులకు బెట్టిన మరుతు ౧ వెలిపొలము ఖ ౧ యీ ప్రకారంగ్గా బెతెశ్వరస్వామివారి అచర్ణక పరిచారిక మొదలయ్ని వినియోగసులు చెశి వారికి వృత్తులు నిన్నర్ణయించ్చి మరిన్ని యీ స్తలమందె తమతండ్రి గణపద్దెవ మహారాజునకు సభివృద్ధి గాను గణపెశ్వర దెవర ప్రతిష్ఠచెశి ఆదెవర అంగ్గరంగ్గ భోగానకు ఆ చంద్రాక్కర్ణముగా నిచ్చిన వూరు చింతపల్లి ఆ వూరును గణపెశ్వర స్వామివారి గుడి సానివారికి బెట్టిన వృత్తులు మద్దెలకెతుకు ఖ ౨ న ౧౦ కవుల వీరమకు ఖ ౧ న ౧౹ మోకరి మాదెక్కకు ఖ ౧ న ౧౹ గంగ్గమకు ఖ ౧౹ న రుద్రమ్మకు ఖ ౧ న ౧౹ యల్లవ్వకు ఖ ౧ న ౧౹ పాత్రిదెవప్పకు ఖ ౧ న ౧౹ పాంద్రడనాచమకు ఖ ౧ న ౧౹ పాత్ర ఆదెమ్మకు ఖ ౧ పాకలమ్మకు ఖ ౧ భాగవతులవాలర్ణకు ఖ ౧ దుగ్గర్ణంగారి మల్లప్పకు ఖ ౧ పెద్ధమాచకు ఖ ౧ నహవాశి కోటయ భత్తునికి ఖ ౧ న ౧౦ తూములు యీ ప్రకారంగ్గా గణపెశ్వర స్వామివారి అచ్చర్ణక పరిచారిక వెశ్యాథి జనంబ్బులను వృత్తులు సమప్పిర్ణంచ్చి తదనంత్తరం యీ స్థలమందు విష్ణుస్థలం కట్టించ్చి శ్రీ వేణుగోపాలస్వామివారిని ప్రవతిష్ఠచెశి యీ స్వామివారి అంగ్గరంగ్గ భోగాధర్ణమై అచ్చర్ణక పరిచారికాది పరిజనంబ్బులకు కొంత్త మాగాని పొలముంన్ను ఖ ౮ యెన్మిది పుట్లభూమి యవనాళములు పండ్డె పొలముంన్ను సమప్పిర్ణంచినది.

యీ ప్రకారంగ్గా పయిన వ్రాశ్ని స్వామి వాల్లర్ణకు నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ అయనోత్సవ సంవత్సరోత్సవములు జరుగగలంధుల్కు చెశ్ని ధర్మంబ్బులు శాసన స్తంభంబ్బులమీద లిఖింప్పజెశి కొన్నిదినములు ప్రభుత్వం చెశెను తదనంత్తరం శ్రీమన్మహా మండలెశ్వర కోటదెవరాజు ప్రభుత్వం చెస్తూ బెతెశ్వరమహదెవరకు ఆచంద్రాకర్ణ అఖండ వత్తిర్ణ దీపములకు గంగ్గుల ప్రోలెబోయుడు మారిఫత్తున ౨౹ గోవులను వుంచ్చి నిత్యం మానెడు నెయ్యి యిచ్చె లాగ్ను నినర్ణయించ్చినాడు. శాలివాహనం ౧౧౮౨ (1260 AD) శకం వర్కు నారపరాజు అతని తంమ్ములు, శెమ్మిరాయుడు మొదలయ్ని వారు బెతెశ్వర స్వామివారికి అఖండ వతిర్ణ దీపానకు గొర్రెకదువు వఖటి యనవెడ్లు ౨౧ మారెబోయెడు వడ్లబోయెడు మారిఫత్తున వుంచ్చి నిత్యంమూడు తవ్వలనెయ్యి చొప్పున పుత్రాను పౌత్రీకము యిచ్చెటట్టుగా నినర్ణయించ్చి యెత ధర్మంబ్బులు శాసనస్తంభంబ్బులమీద లిఖింప చెసినారు.

సదరహి పయ్ని వ్రాశ్ని దెవస్థళాలకు తత్పూర్వం స్వస్తిశ్రీ శుభశకవరుషంబ్బులు ౧౧౬౩ (1241 AD) అగునేటి శార్వారి సంవత్సరాన స్వస్తి సమస్త ప్రశస్తంబైన శ్రీమతు ముత్త సానింగారి కాటమరెడ్డిం‌న్ని వారి చెల్లెలు రెన్నసాని కొడుకు యరర్రిం గొమ్మ నాయుడుంన్ను వారి మరిది సూరపనాయుడుంన్ను శ్రీమన్మహామండ్డలేశ్వర కోటబేత రాజులకు ధర్మార్థముగాను రుద్రెశ్వర శ్రీమహదేవరను ప్రతిష్టచెత నైవెద్యానకు బెట్టినది నీరు నెలమరుతు ౧ వెలిచేను ఖ౹౩ రాపవాగునతోట పదితూములు గణపమదేవులు యిచ్చినది నీరు నెలమరుతూ

౧ వెలిచేను ఖ|౧ న ౧౦ తూములు శా ౧౨౪౦ (1318 AD) శకం వర్కు సమార కాకతీయ రుద్ర దెవ మహారాయులువారి ప్రభుత్వం జరిగిన తర్వాతను రెడ్లు పరుసవేదివల్ల బలవంత్తులయి గిరిదుర్గస్త్థల దుర్గములు నిర్మాణం చెసుకొని ఆరుగురు రెడ్లు నూరు సంవత్సరములు ప్రభుత్వముచెశిరి గన్కు అందులో మొదటి వాడయ్ని ప్రోలయ వెమారెడ్డి ప్రభుత్వంచెశెటప్పుడు ములుగు వీరంన్న అయ్యవార్లుగారనె ఆరాధ్యులు వీరశైవాచారవ్రతసంపన్నులయి వున్నంద్ను వీరు దక్షిణదెశం సంచారం వెళ్ళివుండి వొకానొకస్థలమంద్దు ప్రవీణులైన శిల్పులు వుండి వుండ్డగా బహుసుంద్దరమయ్ని వీరభద్రవిగ్రహం నవమాస? పూరితంగ్గా మలిపించ్చితమనివాస స్థళమయ్ని గ్రామంలో ప్రతిష్టచెశెటి కొరకు వఖబండిమీద(?) వుంచ్చుకొని తొలించ్చుకొని యీ యసమదల గ్రామానికు వచ్చినంత్తల్లో యిక్కడనుంచ్చి బండ్డినకట్టిన యనవోతుముందు సాగివెళ్ళక బండ్డి అటకాయించెగన్కు అనెక ప్రయత్నములు చెయ్యగా బండిసాగక పాయను గన్కు వీరంన్న అయ్యవార్లు గారు ఆపనం యీస్థళమందు నిలిచి లింగార్చన జరుపుకొని ఆరాత్రి నిద్రించ్చగా శ్రీవీరభద్రస్వామి వారు అయ్యవాలఱగారి స్వప్నలబ్దముగా వచ్చి మాకు యీ స్థళమంద్దు నివశించ్చవలెనని అభిలాషవున్నది గన్కు బండి కదలకుండ్డ అట్కాయించ్చినారు. నీవు యితరచింత్తమాని యీస్థళమంద్దె ఆలయం కట్టించ్చి నన్ను ప్రతిష్ట చెయ్యమని శల్వు యిచ్చినంత్తలో అయ్యవాలఱగారు చెప్పినది యెమంట్టే నెనురిక్త్తదశచాత వుండి బహుదెశం సంచారం చెస్తూ వున్నాను. అన్యస్థలమందు ద్రవ్యానుకూలం చెశి యెప్రకారంగా నెను ఆలయనిర్మాణం చెయించనెర్తును అని దీనత్వంగా పలికె వర్కు మాయొక్క ప్రభావంవల్ల నుంచిన్ని యీ స్థళమందు భూగతమైయున్న ద్రవ్యం నీకు దృష్టాంత్తంకాగలదని ఆనతిచ్చినారు. మరునాడరుణోదయాన తత్పూర్వమందె అయ్యవాలఱగారు స్నాన సంధ్యాధ్యనుష్టాన మతానుసరణ శివపూజ విధులు యధోక్త్తప్రకారంగ్గా జరుపుకొని వీరభద్రస్వామి విగ్రహమున్న ప్రదెశాన్కు వచ్చె వర్కు బండ్డికట్టిన రెండు యనువోతులు రెండూన్ను ఆ ప్రదేశమంద్దున్న మడుగులోపడి కారాడుతూవున్న సమయంలో భగివదాజ్ఞవల్ల రెండు గొలుసుల(చెరవము) వెర్వములు యనవోతుల కొమ్ములకు తగులుకొని వచ్చె గన్కు వీరంన్న అయ్యవాలఱగారు గ్రామస్తుల పిలవనంపించ్చి యీ చరవములు (చెరవములు) రెండ్డుంన్ను తీయించ్చి భద్రముచెసి ప్రోలయవెమారెడ్డిగార్కి యెరుకచెసెవర్కు కొండ్డవీటి నుంచ్చి తక్షణమంద్దే యీస్థళాన్కు వచ్చినవారయి యీ స్వామివారియొక్క ప్రభావం వని బహు సంతోషించ్చితాను శైవాచార సంపన్నుడుగన్కు దృష్టమైన ధనం వ్యయం చెయించ్చి బండ్డి యెస్థలమందు నిలిచినదో ఆ స్థలమందు దెవాలయం కట్టించ్చి భద్రకాళి సమెతంగా శ్రీ వీరభద్ర స్వామివారిని వీరంన్న అయ్వవాలఱగారి చాతను ప్రతిష్ఠచెయించ్చి యీ స్వామివారిని పూజించ్చడాన్కు వెలనాటి బ్రాంహ్మణులను నియమించ్చి ములుగు వీరంన్న అయ్యవాలఱగారికి యీ స్త్థళానకు స్థానాచార్యత్వంగ్గా నిర్ణయించ్చి మరింన్ని యీ గ్రామమంద్దు పూర్వం కోటగణపమ దెవి ప్రతిష్ఠచెశ్ని శ్రీబెతెశ్వర గణపెశ్వరస్వామివాలఱకు సకలోత్సవములు జరిగించ్చెటట్టు పూర్వమర్యాదలు జరిగించ్చినవారై మరింన్ని యీస్థళమంద్దు క్రమెణ నూటయెన్మిదిశివాలయములు నిర్మాణంచెయించ్చి నూటయెన్మిది శక్త్తిస్థళములుకూడా ప్రతిష్ఠ చెయించ్చి సకలోత్సవములు జరిగిస్తూ ప్రభుత్వముచెస్తూ వుండ్డగా శ్రీవీరభద్రస్వామివారు అనెకములయ్ని ప్రభావములు మహిమలు అగపరుస్తూ వుందురుగన్కు వకభక్తురాలైన శిల్పిస్త్రీ నవరత్న స్థాపిత

మైన కీలులేసి (?) అంద్దె తనభర్త చాతచేయించ్చుకొని యీస్థళాన్కువచ్చి శ్రీవీరభద్రస్వామి వారి పాదం దగ్గిర వుంచ్చి యిరువయి యెడు దినములు తనయొక్క భక్తితాత్పర్యము తోటి ప్రార్థనచెస్తు కై వాగవములు విస్తరించ్చి జరిగిస్తూ నిరాహారియైవుంట్టూ వుండెగన్కు శిల్పి కాంతయొక్క భక్తి తాత్పర్యములకు ఆనందించి శ్రీ వీరభద్రస్వామివారు సాక్షాత్కరించ్చి నవరత్న స్థాపితమయ్ని అంద్దె తన యొక్క పాదమున తొడగినారు. యీయొక్క అంద్దె స్వామివారి పాదమంద్దు ప్రకాశిస్తూ వుండ్డగా దక్షిణ దేశమునుంచ్చి వక శివభక్తుడు వీరభద్ర స్వామివారి యొక్క మహాత్యంవిని యనమదల గ్రామములోనికి వచ్చి స్వామివారి యొక్క ఆలయం ద్వారం యదుట నిలుచుండ్డి ఆడది తొడిగించ్చిన అంద్దె స్వామివారి కాలియందుండ నిచ్చెనా అని ప్రతిజ్ఞలు పలికి తనయొక్క భక్తి రసంచెతను స్వామివారిని ప్రార్థనచెసి అందె విడువమన్నాడు గనుక భంగున పాదము దప్పళించి ఆ జంగంయొక్క కక్షపాలలో పడె టట్టుగా చేసినారు. యిటువంటి ప్రభావములు బహుశా జరిగినవి అని చెప్పినారు—

శా ౧౩౪౦ (1418 AD) శకం వర్కు రెడ్ల ప్రభుత్వం జర్గినతర్వాత గజపతి వారు ప్రభుత్వాన్కు వచ్చి శా ౧౪౩౬ (1514 AD) శకంవర్కు ప్రభుత్వంచెస్తూ వుండ్డగా నరపతి సింహాసనస్థుడయ్ని శ్రీమద్రాజాధిరాజపరమెశ్వరులయ్ని కృష్ణదెవమహారాయులు పూర్వద్విగ్విజయాత్రకు విచ్చేసి గిరిదుర్గస్థలదుర్గములు సాధించ్చి శా ౧౪౩౭ (1515 AD) శకమంద్దు ప్రతాపరుద్ర గజపతి కొమారుడయ్ని వీరభద్ర గజపతిని పట్టుకొని కొండ్డ వీటి దుర్గంపుచ్చుకొని సింహ్వాచలపర్యంతం దెశములు సాధించ్చి జయస్థంభములు సంస్థా పించ్చి నిజరాజధానికి వెళ్లి పృథివీసామ్రాజ్యము చెయుచుండ్డగాను స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౪౫౩ (1531 AD) అగునెటి నంద్దన సంవ్వత్సర భాద్రపద శు౧౦ సోమవారంనాడు రాయను అయ్యావారు కొండ్డవీటి శింహ్వాసనము పాలెంచెగాన ఆయన సెవకుడు చినబొమ్మనాయుడు శ్రీవీరేశ్వరునికి ప్రాకారముఖమంట్టపములు సమర్పించెను—

శ్లో॥ శాకాబ్దేత్రి శరాబ్ధి సోమన హితశ్రీ నంద్దనా ఖ్యే
సమేగ్రామే యన్మదతీ ప్రశిద్ధ మకరోత్ కీర్తి
ప్రతాపోదయా శ్రీ మంన్మల్లయ చిన్నిబొమ్మ
నృపతి శ్రీ వీరభద్రేశితుః। ప్రాకారముఖమంటపం (చ)
పరివృతః ప్రాకారమాతారకం। (యిందుకు పద్యాలు)—

శ్లో శాకాబ్దేత్రి శరాబ్ధి సోమన హితశ్రీ
నందనాఖ్యే సమే గ్రామ యన్మదలే
ప్రసిద్ధ మకరోత్కీర్తి ప్రతాపోద
యాత్। శ్రీమన్మల్లయ చిన్ని బొమ్మ
నృపతిః శ్రీవీరభద్రేతితుః ప్రాకా
రం ముఖమంటపంచ్చ పరితశ్చాకార
మాతారకం :—

అర్థము : శాలివాహనశకము 1453వ సంవత్సరమునాటికి సరియగు చాంద్ర మాన నందననామ సంవత్సరమందు కీర్తి ప్రతాపోన్నతుడైన 'చిన్నిబొమ్మ' అను ప్రీతినామ ముగల రాజు యన్మదల గ్రామములోని వీరభద్రస్వామివారికి ప్రీతిగ-అనగా నా దేవాలయము నకు ప్రాకారము ముఖమండపము నందముగా నుండునట్లును ఆ యనమదలప్రసిద్ధి నడయు నట్లు గావించెను—)

సీ॥ గుణబాణగతి చంద్రగణనంబు శాలి
వాహనశక వర్షంబుల వనియందు
బరుగు నందన భాద్రపద శుద్ధ దశమిని
సోమవారమునాడు ప్రేమతోడ
యనమదల వీరన్న కిరువుగా ప్రాకార
మును భోగరాగంబులనువు పరిచి
గణనాధుడయ్యప్పదండనాయకునకు
పుణ్యంబు కానని బుధులు పొగడ

తే॥ తారకమందార శారదాభ్ర
తు హీన హిమకర విఖ్యాతి సహరహంబు
గెలుచు సత్కీర్తి ధనముగా మెలగనేర్చు
మల్లనరనాధు చినబొమ్మ మనుజవిభుడు—

(ఈ పై శ్లోక భావమే యీ సీసపద్యమున నిమిడ్చెను. ఇందలి విశేషము—
నందన నామ సంవత్సరపు మాస-పక్ష-తిధి-వారములు ఇందు చెప్పబడినవి.)

సీ॥ గుణబాణగతి చంద్ర గణనంబు శాలివా
హన శకవర్షంబుల వనియందుఁ
బరగు నందన భాద్రపద శుద్ధదశమిని
సోమవారమునాడు ప్రేమతోడ
యెన్మదల్ వీరన్న కిరవుగాఁ బ్రాకార
మును భోగరాగంబులనువు పఱచి
గణనాథుఁడయ్యప్ప గండనాయకునకుఁ
బుణ్యంబు కాయుని బుధులు పొగడ

తే॥ తార తారకమందార శారదాభ్ర
తుహిన హిమకర విఖ్యాతి నహరహంబు
గెలుచు సత్కీర్తి ధనముగా మెలగ నేర్చు
మల్లనరనాధు చినబొమ్మ మనుజ విభుడు.

తా॥ శాలివాహనశకము 1453నకు సరియగు నందన నామ సంవత్సర భాద్రపద శుద్ధ దశమి సోమవారమునాడు యనమదల గ్రామములోనున్న వీరభద్ర దేవునకు ప్రీతిగా-ప్రాకార

మును గట్టించి-భోగములకు స్థిరాస్తి నప్పగించి-అయ్యప్పయను సేనాపతికి పుణ్యము గలుగ వలెనని - వెన్నెల - శంరన్మేఘము - మంచుకొండవంటి స్వచ్ఛమైన కీర్తిగల చిన బొమ్మరాజు (ఇంటి పేరు - మల్లసంధుని) సత్కీర్తితో మెలగెను—

యీప్రకారంగ్గా చెశ్రి వారయి యెతద్ధర్మంబులు శాసనస్తంభంబుల మీద లిఖింప జేసినారు ।)

పయ్ని వ్రాశ్ని శ్రీకృష్ణరాయులు అచ్యుతరాయులు వారి ప్రభుత్వములు జరిగిన తర్వాతను స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబ్బులు ౧౪౭౦ (1548 AD) అగునేటి సాధారణ నామ సంవ్వత్సర ఆషాఢ శు ౧౫ (15) సోమవారానను శ్రీమంన్మహా మండలెశ్వర శ్రీమన్మహా రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీర ప్రతాప సదాశివ దెవమహా రాయులు విద్యానగరమంద్దు రత్న శింహాసనారూఢులయ్ని పృధివీ రాజ్యము శెయుచుండ్డగాను శ్రీమన్మహామండలేశ్వర మూతిణ రాజులుంగారి పుత్రులయ్ని రామరాజయ్య దెవ మహారాజులు గారికి పాలించనవు ధరించ్ని కొండ్డవీటి రాజ్యములోను యనమదల కరణాలు కాపులు మంగ్గళ గిరి స్వామివారి సాక్షిగాను ఆంజనేయులకు పుట్టెడు క్షేత్రము సమర్పిణంచిరి. తదనంత్తరం పయిన వ్రాశ్ని సదాశివరాయులు రామరాయులు శ్రీరంగ్గరాయులు వారి ప్రభుత్వం శా ౧౫౦౦ (1578 AD) శకం వర్కు జర్గిన తర్వాతను మొగలాయి ప్రాభల్యమాయను గనుక మలికి విభురాంపాదు శహావారి తరపున అమీలు ముల్కి యీదెశాన్కు ప్రభుత్వాన్కు వచ్చి కొండ్డ వీడు పగయీరాలలో వుండ్డె దేవస్థానములు పాడుచెయించ్చి మసీదులు చెయించ్చె గన్కు యీస్థలమంద్దు వుండ్డబడ్డమవంట్టి దెవస్థలములుఅన్నీ ఆద్యంత్తరంలో పాడు అయ్నివి. శ్రీవీర భద్రస్వామి శ్రీగోపాలస్వామి శ్రీఆంజనేయులు యీదెవలయములు బహుజాగ్రత్త స్థలములు గన్కు మేఛ్ఛోపద్రవములు సంభవించ్చకుండ్డా కాపుదారీ చెసుకొంన్నారు. ఆ దినములలో బాహుబలెంద్రుడు అనె ఆతడు యీస్థలాన్కు ప్రభుత్వాన్కు వచ్చి యీగ్రామాన్కు ఆగ్నేయ భాగమంద్దు చెరువు తవ్వించ్చినాడు. యీకొండ్డవీటి సీమ సర్కారు సంతు బంద్దీలు చెశెటప్పుడు యీ గ్రామం గుంట్టూరు సంత్తులో దాఖలుచెశి బహుదినములు సంత్తు అమీలు పరంగ్గా హయిదరాబాదు సుభాకింద్దను అమాని మామలియ్యత్తు జర్గించినారు స్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో యీ సర్కారు వంట్లుచెశి జామీదారలకు పంచిపెట్టే యడల యీ గ్రామం ముతుజాంన్నగరు సర్కార్లు దేశముఖి మ్నానెవారయ్ని రమణయ్య మాణిక్యరాయునిం గారి వంట్లులోవచ్చి రెపల్లె తాలూకాలో దాఖలు అయ్నదిగన్కు రమణయ్యగారు మల్లన్నగారు సీతన్నగారు గోపన్నగారు జగ్గన్నగారు ప్రభు త్వముచెశ్ని తర్వాతను తత్పుత్రులయ్ని భావన్న మాణిక్యరాయునింగారు బహుధర్మాత్ము లయి మంకుౠ మజుకూరిలో వుండుకున్న దెవబ్రాహ్మణ స్వాస్త్యములకు నిరాటంకంగా జరిగి ప్రభుత్వం చేస్తూ వున్నారు—

రిమాకుణ గ్రామం గుడికట్టు కుచ్చెళ్లు ౨౦౦

కిమ్నిహాలు

౪ ౦ గ్రామకంతాలు ౫ కి

౨ కసుపా గ్రామకంఠం

౦ ౺ ౦ తిక్కిరెడ్డి పాలెం

౦ ౹ ౦ బురాపివారి పాలెం

౧ కలువారిపాలెము

౦ ౺ ౦ మాలపల్లెలు మాదిగపల్లెలు

౮ ౹ ౦ చెరువులు ౧౩ కి

౧ బాహుబలేంద్రుడు అనె వడ్డిరాజు వెయించ్ని చెరువు ౧కి.

౩ రాజాభావ నారాయణరాయునింగారు వెయించిన
చెరువు ౨ కి.

౧ తిర్గి జంగ్గంన్నా మాణిక్యారాయినింగారు వెయించ్ని
చెర్వు ౧ కి.

౦ ౺ ౦ కాలినాయుడు వెయించ్ని చెరువు ౧కి.

౦ ౹ ౦ బురాపిపాపవ వెయించ్ని చెదువు ౧ కి.

౦ ౺ ౦ దండ్డమూడి అక్కెన్న వెయించ్ని చెరువు ౧ కి.

౦ ౹ ౦ నిలివాడు వెయించ్ని కుంట్ట ౧ కి.

౦ ౹ ౦ వెంక్కటి కుంట్ట ౧ కి.

౦ 6 ౾ మద్దస బోయనికుంట్ట ౧ కి.

౦ ౹ ౾ గొల్లపూడి పురుషోత్తముడు వెయించ్ని కుంట్ట ౧ కి.

౦ 6 ౼ కంసాల పీరప్ప వెయించ్ని చెరువు ౧ కి.

౦ ౹ ౾ వుమ్మెత్తల కృష్ణంమ్మగారు వెయించ్ని చెరువు ౧ కి.

౦ ౹ ౦ ముప్పాళ్ళ అమ్మినీడు వెయించ్ని చెరువు ౧ కి.

౦ ౹ ౦ గుత్తవారి కుంట్ట ౧ కి.

౧ ౺ ౾ పనం తోటలు ౫ కి.

౦ ౹ ౾ యనమదల వెంక్కసాని తోట ౧ కి.

౦ ౹ ౦ దండ్డమూడి అక్కన్న తోట ౧ కి.

౦ ౹ ౦ మరిపి వెంక్కటాదిపి తోట ౧ కి.

౦ ౺ ౦ కాలి అక్కంన్న తోట ౧ కి.

౦ ౹ ౦ ముప్పాళ్ళ అమ్మినీడు తోట ౧ కి.

౨ ౹ ౽ డొంక్కలు ౫ కి.

౦ ౻ ౦ గుంట్టూరునుంచ్చి వినికొండ్డ వొంగవోలు పొయ్యే
డొంక్కలు ౨ కి.

| | | | | |
|---|---|---|---|---|
| | ౦ | ॥ | ౦ | కాలివారి పాలెపు డొంక్క |
| | ౦ | । | ౨ | బురాౖవారి పాలెపు డొంక్క |
| | ౦ | ౺ | ౦ | తిక్కరెడ్డిపాలెపు డొంక్క |
| ౧ | ౬ | ౺ | ౦ | |

గ్కా తతింమ్మా ౧ ౮ ౩ ౺ ౦ కి యినాములు.

| | | | |
|---|---|---|---|
| ౨ | । | ౦ | శ్రీ వీరభద్రేశ్వరస్వామి వార్కి యినాం |
| | | | ౨ మెట్ట |
| | | | ౦ । ౦ మాగాణి |
| ౧ | । | ౦ | శ్రీ వేణుగోపాలస్వామివార్కి యినాం |
| | | | ౧ మెట్టపొలము |
| | | | ౦ । ౦ మాగాణి పొలము |
| ౦ | । | ౦ | శ్రీ ఆంజనేయస్వామివార్కి యినాం మెట్ట |
| ౨ | | | వద్ల కమ్మలంకు |
| ౦ | ౺ | ౦ | అకలంక్కం వెంక్కటాచార్యులగార్కి |
| ౨ | । | ౦ | దెంద్దుకూరి బ్రింహ్మావధానులు |
| ౦ | । | ౦ | రాచకొండ వీరంన్న |
| ౦ | । | ౦ | అంబ్బటిపూడి పురుషోత్తమావధానులు |
| ౦ | ౺ | ౦ | దెంద్దుకూరి వీరావధానులు |
| ౧ | ౺ | ౦ | నోరి లక్ష్మీపతి సోమయాజులుగార్కి |
| ౧ | | | పింగ్గళి బుచ్చయ్య కవీశ్వరుడు |
| ౦ | ౺ | ౦ | కవుతా నరసింహులు |
| ౦ | ౺ | ౦ | భాగవతుల రామకవిగారు |
| ౨ | 6 | ౦ | ? చిపుకుల నరసింహ శాస్త్రులంగారు |
| ౨ | | | అకలంక్కం అనంతాచార్యులు అయ్యవాలంగారు |
| ౧ | | | శింన్నం పాపయ్యగారు |
| ౦ | ౺ | ౦ | గుడిమెళ్ళ కొండ్డమాచార్యులు |
| ౧ | | | యనమదల వెంక్కసాని కళావంత్తిని |
| ౦ | ౺ | ౦ | కాలి అక్కంన్న చర్వు యినాం |
| ౦ | ౺ | ౦ | దంఢ్డమూడి భగవాన్లు చెరువు యినాం |
| ౦ | । | ౦ | రావూరి బుచ్చన్న చెరువు యినాము |
| • | • | • | బొరిముత్యాలు |

| | | | |
|---|---|---|---|
| ౦ | । | ౦ | గొల్లపూడి పురుషో_త్తముని చెరువు యినాము |
| ౧ | | | మంన్నాల కామయ్య |
| ౦ | ౪ | ౦ | మన్నాల పరిదెశి సోమయాజులు |
| ౨ | | | గా౹మ పురోహితులు రాజ పౌరోహితులు |
| ౨ ౨ | ౻ | ౦ | (?) |

గ్కా తతింమ్మా ౧ ౬ ౦ ౻ ౦
రాజా భావన్నా మాణిక్యారాయుఁ౦ గారి సావరం ౨౧

గ్కా తతింమ్మా శేరి ౧౪౦౻౦
కయిఫియ్యతు మొరతుజా —

ఆ స ౧౮౧౨ (1812 A.D.) సంవ్వత్సరం- ది ౨౩ (2?) నెవంబ్బరు.
ఆంగ్గీరస నామ సంవ్వత్సర కార్తిక బహుళ ౫ (5) సోమవారం.

# రావిపాడు

కయిఫియ్యతు మవుజె రావిపాడు సంతు హవెలి సర్కారు
మృతుజానగరు. తాలూకె చిల్కలూరిపాడు యిలాకె
రాజామానూరి వెంకట కృష్ణారావు.

యీగ్రామాన్కు పూర్వం నుంచ్చి రావిపాడు అనే వాడికె వున్నది—

గజపతి శింహ్వాసనస్థుడైయ్ను గణపతి మహారాజు రాజ్యము చెశెటప్పుడు విరిదగ్గర ప్రధానులయ్ను గోపరాజు రామంన్నగారు బ్రాంహ్మణులకు గ్రామ కరణికపు మిరాశిలు యిచ్చె యడల శాలివాహనం ౧౦౬౭ (1145 A.D.) శకమంద్దు యీగ్రామాన్కు వెలనాడు కమ్మ రాజువారు అనెటి భారద్వాజ గోత్రులకు యెకభొగంగ్గా గ్రామ కరిణీకపు మిరాశి నిర్ణయించినారు. గన్కు తదారభ్య యెతద్వంజులయినవారు అనుభవిస్తూవుంన్నారు.

వడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ శకం (1578 A. D.) వర్కు జరిగిన తర్వాతను తురర్కాంణ్య ప్రబలమాయె గనుక దెశముఖు దెశపాండ్యా మజుంద్దారు మొదలయ్ను బారాముతసద్ది హెదాలు యెర్పరచి మల్కి విభురాం సుల్తానబ్దుల్లా మొదలయ్ను పాదుషాహీలు సర్కారు సముతు బంద్దిలు యెర్పరచెటప్పుడు కొండ్డవిటికి మృతుజానగరు అనిపెరుబెట్టి శిమా మూలం పధ్నాల్గు సముతుగా యెర్పరిచెటప్పుడు యీ గ్రామము అలాహిదాగా కొండ్డవిటి హవెలి నలభైనాలుగు గ్రామాదులలో చెచిన్ ఖిల్లా జాగిరు కింద్ద దాఖలుచెశినారు గన్కు ఆ ప్రకారంగ్గా బహుదినములు ఖిల్లాకువచ్చిన జాగీరుదాలర పరంగ్గా అమలుజరిగినది.

స్న ౧౧౨౨ ఫసలీలో (1712 A D) కొండ్డవీటిశిమ వంట్లు చెశి జామీదార్లకు పంచ్చిపెట్టె యడల యీ గ్రామం సర్కారు మజుంద్దారులయ్ను మానూరి వెంకన్న పంత్తులు గారి వంట్టులొచెరి చిల్కలూరిపాడు తాలూకాలో దాఖలుఅయ్నుది గన్కు వెంకంన్న పంత్తులు అప్పాజి పంత్తులుగారి ప్రభుత్వములు జరిగిన తర్వాతను వెంకట రాయనింగారు ప్రభుత్వము చెశెటప్పుడు నిజాముల్ ముల్క బాహద్దురువారి పెద్ద కామారుడయ్ను నాసరజంగ్గు బహద్దరును సుబావారు యీ సర్కారు ఫరాంను వారికి యిచ్చిరి గన్కు స్న ౧౧౬౭ (1757 A D) ఫసలీ వర్కు అధికారం చెస్తూవున్న తదనంత్తరం నాసరజంగ్గు బహుదరిగారి తరుణమంద్దు విరితమ్ములయ్ను నిజామల్లిఖాను బహదురువారు ప్రభుత్వము వహించ్చి రజాబెఖానుడు అనె సరదారుంణ్ని కొండ్డవిటి ఖిల్లాకు ఖిల్లెదారి మొకర్రరు చెసి కసుబెకొండ్డవీడు ౧ఫిరంగ్గింపురము ౧ అమీనుబావాం౧రేపూడి ౧ వున్నవ ౧ వంక్కాయలపాడు అన్నపర్రు ౧ వగయిరా పది పదినెని మిది గ్రామాదులు ముగ్గురు జమీదాలర తాలూకా నుంచ్చి విడతిశి జిల్లా జాగిరుకింద్ద దాఖలుచెశి రజా బెఖానుని గారికి శలవుయ్చిరి గన్కు అతనువచ్చి ఖిల్లాలో ప్రవెశించ్చి జాగీరు గ్రామాదులు అనుభవిస్తున్నంత్తల్లో ఆ ఫసలీలో నిజామల్లిఖాను బహద్దురుగారి తమ్ములయ్ను బిసాలజంగ్గు బహదరు వారు ఆదొని సుబా ప్రవెశించ్చి యీసర్కారు రాజా బిరజానాధుగారికి అమిలీ యిచ్చి

మారుఫత్తుల్లాఖానుని గారిని కొండ్డవీటఖిల్లాకు ఖిల్లెదారి నిర్ణయించ్చి పంప్పించ్చినారు గన్కు విరంన్నూ విరితరుణమంద్దు అరబ్బిసాహెబు మీరుసాహెబు నవాబు సాహెబు మొదలయ్ని వారు ఖిల్లె దారిలో వుండ్డి స్న ౧౧౮౮ (1798 A.D.) ఫసలీవర్కు అనుభవించి వున్నారు. స్న ౧౧౮౬ (1776 A D) ఫసలీలో ఖిల్లాఖాలిచేశి జాగీరు మోఖాబు చేశి గ్రామాదులు యెయె జమిందాలన్ పరంచేశిరి గన్కు యీగ్రామము రాజామానూరి వెంకట్ట కృష్ణారావు గారి తాలూకాలో దాఖలు అయినంద్ను వెంక్కట కృష్ణారాయనింగారు ప్రభుత్వంచెశ్ని మీదట వారి కొమారులయ్ని రాజానరసన్నారావుగారు ప్రభుత్వము వహించ్చి స్న ౧౧౯౭ (1787 A D) ఫసలీ వర్కు ప్రభుత్వము చెస్తూ వుండ్డగా మహరాజశ్రీ కుంఫిణివారు గుంట్టూరు సర్కారు ప్రభుత్వానకువచ్చి స్న ౧౧౯౮ (1788 A D) ఫసలీలగాయతు మూడు సంవ్వత్సరములు తాలూకాఫక్తు అమీని చెశిసకల ధర్మము జర్గించినవారయి తిరిగి జమీదాలన్ పరంచేశిరి, గన్కు నరసన్నారావు స్న ౧౨౧౮ (1808 A D) ఫసలీ వర్కు ప్రభుత్వమునచెశ్ని తరవాతను వెరక్కటకృష్ణునింగారు ప్రభుత్వమున వహించ్చి స్న ౧౨౨౨ (1812 A D) ఫసలీ వరకు అధికారముచెస్తూ వున్నారు.

రిమార్కున్ గ్రామగుడికట్టు కుచ్చళ్ళు ౨౫

కి మిన్నహాలు

౧ ౬ ౨ గ్రామకంతాలు ౪కి

| | | | |
|---|---|---|---|
| ౦ | ౪ | ౦ | కసుపా గ్రామకంఠము |
| ౦ | ౪ | ౦ | గొగులమూడి |
| ౦ | ౬ | - | మాధిగెపల్లె |
| ౦ | ౬ | - | మాలపల్లె |

౨ ౬ ౨ వనం తోటలు ౬ కి

| | | | |
|---|---|---|---|
| ౦ | ౫ | ౦ | కమ్మరాజు అయ్యవారప్ప వనంతోటలు ౨ కి |
| ౦ | ౹ | ౦ | ఆయ్యప్ప వనంతోటలు వ ౧ కి |
| ౦ | ౹ | ౨ | గాదిరాజు శివప్ప వనము తోట |
| ౦ | ౹ | - | ధూపాటి రత్నము కరణాలు వనంతోట వ ౧ కి |
| ౦ | ౹ | ౬ | గోగులమూడి వనం తోట వ ౧ కి |

౩ ౫ ౦ చెరువులు ౨ కి

| | | | |
|---|---|---|---|
| ౦ | ౪ | ౦ | గ్రామచెరువు |
| ౦ | ౹ | ౨ | గొగులమూడి చెరువు |
| ౦ | ౬ | ౬ | లావు రంగ్గప్ప చెరువు |
| ౦ | ౬ | ౬ | చెలువ్వ పాపంన్న |
| ౦ | ౬ | ౨ | కొమ్మరాజు అయ్యప్ప చెరువు |

౦ ౬ - నర్రాబలభద్రయ్య

౦ ౬ - మాదిగెవాండ్లు

౧ । ౽ డొంక్కలు

౦ । ౦ నంద్దిపాటి డొంక్క వ ౧ కి

౦ ౬ ౽ గొట్టిపాటి డొంక్క వ ౧ కి

౦ ౬ ౽ మల్లయ్యపాలెపురం డొంక్క వ ౧ కి

౦ ౬ ౽ వంగ్గిపురం డొంక్క వ ౧ కి

౦ । ౽ పుసులూరి డొంక్క వ ౧ కి

౦ ౬ ౽ గొగులమూడి నుంచ్చీ నంద్దిపాడు పొయ్యే డొంక్క

౧ వాగులు ౨ కి

౭ (?) గ్రాతతిమ్మా ౪౮

౩ శ్రీమదద్వంక్కి శింగ్గాచార్యులు అయ్యవాలఁ గారికి ఖండ్రికె

౦ ౪ ౦ ధూపాటి రత్నమాచార్లు

౦ ౪ ౦ అవ్వారి సర్వదెవుడు పానకాలు

౦ ౪ ౦ అవ్వారి అచ్చంభొట్లు

౦ । ౽ యీ నరసంభొట్లు

౦ ౬ ౽ గూడ లక్ష్మీనరసు

౧ మానూరు లక్ష్మక్కగారికి

౦ ౪ ౦ అధరాపుర్పు శేషాచార్లుగారికి

౦ ౪ ౦ నబిసవీసు నరసింగ్గరావు

౧ ౪ ౦ కొమ్మరాజు అయ్యవారప్ప

౦ ౪ ౽ యీ అయ్యప్ప

౧ ౻ ౦ చెరువుమాన్యం

౦ ౪ ౦ గ్రామచెరువు మాన్యం

౦ ౪ ౦ గొగులమూడి చరువు యినాము

౦ ౪ ౦ లావు రంగప్ప చెరువు యినాము

౧ । ౦ చెలువ్వ పాపన్న చెరువు

౧ ౻ ౦

గ్రాతతిమ్మా ౩ ౽ ౬

కిరాజామానూరి వెంకట కృష్ణరాయునింగారి సావరం ౫

గ్రా తతింమ్మా ౩ ౨ ౬ -

ది ౭ డిశంబరు ఆన ౧౮౧౨ సంవ్వత్సరము అంగ్గిరస నామ సంవ్వత్సర మాగన్శిర శు ౩ ఆదివారము.

# లేమల్లెపాడు

కయిఫియ్యతు మౌ॥ లెమల్లెపాడు సంతు గుంట్టూరు తాలూకె
చిల్కలూరిపాడు యిలాకె రాజామానూరు వెంక్కకృష్ణారావు
మజుంద్దారు గారు.

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చి లేమల్లెపాడు అనె వాడికె వుంన్నది.

గజపతి శింహాసనస్తుడయ్ను గణపత మహారాజు ప్రభుత్వం చెశెటప్పుడు శాలీవాహనం ౧౦౩౨ (1145 A. D.) శక మంద్దు బ్రాంహ్మణులకు గ్రామ కరిణిమ మిరాశిలు యిచ్చేయడల యీ గ్రామాన్కు వెలనాడు ఆత్రిసగోత్రులు .. పల్లి వారు అనెటి ...యొక్క కోదంర్డాముడు అనె ఆతసికి కావు మిరాశిలు యిచ్చినారు గన్కు తదారభ్య తద్వంశీకులు అనుభవిస్తూ వుంన్నారు. వడ్డెరెడ్డి కన్నాటక ప్రభుత్వములు జరిగిన తర్వాతను శా ౧౫౦౨ శకం (1580 A. D.) లగాయతు మొగలాయి ప్రభుత్వం వచ్చెగన్కు పాదుశహాలు యీ కొండ్డవిటి శిమ సర్కారు సముతు బంద్దిలు యెపరిచి బారాముత సద్దిహోదాలు నిన్నయించ్చెయడల యీ గ్రామం గుంట్టూరు సముతులొ దాఖలు చెశి సముతు ఆమీలు దెశపాండ్యాల పరంగ్గా బహుదినములు అమానిమామిలియ్యతు జరిగించ్చినారు.

స్న ౧౧౨౨ ఫసలీ (1712 A. D.) లో కొండ్డవిటి శిమ మూడు పంట్లుచెశి జమీదార్లకు పంచ్చిపెట్టెయడల యీ గ్రామం సర్కారు మజుంద్దారులయ్ను మానూరి వెంకన్నగారి వంట్టులో వచ్చి చిల్కలూరు పాడు తాలూకాలో దాఖలు అయ్నుంద్ను వెంకంన్న పంత్తులుగారు అప్పాజీ పంత్తులుగారు స్న ౧౧౪౩ (1733 A. D.) ఫసలి పర్కు ప్రభుత్వంచెశ్ని తర్వాతను వెంక్కటరాయనింగారు ప్రభుత్వాన్కు పచ్చి యిచ్చ్ని యినాములు

| | | |
|---|---|---|
| కు | ౧ | గండ్లికోట...లింగ్గం గారికి...... |
| | ౧ ౪ ౦ | కి శంబ్బి వరదాచార్యుల గారికి |
| | ౦ ౪ ౦ | గ్రామకరణం .............. |
| | ౦ ౪ ౦ | పౌరొహితుడు భాగవతులు...... |
| | ౦ ౪ ౦ | గ్రామచర్వుకు...మారామతు |
| | ౦ ౧ ౦ | ...భట్లు నరసంన్నగార్కి |
| | ౩ ౧ ౦ | |

యినాములు యిప్పించ్చి సదరహి ఫసలీ లగాయతు స్న ౧౧౬౯ ఫసలీ (1759 A.D.) వరకు ప్రభుత్వం చేసెను.

తదనంత్తరం వెంక్కట కృష్ణనింగారు వీరి కొమరులయ్ని నరసంన్నగారు స్న 1219 ఫసలీ (1809 A.D.) పర్యక్క ప్రభుత్వం చెశ్ని తర్వాతను సదరహి ఫసలి లోనె వెంక్కట కృష్ణనింగారు ప్రభుత్వాన్కు వచ్చి అధికారం చెస్తూ వున్నారు.

రిమారున్ గ్రామ గుడి కుచ్చళ్ళు ౨ ౧
కి మ్నిహాలు
గ్రామకంఠం

మాదిగెపాడు

౨ గ్రామచెరువు కుంట్టలు కాలువలు, వాగులు
౧ గ్రామచరువు
౦ ౪ - కుంట్టలు ౪ కి
౦ ౬ - ౪ ౦ చిల్కముక్కల కుంట్ట
౦ ౧ ౦ - ౪ ౦ వెగుంకుంట్ట
౦ ౬ - పాదులకుంట్ట
౦ ౬ ౭ పయినికి వెంకంన్న కుంట్ట

...లు ౨ కి
• ౧ ౦ మల్లా......
౦ ౧ ౦ ......గొమ్మనవాగు

౦ ౪ ౭ వనంత్తరాలు
౧ డొంక్కలు ౩ కి
౦ ౧ ౭ లెమల్లిపాటినుంచ్చి చెర్కురుపొయ్యె డొంక్క
౦ ౧ ౭ అనంత్తవరప్పాడు పొయ్యె డొంక్క
౦ ౧ ౦ ... పొయ్యె డొంక్క

౪ ౬ ౭

గ్కాతతిమ్మా ౧ ౭ ౱
కి అయ్ని
౨ రాజకుమారి (?) వెంక్కట కృష్ణనింగారి సావరం
౩ ౧ ౦ యినాములు

౫ ౧ ౦

గ్కా తతిమ్మ శెరీ
౧ ౧ ౪

కయిఫియ్యతు మొతుస్జా

ఆన ౦౮౧౨ సంవ్వత్సరం డిశ్చంబ్బరు అంగ్గిరసనామసంవ్వత్సర మాగన్శిర బ శుక్రవారం. (జనవరి 9 1812)

# వంగ్గిపురం

కయిఫియ్యతు మౌజే వంగ్గిపురం సంతు గుంట్టూరు సర్కారు
మృత్యుᳶజాంన్నగరు తాలూకే రేపల్లె రాచూరు

యీ గ్రామాన్కు పూర్వంనుచ్చి వంగ్గిపురమనె వాడికె వుంన్నది.

కలియుగం ౧౦౮౬ సంవత్సరానను రుద్రవర ప్రసాదోద్భపుడైన ముక్కంట్టి మహరాజు భార్యా సమేతంగ్గాను వాయువెగములవల్ల కాశీలో ఆర్యావర్తᳶ ఘట్టమంద్దు స్నానంచెశి వచ్చె యడల యోగపాదుకలు అదృశ్యమాయెను గన్కు తత్తీరవాసులయ్ని బ్రాంహ్మణులకు ప్రార్ధᳶనచెశి యోగపాదుకలు వడశి నిజదిశాన్కువచ్చె సమయముంద్దు ఆ బ్రాహ్మణులముంద్దు.ష్యతు తెలిశ్ని వారయి ముంద్దు వ్యాసశాపంవల్ల యీదెశాన్కు ద్వాదశ వర్షᳶక్షామం సంభవించ్చనుంన్నది. అప్పుడు మీదేశమున్కువస్తూ వుంన్నాము. మమ్మున వాషించ్చవలశ్నిది అని వరంపుచ్చుకొన్న వారయి ముక్కంట్టి మహారాజులుంగ్గారు నిజదెశాన్కు వచ్చి ధరణికోట ప్రవెశించ్చి రాజ్యముచెస్తూవుంన్న నాల్గు సంవత్సరములకు గంగ్గాతీర భూములకు క్షామం సంభవించ్చె గన్కు ఆ బ్రాంహ్మణులు కుటుంబ్బ సమెతంగ్గా యీదెశాన్కు వచ్చిరి గన్కు ముక్కంట్టి మహారాజులుంగారు విరిని చాలాపూజించ్చి యీ బ్రాంహ్మణ్యులకు యెంన్మూరు అగ్రహారములు యిచ్చినవారై సప్తరుషి సంఖ్య గ్రామాదులు అనియెడు అగ్రహరములు సప్తరుషితుల్యులలైన బ్రాహ్మణులకు ధారా గ్రహితం చెశినారు. అవి యయ్యవిఅంట్టేను వసిష్టస్థానంగ్గాను వుప్పుటూరు ఆత్రేయస్థానంగ్గాను గుంట్టూరు, భారద్వాజస్థానంగ్గాను సోలస, విశ్వామిత్ర స్తానంగ్గాను కారుబోల, కాస్యప స్థానంగ్గాసు వంగీపురం, యీ ప్రకారంగ్గా "ద్విసహస్ర కృత్యా పాప్తేసు తీర్థᳶ పూర్వసాగరె తత్రబ్రహ్మ ప్రతిష్టాంత్తు కృతవాత్రి నేత్రో పల్లవ " యీ ప్రకారంగా కలియుగము ప్రవెశించ్చిన ౨౦౦౦ రెండ్డువెల సంవ్వత్సరములుమీద పూర్వసముద్రాతీరమునను ముక్కంటి మహారాజులుంగ్గారు బ్రాంహ్మప్రతిష్టలుచేశి యీ వంగీపురం కస్యపస్థానంగ్గాను అగ్రహారం యిచ్చినారు. తదనంత్తరం కటకదేశ్వేరుడైన నారశింహ్వాదేవుడనెరాజు సెనాపతి అయిన అనంత్తదండ్డపాలుడు దక్షిణదెశములు జయించ్చె నిమిత్తమై వచ్చి కృష్ణాతీరమంద్దు సెనా సమెతంగ్గా నివశించ్చి వుండ్డగా పూర్వం అహిఛత్ర నివాసుడయిన భగవంత్తుడు బ్రహ్మ గుండ్డికా తీరమంద్దు యఙ్ఞశర్మᳶ అనె బ్రాంహ్మణునియొక్క కాకరపాడుకింద్ద భూవివరంలో ప్రవెశించ్చి వుండ్డి అనంత్త దండ్డపాలుని స్వప్నమంద్దు ప్రసన్నులయి అతను వుంన్నస్థల నిర్ధᳶశంచెశి శ్రీకాకుళక్షేత్రమంద్దు ప్రత్తిష్ట చెయ్యమంన్నారు గన్కు అలాగ్ను ప్రతిష్టచెయ్య వలయునని ఆ భూవివరం శొధనచయ్యగా శ్రీకాకుళస్వామి వారుంన్ను యీ వల్లభరాయ విగ్రహముంన్నుకూడా దృష్టమయ్నిది గన్కు అప్పుడు స్వామివారి ఆనతి ప్రకారాన శ్రీకాకుళ స్వామివారిని శ్రీకాకుళమంద్దు ప్రతిష్ఠచెశి తదనంత్తరమంద్దు యీ వంగ్గిపురములో శ్రీవల్లభదేముని ప్రతిష్ఠ చెశినారని చెప్పినారు.

తదనంత్తరము యీ అనంత్తదండ్డపాలునిగారు యీస్థలమంద్దు శివప్రతిష్టచెశి ఆగస్త్యేస్వరుడనె లింగమూర్త్తిఃని ప్రతిష్ఠచెశినారు యిదీపూర్వవృత్తాంత్తం.

శాలీవాహన శక ప్రవేశమయ్ని తర్వాతను అనుమకొండ్డ పురాధీశుడై నషువంటింన్ని కాకతీయ శ్రేష్ఠుడైనషువంటింన్ని ప్రోలరాజుకుమారుడయ్ని ప్రతాపరుద్రుడు ప్రభుత్వాన్కు వచ్చి యీ అగ్రహరములు జరిగించ్ని వారయి అప్పుడు యీ గ్రామములో వుండ్డబడ్డ శ్రీ అగస్తెశ్వర వల్లభరాయ స్వామివాల్లఃకు అలయప్రాకార మంట్టపములు విస్తారముగా కట్టించ్చి ప్రభలొత్సవములు జరిగించ్చినారని చెప్పినారు.

గజపతి శింహ్వాసనస్థుడైయ్ని గణపతి మహారాజు ప్రభుత్వంచేశేటప్పుడు వీరిదగ్గర మహా ప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు బ్రాంహ్మణులకు మిరాశీలుయిచ్చె యడల యీ గ్రామమునకు వెలనాడు కాస్యప గోత్రులయ్ని సంద్దెపూడివారి సంప్రతి భారద్వాజస గోత్రులయ్ని యాజ్ఞవల్కులు వంగ్గిపురపు వారి సంప్రతి౧కాస్యప గోత్రులయ్ని యాజ్నవల్కులు తంమ్మరాజువారి సంప్రతి రెండ్డు వంట్లనుగవెరశి మూడు సంప్రతులవారికి మిరాశియిచ్చినారు గన్కు తదారభ్యా తద్వంశజులయినవారు అనుభవిస్తూవుంన్నారు. తదనంత్తరం స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౧౯౬ (1274 A.D.) అగునెటి భావనామ సంవ్వత్సర పుష్య శుద్ధ ౧౦ సొమవారం స్వస్తశ్రీ......గండ్డది గంత్త కాకతీయ రుద్రదేవ మహారాజులు రత్న శింహ్వాసనారూఢులయి పృధివీ సాంబ్రాజ్యము చెయుచుండగ్గాను వారి ఆనతిని కాభయపండ్డితులు వంగ్గిపురపు వల్లభునికి కోయూరపట్టణవు సుంక్కం వసంత్తహోత్సవములకు ఆచంద్రాకఃస్థాయిగాను యిచ్చి సకలోత్సవములు జర్గించ్చిరి. శాలివాహనం ౧౨౪౦ శకం (1318 A.D) వర్కు కుమార కాకతీయ రుద్రదేవ మహారాజులుంగారి ప్రభుత్వం జరిగిన తర్వాతను రెడ్డు గజపతివారు ప్రభుత్వములు జరిదిన పింమ్మట ౧౪౩౭ (1515 AD) శకం లగాయతు కొండ్డవీటి దుగఃం పుచ్చుకొని కృష్ణరాయలు అచ్యుతరాయలువారి ప్రభుత్వములు జర్గిన తర్వాతను శ్రీసదాశివ దేవమహారాయులవారి ప్రభుత్వములొ యీస్థలమంద్దు జరిగిన గర్మములు

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక పరుషంబ్బులు ౧౪౭౮ (1556AD) అగునెటి పింగ్గళినామసంవ్వత్సర భాద్రపద శుద్ధ ౧౧ గురువారము నను శ్రీమంన్మహా మండ్డలేశ్వర అప్రతిక మల్ల కురిచెటి ముమ్మడిరాజయ్యగారి పౌత్రులయ్ని రాఘవ రాజయ్యగారి పుత్రులైన మూర్త్తిఃరాజయ్య దెవచోళ మహారాజులుంగారు శ్రీమద్రాజాధిరాజ రాజ పరమెశ్వర శ్రీ వీరప్రతాప సదాశివదెవ మహారాజులుంగారు విద్యానగరమంద్దు రత్నశింహ్వాసనారూఢులయి పృధివి సాంబ్రాంజ్యము శెయుచుంన్డంగ్గాను శ్రీమంన్మహా మండ్డలేశ్వర రామరాజయ్య యత్రం దిరుమలరాజయ్య దెవమహారాజులుంగ్గారు మానాయంక్కరాన్కు పాలించ్చి వుద్దరంచ్చి కొండ్డవీటి శిమలోను వంగ్గింపురానను శ్రీవల్లభ రాయస్వామికి పూర్వీకమయిన్న ఖండ్రికె మానికు ౧౨ శ్రీ అగస్తేస్వరస్వామివారికి ఖండ్రికెమాని కు ౧౨ యీప్రకారంగ్గా నిసఃయింయించ్చినవారము ఆలయ ప్రాకారమంట్టపములు మరామతు చెయించ్చి సకలోత్సవములు జరిగిస్తూ మరింన్ని పయిన వ్రాశ్ని మూర్త్తిఃరాజయ్య దెవచోళ మహారాజులుంగారు సదరహీ శకమంద్దు భారద్వాజ గొత్ర కాత్యాయని సూత్ర యజుశ్శాఖాద్యాయనులుంన్నా ...రాధ్యుల పౌత్రులయ్ని మల్లనారాధ్యుల పుత్రులయ్ని వీరయదెవరకు ఖ ౧ క్షేత్రముంన్ని కాశ్యప

గోత్ర కాత్యాయన సూత్ర యజుశ్శాఖాధ్యయనులయ్ని కొయ్యకుల ......రాధ్యుల పౌత్రులయ్ని చంన్న భొట్లు పుత్రులయ్ని సర్వయ్య......అగస్తీశ్వర స్వామివారి ఖండ్రికెను కు ౨౪ కేశవనాధుడి ఖండికే ౨౪౦మరింన్ని భారద్వాజగోత్ర కాత్యాయనీ సూత్రశుక్లయజుశ్శాఖధ్యయనులయ్ని శివరామ మల్లంభొట్లుగారి పౌత్రులయ్ని శరభయ్య పుత్రులయ్ని వీరయ్యకు అగస్త్యేశ్వరస్వామి ఖండ్రికెను బం౧౨౦ కాత్యాయాని సూత్రకాకాశ్యప గోత్రశుక్లయజుశ్శాఖాధ్యయనులయ్ని రావూరి యల్లయభట్ల పౌత్రులయ్ని అక్కయ్య పుత్రులయ్ని వెంకటయకు యీవూరి దక్షిణాన వరిచేని స్థలం ఖ ౧౬ యీ ప్రకారంగ్గా ధారాగ్రహింతంచెశి మరింన్ని యీశకమంద్దె తత్సంవ్వత్సర శ్రావణ బ ౧ లు కాస్యపగోత్ర అపస్తంభ సూత్ర యజుశ్శాఖాధ్యయనులుంన్ను శ్రీమన్మహా మండ్డలేశ్వర ఆ ప్రతి కమల్ల ముమ్మడి రాజయగారి పౌత్రులయ్ని రాఘవరాజయ్యగారి పుత్రులయ్ని సదరహి మూర్తిరాజయ్య దేవచోళ మహారాజులుంగారు శ్రీమద వాండ్డకోటి బ్రంహ్మండ్డ నాయకుడయ్ని శ్రీవంగ్గిపురపు వల్లరాయని ముఖమంట్టపము తూపుద్వారము యెపరచి కౌశిక గోత్ర కాత్యాయని సూత్ర శుక్లయజుశ్శాఖాధ్యయనులయ్ని రూపనగుంట్ల కృష్ణయ్యంగారి పౌత్రులయ్ని తిరుమలయ్యంగారి పుత్రులయ్ని వోబళయ్యంగారికింన్ని కాశ్యపగోత్ర కాత్యాయని సూత్ర శుక్లయజుశ్శాఖాధ్యయనులయ్ని మండ్డళపు వోబళయ్యంగారి పౌత్రులయ్ని రామయ్యగారి పుత్రులయ్ని వోబళయ్యగారికింన్ని కాశ్యపగోత్ర కాత్యాయని సూత్ర శుక్లయజుశ్శాఖాధ్యయనులయ్ని మండ్డళపు రామయ్యగారి పౌత్రులయ్ని జగంన్నాథయ్యగారి పుత్రులయ్ని తిరుమలయ్యంగారికింన్ని కాశ్యపగోత్ర కాత్యాయని సూత్ర శుక్లయజుశ్శా ఖాధ్యయనులయ్ని మండ్డళపు రామయ్యంగారి పౌత్రులయ్ని వోబళయ్యంగారి పుత్రులయ్ని శింగ్గరామయ్యంగారికింన్ని భూస్వాస్త్యములు నిసరయించ్చి శాసనం మీద లిఖింపంచెశినారు. ఆ స్తళమంద్దు శిల మొరిశి పోయినది గన్కు అక్షరాలు యంత్తమాత్రము దృష్టముకాలేదు.

పయిన వ్రాశ్ని సదాశివరాయులు, రామరాయులు తిరుమరాయులు, శ్రీరంగ్గారాయులు, శ్రీరంగ్గారాయులు వారి ప్రభుత్వం శాలివాహనం ౧౫౦౦ (1578 AD) శకం వర్కు జరిగిన తర్వాతను మొగలాయి ప్రభుత్వం వచ్చెగన్కు సర్కారు సముతు ఖంద్దీలు చెసెటప్పుడు యీ గ్రామం గుంట్టూరు సముతులో దాఖల్‌చెశి అమాని మామిలియ్యతు జర్గించెటప్పుడు మజుకూరిలోవుండ్డే స్వామివార్లకు పూర్వోత్తరమయిన బహరి (?) స్వాస్తములు ఖ ౨ ... ... ... ... కు ... ... కంగ్గా చెశ్ని స్వాస్త్యములు

యినాములు.

౧ శ్రీస్వామివార్లకు

౩ శ్రీఅగస్తేశ్వరస్వామివార్కి నిత్యనయివేద్య దీపారాధనల్కు

౨ శ్రీవల్లభరాయస్వామివార్కి

౪౦ నవరాత్రములు, శ్రీరామనవమి గోకులష్టమి, శివరాత్రి, శ్రావణ

కార్తిక అభిషేకములు నిత్యదీపారాధనల్కు
సాలియానా గ్రామఖర్చులో నిర్ణ యించ్నిది.
౨౦ శ్రీఅగస్తేశ్వరస్వామివార్కి
౨౦ శ్రీవల్లభరాయస్వామివార్కి

యీ ప్రికారంగ్గా సాలియానా జరిగెటట్టు యించ్చినారు. తదనంత్తరం రౌద్రి సప్తకం ప్రభవ పంచ్చకాముని పన్నెండ్డు సంవ్వత్సరములు. మయ్ని క్షామం వచ్చి గ్రామాదులు వుజాడు అయి ప్రజలు దెశగతులు అయిరిగన్కు అప్పట్లో యీ దెవస్తానములు అర్చనాది కృత్యములు జరగక ఖిలపడ్డవి. వుత్సవ విగ్రహాలు ఆభరణములు మొదలయ్నివి అక్షామడాంబ్బరములో మయాత్తు అయ్నివి అని చెప్పినారు. తదనంత్తరం క్షామం తిర్ని తర్వాతను దేశం స్వస్తతలో వచ్ని మరికొంన్ని సంవ్వత్సరములకు స్న ౧౧౨౨ (1712 A.D.) ఫసలీలో కొండ్డవీటిశీమ వంట్లు చెశి జమీదార్లకు పంచ్చి పెట్టె యడల యీ గ్రామం సర్కారు దెశముఖి మంన్నెవారయ్ని రమణయ్య మాణిక్యారాయనింగారి వంట్టు వచ్చి రేపల్లె తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు రమణయ్యగారు మల్లంన్నగారు శీతంన్నగారు గోపంన్నగారు మొదలయ్ని వారు స్న ౧౧౬౮ (1758 A.D.) ఫసలీ వర్కు ప్రభుత్వములు చెశ్ని తర్వాతను స్న ౧౧౬౯ (1759 A. D.) ఫసలీలో పయిన వ్రాశ్ని శీతంన్నగారి కుమారుడయ్ని జంగ్గంన్నా మాణిక్యారాయినింగ్గారు ప్రభుత్వానకువచ్చి స్న ౧౧౮౨ (1772 A.D.) ఫసలీ వర్కు ౧౪ సంవ్వత్సరములు ప్రిభుత్వం చెశ్ని తర్వాతను తంమ్ముళ్లయ్ని తిరుపతిరాయునింగారు సదరహి ఫసలీలో తాలూకా సఖం పంచ్చుకొంన్నాడు గన్కు యీ గ్రామం రెండ్డువంట్లు అయినంద్ను జంగ్గన్నగారి వంట్టు సదరహి ఫసలీ లగాయతు స్న ౧౨౦౧ (1791 A.D.) ఫసలీ వర్కు పంధొంమ్మిది సంవ్వత్సరములు ప్రభుత్వం చెశి ధర్మవంత్తుడై బ్రాంహ్మణుల్కు యినాములు యిప్పించ్చి ప్రభుత్వం చెశెను.

అప్పట్లో స్న ౧౧౯౮ (1788 A.D.) ఫసలీలో మహారాజశ్రీ కుంఫిణీవారు గుంట్టూరు సర్కారు ప్రభుత్వాన్కువచ్చి మూడు సంవత్సరములు తాలూకా అమాని చెశి తిరిగి జమీదార్లకుచెశినారూ పరం

తదనంత్తరం జంగ్గంన్నా మాణిక్యారాయునింగారి కుమారు లయ్ని భావయ్యా మాణిక్యారాయునింగ్గారు పదరహి ఫసలీలో ప్రభుత్వాన్కివచ్చి......... ధర్మవంత్తుడై ప్రభుత్వంచెస్తూ స్న ౧౨౦౬ (1796 A.D.) ఫసలీలో వారి పినతంమ్ముళ్లు తిరుపతి రాయనింగ్గారి కుమారులయ్ని శీతంన్నగారు తమకు మజ్కూరిలో వుంన్న శ్రీవల్లభరాయి స్వామి వారికి రావిపాటి కాపరస్తుడయ్ని ధూపాటి రత్నమాచార్యులు గ్రామస్తులు శ్రీ స్వామి వారికి ఆలయంలో .. ......ధారంచెయించ్చి పునః ప్రతిష్టిచేయించ్చిరిగన్కు యీ స్వామి వారికి నిత్యనైవెద్యాన్కు వుండ్డు వంట్లను కుః అయిదు కుచ్చళ్లు మాన్యం యిచ్చినారు.

స్న ౧౨౧౪ (1804 AD) ఫసలీలో భావయ్య మాణిక్యారాయనింగ్గారు అర్ధ తొంద్దరనుగురించ్చి వారితాలూకాలో యిరువై రెండ్డు గ్రామాదులు వాశిరెడ్డివారికి తాకట్టుకింద్దను

వుంచ్చిరిగన్కు యీవంగ్గిపురం పెద్దవంట్టు సదరహి గ్రామాదులలోచేరినంద్ను సదరహి ఫసలి లగాయతు చింత్తపల్లి తాలూకా జమీదారుడైన రాజా వెంక్కటాద్రినాయుడుగారిపరంగ్గా అధికారం జరుగుతూ వున్నది.

తరుపతి రాయునింగ్గారి వంట్టు స్న ౧౧౮౨ (1772 AD) ఫసలీ మొదలుకొని ప్రభుత్వంచేస్తూ మజుకూరిలో వుండ్డుకున్న అగస్తేశ్వరస్వామివారికి వారి అంన్నగారయ్ని జంగ్గంన్నగారు వీరి అనుమతిని మజ్కూరి మిరాశిదారుడైయ్ని సంద్దెపూడి లక్ష్మినర్సు మన్మధ సంవత్సరములో ఆలయం జినోధ్ధారం చెయించ్చి పునః ప్రతిష్ట చెయించ్చినారు గన్కు యీదెమున్కి నిత్యనైవెద్య దీపారాధనలకు రెండ్డువంట్లుకు ౩ మూడుకుచ్చళ్ళ భూమి యినాము యిప్పించ్చినారు.

తిరుపతి రాయునింగారు వీరికుమారులయ్ని అప్పారాయినింగ్గారు శీతంన్నగారు స్న ౧౨౦౮ (1798 AD) ఫసలీపీర్కు అధికారం చెశి నిస్సంత్తుగా పోయిరి గన్కు జంగ్గంన్నగారి కుమారుడయ్ని భావయ్యగారు స్న ౧౨౦౮ (1799 AD) ఫసలీమొదలుకొని స్న ౧౨౧౧ (1801 AD) ఫసలీ వర్కు మూడు సంవ్వత్సరములు అధికారంచెశ్ని తర్వాశను స్న ౧౨౧౨ (1802 AD) ఫసలీలో మహారాజశ్రీ కుంఫిణీవారు తాలూకా యాలం వేసినారుగన్కు రాజామంత్రాలాజు వెంక్కట గుండ్డారాయనింగ్గారు కొనుక్కొని సదరహి ఫసలీల గాయతు స్న ౧౨౨౨ (1812 AD) ఫసలీ వర్కు అధికారంచేస్తూ వున్నారు. రిమార్కు గ్రామగుడికట్టు కుచ్చళ్ళు ముప్పయి ఆరు మూర అరపగ్గాసను ౩౦౦

కిమ్నిహాలూ

| | | | |
|---|---|---|---|
| ౨ | ౪ | ౦ | గ్రామకంతాలు ౮ కి |
| | | ౧ | కసుపాగ్రామకంతం |
| | | ౦ ౪ | నవుపాడు |
| | | ౦ ౹ ౨ | మల్లపాడు |
| | | ౦ ౹ ౦ | తిమ్మాపురం |
| | | ౦ ౬ ౨ | శ్రీశకవారిపాలెం |
| | | ౦ ౹ ౦ | తూర్పు పొలిమెరవుంన్న మాలపల్లె |
| | | ౦ ౬ - | మాదిగెపల్లె |
| | | ౦ ౬ ౨ | దక్షిణపు మాదిగెపల్లె |
| | ౪ | ౦ | చరువులు కుంట్టలు వగయిరా ౧౨ కి |
| | | ౧ ౹ ౦ | కసుపాలో అంన్నాప్రగడ రాముడు తవ్వించ్ని చెరువు గ్రామాన్కు పడమట. |
| | | ౦ ౹ - | మద్దిపూడి వరదప్ప తవ్వించ్ని చెరుపు గ్రామాన్కు అజ్నెయంగావున్నది |
| | | ౦ ౪ ౦ | పూర్కు యీశాన్యం గోళ్ళమూడి భావయ్య తవ్వించ్ని చెర్వు. |

౦ । - తిమ్మపుర్వు చెర్వు ధుపాటి రత్నమాచార్లుగా తవ్వించ్చిన్నది.

౦ ౹ ౦ పల్లపాటి చర్వు పోలేశ్వరవారు తవ్వించ్చింది.

౦ ౹౹ ౦ పాటిదగ్గిర కనగాల రావయ్య తవ్వించ్చి చరువు

౦ । ౦ కూనయ్యకుంట్ట

౦ ౬ ౽ వంగ్గిపుర్పు నరుసు కుంట్ట

౦ ౬ ౽ తంమ్మిరాజు వెంక్కన్న కుంట్ట

౦ ౬ ౾ అండా సుబ్బంన్న కుంట్ట

౦ ౬ ౾ మెట్టరాముని కుంట్ట

౦ ౬ ౽ రామినేని శీతంన్న కుంట్ట

... వంనంతోటలు ౮ కి.

౦ । ౽ సంద్దెపూడి లక్ష్మినరుసుతోట వ ౧ కి.

౦ । ౽ వంగ్గిపుర్పు వీర్రాజు కుంట్ట వ ౧ కి.

౦ ౹ ౦ గాండ్ల బుచ్చిపాపయ్య తోట వ ౧ కి.

౦ । ౦ గాండ్ల మంత్రయ తోట వ ౧ కి.

౦ । ౦ గాండ్ల పెదనరుసుంన్న తోట వ ౧ కి.

౦ । ౦ గింజ్కపల్లి చ్చినరాముడు తోట వ ౧ కి.

౦ । ౦ సంద్దెపూడి సుబ్బరాజుతోట వ ౧ కి.

౦ । ౽ సంద్దెపూడి వరదయ్యతోట వ ౧ కి.

. . . అయ్ని

పాటితోట వ ౧ కి

౩ । ౾ . . . కొంండ్డవాగులు ౩ కి.

౨ కొంండ్డవీటి కొంండ్డనువచ్చే పెదిమల్లివాగు

౧ వెలగవాగు వ ౧ కి.

౨ కరవాగు వ ౧ కి.

౦ । ౾ చిల్లమల్లవాగు

. . . డొంక్కలు రహదారీలు పగ్గెరాలు

౧ ౾ ౹ ౦

గ్కాతతింమ్మా ౨౮౦౹౦.

. . . రేపల్లె తాలూకా వంట్టు వ ౧ కి ౧౪౦ ౦

. . . రాజా జింగంన్నా మాణిక్యారాయినింగ్గారు

| | | | |
|---|---|---|---|
| ♦ | ♦ | ♦ | ఖావంన్నా మాణిక్యారాయనింగ్గారు యిచ్చ్ని యినాములు. |
| ♦ | ♦ | ♦ | అద్దంక్కి తిరుమల వెంక్కటాచాలుౘగార్కి ఖండ్కికె కు ౧౨ కి. |
| ♦ | ♦ | ♦ | శ్రీ వల్లభ రామస్వామివార్కి కు ౫ కి. |
| ♦ | ♦ | ♦ | శ్రీ అగస్త్రేశ్వరస్వామివార్కి కు ౩ కి |
| ♦ | ♦ | ౦ | ధారా వెంక్కటశాస్తులుౘగార్కి |
| ♦ | ♦ | ౦ | మల్లాది వెంక్కట రామంన్న దీక్షితులుగార్కి |
| ♦ | ♦ | ౦ | పార్నంద్ది వెంక్కటావధాన్లుగార్కి |
| ♦ | ♦ | ౦ | అవ్వారి పానకాలు |
| ♦ | ♦ | ౦ | కావిచెన వెంక్కంన్న |
| ♦ | ♦ | ౦ | అవ్వారి రత్తంభోట్లు |
| ♦ | ♦ | ౽ | బొడ్డుపల్లి భవానీ శంక్కరుడు |
| ♦ | ♦ | ౦ | ధూపాటి రత్నమాచార్యులు |
| ♦ | ♦ | ౦ | చక్రవత్తుౘల నరసింహ్వాచాలుౘ |
| ♦ | ♦ | ౦ | సామవేదం రఘునాథాచాలుౘ |
| ♦ | ♦ | ౦ | .......... శంక్కరయ్య |
| ♦ | ♦ | ♦ | ముక్కంట్టి వెంక్కంన్న |
| ♦ | ♦ | ♦ | ..........రాజు వీరభద్రశాస్తులుౘ |
| ♦ | ♦ | ♦ | ..........నరసంభొట్లు |
| ♦ | ♦ | ♦ | ..........అచ్చంభొట్లు |

రాచూరి తాలూకా వంట్లు వ ౧ కి

౧ ౪ ౦ । ౦

| | | | |
|---|---|---|---|
| ౩ | | | రాజా తిరుపతిరాయనింగ్గారు శీతంన్నగారు యిచ్చ్ని యినాములు. |
| ౽ | | | అద్దంక్కి తిరుమల తిరువెంగ్గళాచార్యులు ౩ ఖండ్రికె కు ౧ వంట్టులు |
| ౨ | ౺ | | శ్రీ వల్లభ రాయస్వామివారికి కు ౫ వంట్టులు |
| ౧ | ౺ | ౦ | శ్రీ అగస్త్రేశ్వరస్వామివారికి కు ౩ వంట్టులు |
| ౧ | ౺ | ౦ | శ్రీకారం ధర్మపూరి. |
| ౦ | । | ౽ | కావిచెన వెంక్కంన్న. |

| | | | |
|---|---|---|---|
| ౦ | । | ౦ | వారణాశి పట్టాభిరామంన్న |
| ౦ | । | ౦ | వెల్లంక్కి రామయ్య |
| ౦ | ౪ | ౦ | సామవేదం శేషాచాలుᳲ |
| ౦ | ౪ | ౦ | నంద్దిపాటి కృష్ణమాచార్యులు |
| ౦ | ౪ | ౦ | పార్నంద్ది వెంకటావధానులుగారికి |
| ౦ | । | ౦ | అవ్వారి దంత్తిభొట్లు |
| ౦ | । | ౦ | ధూపాటి రత్నమాచాలుᳲ |
| ౦ | ౪ | ౦ | చక్రవత్తులు న్రుశింహ్వాచాలుᳲ |
| ౦ | । | ౦ | కారెవటికంటి వెంక్కంన్న |
| ౦ | ౪ | ౦ | రామరాజు వీరభద్రశాస్తులుᳲ |
| ౦ | । | ౦ | కప్పకంత్తు నరసంభొట్లు |
| ౦ | । | ౦ | నెలపల్లి అచ్చంభొట్లు |
| ౦ | । | ౦ | చక్రవత్తులకృష్ణమాచాలుᳲ |
| ౧ | | | చివుకుల నరశింహ్వశాస్తులుᳲ |
| ౧ | | | తుమ్మల పాపయ్య |
| ౦ | ౪ | ౦ | కౌతా వెంక్కట సోమయాజులు |
| ౦ | ౪ | ౦ | తాడెపల్లి అనంత్తరాముడు |
| ౨ | । | ౦ | శంకరమంచ్చి రామంన్న |
| ౦ | । | ౦ | మల్లాది భవాని శంక్కరుడు |
| ౦ | । | ౦ | కావిచెన పాపంన్న సోమయాజులు |
| ౦ | ౪ | ౦ | గూడ లక్ష్మీనర్సు |
| ౦ | ౪ | ౦ | కూరపాటి సూర్యనారాయణ |
| ౦ | ౬ | - | ముద్దా బుచ్చం భొట్లు |
| ౦ | ౬ | ౨ | వాయువెల శ్రీశైలము |
| ౧ | | | సామవేదం వెంక్కటాచాలుᳲ |
| ౦ | ౪ | ౦ | ...గద్ద కొండ్డావధానులు |
| ౦ | ౪ | ౦ | నంద్దిపాటి క్రిష్ణమాచార్యులు |
| ౧ | | | గన్నమ రాజరత్నం |
| ౦ | । | ౦ | అవ్వారి భగవానులు |
| ౦ | । | ౦ | అవ్వారి వెంక్కయ్య |
| ౦ | ౪ | ౦ | కువెళ్ల వెంక్కట రాముడు |

౦ ౪ ౦ సామవేదం శేషాచార్లు
౦ । ౦ వారణాశి పట్టాభిరాముడు
౦ । ౦ వెల్లంకి రామయ్య
౦ ౪ ౦ సామవేదం స్వామి
౦ ౪ ౦ రావూరి నంజవూ (?)

౧ । ౦ కరణాలు

౦ ౪ ౦ సంద్దెపూడి సుబ్బరాజు
౦ ౪ ౦ నారాయణప్ప
౦ ౬ ౨ ·····వరులరాజు
౦ ౬ ౨ బుచ్చిరాజు

౨ ౪ ౦ చెరువుమాన్యాలు

౦ ౪ ౦ గ్రామచెరువు మాన్యం
౦ ౪ ౦ సంద్దెపూడి వరదయ్య చెర్వు
౦ । ౦ మోడూరి చెరువు యినాం
౦ ౬ ౨ రామినేని వీరంన్న చెర్వుయినాం
౦ । ౦ వల్లపాడు చెరువు యినాం
౦ । ౦ మాసిపాటి చెరువు యినాం
౦ ౪ ౦ గాండ్లరామన్న చెరువు యినాం
౦ ౬ ౨ తమ్మిరాజు వెంకన్న చెరువు యినాం

౨ । ౦ కళావంత్తినులకు

౦ ౪ ౦ తీగెలనంబ్బి సానికి
౦ । ౦ కాకుమాను వీరసానికి
౦ ౪ ౦ దాసరి రమణసానికి
౧ పినపాటి బుచ్చిసానికి

౦ ౪ ౦ దేముని దగ్గర వాయించే భజంత్రీలకు
౦ ౪ ౦ గ్రామంలో వెట్టిచేశె వెట్టివాండ్లకు
౧ • • గ్రామ మెహతాదులు కుంట్టలు
• • • వడ్లకమ్మలున్
౦ ౪ ౦ తాడేపల్లి అనంత్తరామంన్న
౦ ౪ ౦ కవిచెన పాపంన్న సోమయాజులు
౦ ౪ ౦ గూడలక్ష్మినరును
౦ ౪ ౦ కూరపాటి సూర్యనారాయణ

౦ ౬ - మంద్దాబుచ్చంభట్లు
౦ ౬ ౽ వావివేల శ్రీశైలం
౧ గంన్న రాజరత్నం
౦ । ౦ అవ్వారి వెంక్కంన్న
౦ ౪ ౦ సామవేదం స్వామి
౦ ౪ ౦ రావుగారి నంజవు(?)
౨ కిళాంచ్చి వరదాచార్లుం
౦ । ౦ యెలేశ్వరపు చల్మయ్యే
౦ ౪ ౦ పూరచెరువు యినాం
౦ ౪ ౦ వంగ్గివరపు నరుసు చెరువు యినాం
౦ । ౦ సిపాటి చెరువు యినాం
౦ । ౦ యెల్లపాటి చెరువు యినాం
౦ । ౦ మెట్టువారి చెరువు యినాం
౦ ౪ ౦ తీగెలనంబ్బె సానికి
౦ ౪ ౦ కాకుమాను వీరసానికి
౦ ౪ ౦ భజింత్రీలకు
౦ ౪ ౦ గ్రామవెట్టివాండ్లకు
౦ ౪ ౦ నడ్లకమ్మరలకు
౦ ౹ ౦ నత్రాభులింగ్గాలు
౧ వంగ్గివురవు లక్ష్మీనరుసు

౨ ౽ ౪ - గ్కాతతింమ్మా ౧ ౧ ౨ ౪ ౽
కిరాజామత్రాజు వెంక్కట గుండ్డారాయునింగ్గారు ౧౨
గ్కా తతింమ్మ శెరి ౧౦౦ — సావరం

# వట్టిచెర్కూరు

కైఫియ్యతు మౌజే వట్టె చెర్కూరు సంత్తు గుంటూరు తాలూకె రెపల్లె యిలాకె రాజామాణిక్యారావు రాజాభావనారాయణరావు సరెదెశముఖి మంన్నెవారు స్న ౧౨౨౮ ఫసలీ (1818 AD) మజుకూరి కరణాలు కాట్రపాటి వెంకట్రాముడు యీరత్నం బాపిరాజు వ్రాయించ్చి యిచ్చిన హకీకత్తు (జనర్దాన (?)) వారి కచ్చేరికి వ్రాయించ్చి యిచ్చ్నది—

పూర్వం యీస్థళమంద్దు వెర్రిచెర్కు అనగా వట్టిచెర్కు కలిగివుండ్డెద గన్కు తంన్నామధెయంవల్ల యీ గ్రామం యెర్పడి వట్టిచెర్కురు అనె వాడికె అయినది. ...శాలి వాహన ప్రవెశమైన మీదట యీ దెశమునకు కుళోత్తుంగ్గచోళ మహారాజు పరిశీలనిం చెశ్ని మీదట గజపతి శింహాసనస్తుడైన గణపతి దెవమహారాజులుంగ్గారు ౧౦౬౬ (1184 AD) శకమంద్దు పట్టాభిషిక్తుడై రాజ్యం యెలూతూ వుంన్న సమయంలో వీరివద్దవుండ్డె మహా ప్రధానుశ్రైన గోపరాజు రామంన్న శాలివాహనం ౧౦౬౭ 1145 AD) అగు నెటి రక్తాక్షి నామసంవ్వత్సర భాద్రపద బ ౩౦ లు సూర్యోపరాగకాలమంద్దున నదితీరమంద్దున ప్రభువు దగ్గెర దానంపట్టి సమస్తమయ్ని నియొ్యోగులకు గ్రామకరణీకపు మిరాశిలు నిర్ణయించె యడల యీగ్రామానికి కాట్రపాటివారి సంప్రతి వకటి చల్లాపల్లివారి సంప్రతి వకటి యీరెండ్డు సంప్రతులు ఆరువెల నియ్యోగులు యెకభోగ్గంగా మిరాశి నిర్ణయించ్చి యిచ్చినారు గన్కు తదాది మొదలుకొని తత్పూర్వం నుంచ్చి వారి మిరాశీ అనుభవిస్తూ వుంన్నారు. యీ ప్రకా రంగ్గా గణపతి మహారాజులుంగారు మిరాశి వుద్ధరించ్చి రాజ్యం యెల్ని మీదట కాకతియ్య గణపతిగారుంన్ను తనపుత్రులైన కాకతియ్య ప్రతాపరుద్రదెవ మహారాజులు రాజ్యం యెలుతూ వుండ్డగా యీ గ్రామస్థులు గ్రామం మధ్య మంద్దున బ్రంహ్మెశ్వర స్వామివారనె లింగ్గమూర్తిన్ని గోపాలస్వామివారు అనె విష్ణుమూర్తిన్ని ప్రతిష్టచెశి గర్భగృహ అంత్తరాళ మంట్టపములు కట్టించ్చి నిత్యనైవెద్యపడతరానికి రెండ్డు కుచ్చళ్ళున్ను పండ్డుగ పర్వాలకు ౨ (?) కుచ్చలనున్ను యిప్పించ్చినారు. శా ౧౨౪౦ శకం (1318 AD) వరకు రుద్రదెవ మహారాజులు ప్రభుత్వం జర్గినమీదట రెడ్లున్ను గజపతివారుంన్ను శా ౧౪౩౬ శకం (1514 AD) వర్కు ప్రభుత్వం జర్గినమీదట కృష్ణదేవ మహారాయులు గజపతివారిని జయించ్చి దెశం యెలుతూ సదరహి దెముళ్ళకు మామూలు ప్రకారంగ్గా స్వాస్త్యములు జరిగిస్తూ వచ్చినారు. సదాశివదేవు మొగలాయి ప్రభుత్వంలో కొండ్డవిటి కిల్లాకు హజారి నాయకరంకోట ఖిల్లెదారి హోదాలో వుండ్డి దానక్షెత్రముల యంద్దు ప్రవీణులయిన చంద్రవంక్క భావన్నా మాణిక్య రాయనింగ్గారికి మృత్యుజాంన్నగడు సర్కారు దెశముఖి మంన్నెవారు హోదానిన్నన్ యించ్చి కొండ్డవిటి శిమ సంత్తు బంద్దిలు చెశెటప్పుడు యీగ్రామం గుంట్టూరు సముతులో దాఖలు చెశి

అమాని మామూలియ్యతు జరిగించుకొంట్యూ వచ్చిరి. తదనంత్తరం కొండ్డవీటిశీమ జమీదాలఁకు పంచ్చిపెట్టె యడల యీ గ్రామం రమణయ్య మాణిక్కరావు వంత్తువచ్చి రేపల్లె తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు రమణయ్యా మాణిక్యారావు వెంకన్నా మాణిక్యారావు గోపంన్నా మాణిక్యారావు మల్లంన్న మాణిక్యారావు శీతంన్న మాణిక్యారావు స్న ౧౧౬౦ ఫసలీ (1750 AD) వర్కు అధికారం చెశినారు సదరహి ఫసలీ లగాయతు పరాంసువారు యీ దెశానకు వచ్చి స్న ౧౧౬౮ ఫసలీ (1758 AD) వర్కు యెడు సంవ్వత్సరములు అధికారం చెశినారు. స్న ౧౧౬౯ (1759 AD) ఫసలిలొ శీతంన్నగారి కొమారుడైన జంగ్గన్నా మాణిక్యారావు ప్రభుత్వానకు యెక్కడి స్న ౧౨౦౫ ఫసలీ (1795 AD) వర్కు అధికారం చెశినారు. స్న ౧౧౯౭ ఫసలీ (1787AD)లో మహారాజశ్రీ కుంఫిణివారి తరఫున భట్లరు ధొరగారు యీ దెశానికివచ్చి మూడు సంవ్వత్సరములు తాలూకా అమాని చెశినారు. స్న ౧౨౦౨ ఫసలీ (1792 AD) లగాయతు జంగ్గంన్నగారి కొమారుడైన భావంన్నా మాణిక్యా రాయుంనిగ్గారు ప్రభుత్వానకు యీ గ్రామంలో వుండ్డె దెవాలయాలకు పూర్వపద్ధతి యీనాము నడిపిస్తూ ప్రభుత్వం చెస్తూ వుంన్నారు. ౧౨౨౨ (1812 AD) ఫసలి శ్రీముఖ నామ సంవ్వత్సరమంద్దున మజుకూరి కాపరస్తుడుఅయ్ని నోరి లక్ష్మీపతి సోమయాజులు పూర్వ మొగలాయిలో ఖిలపడ్డ వెణుగోపాలస్వామివారి దెవాలయం జీర్నోద్దారం చెశి పునః ప్రతిష్ఠ చెశినారు. గ్రామానకు వుత్తరం జల్లవాగు కొండ్డవాగు.

కు ౦౪౦ శ్రీ బ్రంహ్మెశ్వర స్వామివారికి

కు ౦౪౦ శ్రీ వేణుగోపాలస్వామివారికి

గ్రామదేవతలు

౧ అద్దంకి అమ్మ

౧ ప(?)ల్లాలంమ్మ

౧ పోతురాజు

యీ గ్రామంలో వృక్షములు

వెలగలు

సర్గుడుచెట్లు

పండ్డె పంట్టలు

౧........

౧ కుసుములు

౧ ........

౧.........

కరణాలు వెంకట్రాయుని వాలు-రత్నం వాలు బాపిరాజు వాలు.

# వరగాణి

కయిఫియ్యతు మం॥ వరగాణి సం॥ గుంట్టూరు, తాలూకే
రెపల్లె సర్కారు ముత్తు౯జాంన్నగరు.

యీ గ్రామాన్కు పూర్వనుంచ్చి వరగాని అనేపెరు వాడికె వుంన్నది. గజపతి శింహ్వాసనస్తుడయ్ను గణపతి మహారాజులుంగ్గారు శా ౧౦౫౬ శకం (1134 AD) మొదలు కొని ప్రభుత్వంచెస్తూ వుంన్న కాలమంద్దు విరిదగ్గర మహాప్రధానులయ్ను గోపరాజు రామంన్న గారు శాలివాహనం ౧౦౬౭ శకం (1145 AD) అగు నెటి రక్తాక్షి సంవ్వత్సరం భాద్ర పద బ ౩౦ అంగ్గార్క వారం సమస్తమయ్ను నియ్యోగుల్కు గ్రామకరిణ్కిము మిరాశీలు సూర్యోపరాగ గ్రహణకాలమంద్దు తమ ప్రభువులయ్ను గణపతి గజపతిగారి దగ్గర దానంబట్టి యెవరెవరికి యిచ్చెయడల యీ వరగాణికి యెటూరి (?) వాండ్లు అనె ఆరువెలనియ్యోగుల్కు సంప్రతి ౧కి వరగాణివారు అనె రెండు శుక్లయజుశ్శాఖల్కు సంప్రతి ౧కి వెరశి యీ రెండు సంప్రతులవార్కి మిరాశి నిన౯యించ్చి యీ గణపతి మహారాజులుంగారుంన్ను విరి కుమారులయ్ను కాకతిగణపతిగారు ప్రభుత్వం చెశెటప్పుడు గ్రామస్తులు గ్రామమధ్యమంద్దు దెవస్తానములు కట్టించ్చి శ్రీ చంన్నకెశవస్వామి వార్ని శ్రీ మల్లెశ్వరస్వామి వార్ని ప్రతిష్టలు చెసినారు. గన్కు యీ స్వామివార్లకు నిత్యనైవెద్య దీపారాధనల్కు జర్గగలందుల్కు మజ్కూరి పొలంలోనూ

౧ శ్రీ చంన్నకెశవస్వామి వారికి
౧ శ్రీ మల్లెశ్వరస్వామి వారికి
౨ యినాములు

యిప్పించ్చి శా ౧౨౪౦ శకం (1318 AD) వర్కు ప్రభుత్వం చెశెను.

తదనంత్తరం రెడ్లు బలవంత్తులై శా ౧౩౪౦ శకం (1418 AD) వర్కు ప్రభుత్వం చెశ్ని తర్వాతను తిర్గి గజపతి వారు తఖ్తు ఖిలాయించ్చి శా ౧౪౩౬ శకం (1514 AD) వర్కు ప్రభుత్వం చెశ్ని తర్వాతను కృష్ణరాయలుగారు గజపతి వారిని జయించ్చి తాలుకా తమ పరం చెస్కునిరి గన్కు శా ౧౫౦౦ శకం వర్కు కనా౯ట్క రాజుల ప్రభుత్వం జర్గెయడల సదాశివదెవరాయులవారి అధికారంలో యీ గ్రామం కుమ్మూరి అగస్తేశ్వర స్వామి వార్కు జాగీరి కింద్దను జర్గించ్చినారు.

తదనంత్తరం దెశములు మ్లెచ్ఛాక్రాంతమయ్ను తర్వాతను కనా౯ట్క ప్రభుత్వములో కొండ్డవీటి కిల్లాలకు హజారినాయకరం కోటకిల్లె దారి హోదాలలో వుండ్డి దానక్షాత్ర ములెయందు ప్రవీణులైన తిరుమల మాణిక్యరాయ్నుంగార్కి యీ ముత్తు౯జాంన్నగరు సర్కారుకు దెశముఖి మంన్నెవారి హోదా నిన౯యించ్చి కొండ్డవీటి శీమ సముతు బంద్దీలు

చేశేటప్పుడు యీ గ్రామం గుంట్టూరు సముతులో చెరినది గన్కు సముతు అమీలు దేశస్తుల పరంగ్గా బహుద్నిములు అమాని మాఖ్లియ్యేతు జర్గినది.

అటుపింమ్మట కొండ్డవిటి శీమ జమీదాలు మూడువంట్లుగా జెసి పంచ్చిపెట్టే యడల యీ గ్రామం రమణయ్య మాణిక్యరాయినింగారి వంత్తు వచ్చి రేపల్లె తాలూకాలో దాఖలు అయినంద్ను రమణయ్య మాణిక్యరాయినింగారున్ను మల్లంన్న గారుంన్ను శీతంన్న గారుంన్ను స్న ౧౧౬౦ ఫసలీ (1750 A D) వర్కు అధికారం చెశినారు గన్కు అప్పట్లో గోపాలరాయినింగారు ప్రభుత్వాన్కు వచ్చి స్న ౧౧౬౯ (?) ఫసలీ(1759 AD) వర్కు అధికారం చెశిరి. అటుపింమ్మట జంగ్గంన్నా మాణిక్యారాయినింగారు స్న ౧౧౬౯ (1759 A D) ఫసలీలో ప్రభుత్వాన్కు వచ్చి స్న ౧౨౦౧ (1791 A D) ఫసలీ వర్కు ౩౨ సంవ్వత్సరములు ప్రభుత్వంచెశి అనెక దేవ బ్రాంహ్మణ స్వాస్త్యాలు కల్పనచెశి బహు ధర్మాత్ములై రాజ్యంచెశిరి. స్న ౧౨౦౨ (1792 A D) ఫసలీ లో రాజా భావయ్యా మాణిక్యారాయినింగారు ప్రభుత్వాన్కు వచ్చి పూర్వం వలెనె సకల ధర్మము జర్గిస్తూ వుంన్నారు.

రిమాకు ౯ గుడికట్టు

కిమ్నిహాలు - కు ౧౦౦ ।

౧ గ్రామ కంఠం

౦ ɯ = గ్రామ కంఠం

౦ ౬ = పాలెం గుంట్టుపల్లి వీరంన్న పాలెం గ్రామాన్కు...

౦ । = యిదిగ్కా అన్నిపత్తి౯ కరణం గారి పొలిమేరకు ఆనవాలు......
కింద్దను వుంన్నది.

౨ ౪ ౦ చెర్వులు కుంట్టలు ౧౨ కి

౧ గ్రామాన్కు చెర్వు

౧ గ్రామాన్కు పడమర మల్లా శంకరప్ప

౧ వాయువ్య భాగం కొల్లా చౌదరి చెర్వు

౧ గ్రామాన్కు వుత్తరం యెలూరి వారి చర్వు

౧ దీనికి తూపు౯ మోదూరి పుల్లప్ప చర్వు

౧ దీనికి వుత్తరం గుంట్టుపల్లి వారి పాలెంలో...

౧ దీనికి తూపు౯ పెద్దకుంట్ట

౧ వుత్తర భాగమంద్దు పొలిమేర మీదను కుంట్ట

౧ గ్రామాన్కు యీశాన్యం కనమత్తి౯ వారి కుంట్ట

౧ దీనికి యీశాన్యం బత్తులవారి కుంట్ట

౧ గ్రామాన్కు వుత్తరం కుమ్మర నాగబత్తుని కుంట్ట

౧ గ్రామాన్కు ఆగ్నేయం తుమ్మలవారి కుంట్ట

౧౨

౧ ౻ ౦ చింత్త తోపులు

౨ పూర్కి వుత్తరం

౧ కొల్లా చౌదరి

౧ మేడా పుల్లప్ప

౧ తూర్పున యెలూరి అప్పలరాజుకు యీబుచ్చిరాజు యీ వెంగ్గరాజు తోట.

౧ ఆగ్నేయ భాగం తుమ్మల వరద (?) పూలతోటలు

౧ నైరుతి మూల వరగాణి పాపరాజు తోట

